RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDIA

ప్రచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 129, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, బుధవారం - 20 - ఆగష్టు - 2025 , వెల రూ.5/-

# దేశాన్ని నెహ్రూ రెండుసార్లు విభజించారు

- సింధు జలాల ఒప్పందం: నెహ్రూపై మరోసారి విరుచుకు పడ్డ ప్రధాని మోదీ
- సింధు జలాల ఒప్పందం నెహ్రూ చేసిన చారిత్రక తప్పిదం అన్న ప్రధాని మోదీ
- ఒప్పందం వల్ల రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపణ
- మోదీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ప్రియాంక గాంధీ
- గతాన్ని వదిలి ప్రస్తుత సమస్యలపై మాట్లాడాలని కాంగ్రెస్ డిమాండ్



ఢిల్లీ: భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. సింధు నదీ జలాల ఒప్పందం విషయంలో నెహ్రూ చారిత్రక తప్పిదానికి పాల్పడ్డారని, తద్వారా దేశ రైతాంగానికి తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. మంగళవారం జరిగిన ఎన్డీఏ పార్లమెంటరీ సమావేశంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ లైబ్రరీ భవనంలో జరిగిన ఈ సమావేశంలో మోదీ మాట్లాడుతూ, "నెహ్రూ దేశాన్ని ఒకసారి కాదు, రెండుసార్లు విభజించారు. మొదట రాడ్‌క్లిఫ్ లైన్‌తో, ఆ తర్వాత సింధు జలాల ఒప్పందంతో దేశానికి నష్టం చేకూర్చారు" అని వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందం కింద సింధు నది జలాల్లో 80 శాతం నీటిని పాకిస్థాన్‌కు ధారాదత్తం చేశారని ఆయన మండిపడ్డారు. ఆ తర్వాత తన కార్యదర్శి వద్ద ఈ ఒప్పందం వల్ల ఎలాంటి ప్రయోజనం కలగలేదని నెహ్రూ స్వయంగా తన తప్పును అంగీకరించారని మోదీ తెలిపారు. ఈ ఒప్పందం పూర్తిగా రైతు వ్యతిరేకమని ఆయన అభివర్ణించారు. రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్యపు హక్కును కాలరాసేందుకు నెహ్రూ హయాంలో రాజ్యాంగ సవరణ మిగతా.. 2లో

## నెహ్రూను నిందించడం అలవాటుగా మారింది: ప్రియాంక



ప్రధాని మోదీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ తీవ్రంగా స్పందించారు. 11 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, తమ బాధ్యతల నుంచి తప్పించుకోవడానికే పదేపదే నెహ్రూను నిందిస్తోందని ఆమె విమర్శించారు. "గతాన్ని పదేపదే తవ్వడం మానేసి, వర్తమానంలో జరుగుతున్న విషయాలపై సమాధానం చెప్పాలి. ఓట్ల దొంగతనం ఆరోపణలపై ఎందుకు మౌనంగా ఉన్నారు? ప్రజలకు జవాబుదారీగా ఉండాలి" అని పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ ప్రియాంక డిమాండ్ చేశారు.

# "అమెరికా ద్వంద్వ వైఖరి బయటపడింది.

'మేము పోటీపడుతున్న ప్రతి రంగంలో వారు అడ్డుపుల్లలు వేస్తున్నారు'




## పరిస్థితి ఎలా మారిందంటే.. ఆ తర్వాత భారత్‌పై గురిపెట్టి.. అమెరికాలో 6,000 మందికి విద్యార్థి వీసాలు రద్దు..! భారత్ సంబంధాలను నాడు దెబ్బతీసిన సూపర్ 301?

ఇంటర్నెట్‌డెస్క్: "అమెరికా ద్వంద్వ వైఖరి బయటపడింది. మేము పోటీపడుతున్న ప్రతి రంగంలో వారు అడ్డుపుల్లలు వేస్తున్నారు" అని భారత వాణిజ్య మంత్రి పేర్కొన్నారు. ఈ ఆరోపణ ఇప్పటిది కాదు. దాదాపు 35 ఏళ్ల క్రితం నాటి రాజీవ్ గాంధీ ప్రభుత్వంలోని మిగతా.. 2లో

## శ్రీశైలం జలాశయం 10 గేట్లు ఎత్తి నీటి విడుదల..

శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి 3,38,218 క్యూసెక్కులు చేరుతోంది. దీంతో శ్రీశైలం జలాశయం 10 స్పిల్ వే గేట్లు ఎత్తి 3,04,690 క్యూసెక్కులు నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 30,000 క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,153 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 881.70 అడుగులకు చేరింది. నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా ప్రస్తుతం 197.46 టీఎంసీలుగా కొనసాగుతోంది





## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సినిమాల్లో నటించడంపై హైకోర్టులో పిటిషన్

- మాజీ ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్ దాఖలు చేసిన పిటిషన్
- 'హరిహర వీరమల్లు' చిత్రానికి ప్రభుత్వ నిధుల దుర్వినియోగం ఆరోపణ
- పవన్ పై సీబీఐ విచారణకు ఆదేశించాలని పిటిషన్‌లో అభ్యర్థన

## యూరియా సమస్యపై తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల ఆందోళన



దిల్లీ: తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న యూరియా సమస్యను పరిష్కరించాలంటూ పార్లమెంట్ ఆవరణలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎంపీలు ఆందోళనకు దిగారు. వారితోపాటు కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకగాంధీ నిరసనలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతులపై వివక్ష చూపిస్తోందని ఆరోపించారు. తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన యూరియాను సరఫరా చేయకుండా తెలంగాణ రైతాంగాన్ని ఇబ్బంది పెడుతున్నారని ఎంపీలు మండిపడ్డారు. యూరియాను భాజపా పాలిత రాష్ట్రాలకు దారి మళ్లిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది



## పీ4 కింద దత్తత.. స్వచ్ఛందమే: సీఎం చంద్రబాబు

బంగారు కుటుంబాలు- మార్గదర్శులతో సీఎం ముఖాముఖి

పీ-4లో దాదాపు 13 లక్షల బంగారు కుటుంబాలను గుర్తించింది

మార్గదర్శులుగా 1.40 లక్షల మంది

పారిశ్రామిక వేత్తలు, ప్రవాసాంధ్రులు ముందుకొచ్చారు

# ఓ వ్యక్తి తిరుమల శ్రీవారికి 121 కిలోల బంగారం ఇస్తున్నాడు...

## పేరు చెప్పొద్దన్నాడు: సీఎం చంద్రబాబు




### మంగళగిరిలో పీ4 సభ హాజరైన సీఎం చంద్రబాబు

### ఓ అజ్ఞాత భక్తుడి గురించి వెల్లడించిన వైనం

అమరావతి: కలియుగ దైవం తిరుమల వెంకటేశ్వర స్వామికి ఓ అజ్ఞాత భక్తుడు అత్యంత భారీ విరాళాన్ని సమర్పించనున్నారు. ఏకంగా 121 కిలోల మేలిమి బంగారాన్ని స్వామివారికి కానుకగా ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ఈ ఆసక్తికర విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా వెల్లడించారు. మంగళగిరిలో మంగళవారం జరిగిన 'పీ4' (ప్రజలు, ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం) కార్యక్రమంలో ఆయన ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, ఆ అజ్ఞాత భక్తుడి గురించి కొన్ని వివరాలు పంచుకున్నారు. "నాకు బాగా తెలిసిన ఒక భక్తుడు ఉన్నారు. ఆయన ఒక కంపెనీ పెట్టాలనుకుని, ఎంతో కష్టపడి స్థాపించారు. వ్యాపారంలో విజయవంతం అయ్యారు. ఇటీవల తన కంపెనీలోని 60 శాతం వాటాను విక్రయించారు. దాని ద్వారా ఆయనకు సుమారు 1.5 బిలియన్ డాలర్లు, అంటే మన కరెన్సీలో దాదాపు 6 కోట్ల రూపాయలు వచ్చాయి" అని తెలిపారు. "ఈ సంపద అంతా తనకు ఆ వెంకటేశ్వర స్వామి దయ వల్లే వచ్చిందని ఆయన ప్రగాఢంగా మిగతా.. 2లో




## విపక్షాల ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి

ప్రతిపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మహాత్మా గాంధీ బంధువు?



దేశంలోని ప్రఖ్యాత న్యాయనిపుణుల్లో బి.సుదర్శన్ రెడ్డి ఒకరు.

### ఉప రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి జాతీయస్థాయిలో విపక్ష కూటమి కీలక నిర్ణయం



ఇంటర్నెట్ డెస్క్: ఉప రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి జాతీయస్థాయిలో విపక్ష కూటమి కీలక నిర్ణయం తీసుకుంది. తమ అభ్యర్థిగా సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేరును ఖరారు చేసింది. ఈమేరకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటన చేశారు. ఇందుకు విపక్ష పార్టీలన్నీ మద్దతు తెలిపాయన్నారు. మిగతా.. 2లో



## కాళేశ్వరం కమిషన్ నివేదిక... హైకోర్టులో కేసీఆర్, హరీశ్ రావు పిటిషన్లు

- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను కొట్టివేయాలని కోరుతూ పిటిషన్లు
- పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణార్హత లేదన్న కేసీఆర్



## ఓర్వలేకే రాజధానిపై వైకాపా దుష్ప్రచారం

### మంత్రి వంగలపూడి అనిత

- ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినా వైకాపా నేతల్లో మార్పు రాలేదు
- అమరావతి ముంపునకు గురైందంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం
- అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు

## విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను వెంటనే తొలగించండి: భట్టి విక్రమార్క

రాష్ట్రంలో పలుచోట్ల టీవీ, ఇంటర్నెట్ కేబుళ్ల (వైర్లు) ఏర్పాటులో



నిర్లక్ష్యంతో విద్యుత్ ప్రమాదాలు

హైదరాబాద్ రామంతాపూర్‌లో ఐదుగురి మృతికి రోడ్డుకు అడ్డంగా లాగిన కేబుల్ తెగి విద్యుత్‌లైనుపై పడటమే కారణం



## కాలిఫోర్నియా ప్రమాదంపై గవర్నర్, ట్రంప్ పాలనా యంత్రాంగం మధ్య మాటల యుద్ధం

- అక్రమ వలసదారులకు లైసెన్స్ ఇచ్చి అమెరికన్ల ప్రాణాలు తీస్తున్నారన్న ట్రంప్ కార్యాలయం
- ట్రంప్ హయాంలోనే ఆ డ్రైవర్ అమెరికాకు వలస వచ్చాడంటూ తిప్పికొట్టిన గవర్నర్
- రాంగ్ యూటర్న్ తీసుకుంటూ ప్రమాదానికి కారణమైన భారత సంతతి డ్రైవర్

# దేశాన్ని నెహ్రూ రెండుసార్లు విభజించారు

మొదటి పేజీ తరువాయి



రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్యపు హక్కును కాలరాసేందుకు నెహ్రూ హయాంలో రాజ్యాంగ సవరణ చేశారని మోదీ మండిపడ్డారు. ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా నియోజకవర్గాల సంఖ్యను పెంచారని విమర్శించారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేయలేదని, తమ ప్రభుత్వం వచ్చాకే వారి అభివృద్ధి మొదలైందని అన్నారు. ఎన్డీయే హయాంలో దేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా అడుగులు వేస్తోందని అన్నారు.

## ఓ వ్యక్తి తిరుమల శ్రీవారికి 121 కిలోల బంగారం ఇస్తున్నాడు...




"ఈ సంపద అంతా తనకు ఆ వెంకటేశ్వర స్వామి దయ వల్లే వచ్చిందని ఆయన ప్రగాఢంగా విశ్వసించారు. అందుకే స్వామివారికి తిరిగి కృతజ్ఞతగా ఏదైనా సమర్పించుకోవాలని భావించారు. ఈ క్రమంలోనే 121 కిలోల బంగారాన్ని విరాళంగా ఇస్తున్నారు. దీని విలువ సుమారు రూ. 150 కోట్లు ఉంటుంది. అయితే, తన పేరును ఎక్కడా బయటపెట్టవద్దని ఆయన ఒక లేఖ ద్వారా స్పష్టంగా కోరారు" అని చంద్రబాబు వివరించారు. ఈ విరాళం గురించి మరిన్ని ఆసక్తికర విషయాలను చంద్రబాబు పంచుకున్నారు. "సాధారణంగా తిరుమలలో స్వామివారికి రోజుకు సుమారు 120 కిలోల ఆభరణాలు అలంకరిస్తారు. యాదృచ్ఛికంగా ఈ భక్తుడు కూడా 121 కిలోల బంగారం ఇస్తున్నారు. బహుశా ఈ విషయం ఆయనకు తెలిసి ఉండకపోవచ్చు. ఒకే వ్యక్తి ఇంత పెద్ద మొత్తంలో విరాళం ఇస్తున్నారంటే, అది ఆయనకు దేవుడిపై ఉన్న అపారమైన నమ్మకానికి నిదర్శనం" అని చంద్రబాబు పేర్కొన్నారు.

మంచి పనులు చేస్తేనే జీవితానికి సార్థకత: చంద్రబాబు

మంగళగిరిలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా, రాష్ట్రంలో పేదరిక నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'పీ4' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా 'బంగారు కుటుంబాలు – మార్గదర్శకుల'తో ముఖాముఖి నిర్వహించారు. పుట్టిన ప్రతి ఒక్కరికీ మరణం తప్పదని, కానీ జీవించిన కాలంలో నలుగురికీ గుర్తుండిపోయేలా మంచి పనులు చేస్తేనే జీవితానికి సార్థకత లభిస్తుందని చంద్రబాబు పిలుపునిచ్చారు. సమాజ సేవ, దాతృత్వం వంటి గుణాలను అలవర్చుకోవాలని, ఆ అజ్ఞాత భక్తుడిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఉగాది నాడు లాంఛనంగా ప్రారంభమైన ఈ పీ4 కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 13 లక్షల బంగారు కుటుంబాలను, 1.40 లక్షల మంది మార్గదర్శులను గుర్తించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

# విపక్షాల ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి



ఇందుకు విపక్ష పార్టీలన్నీ మద్దతు తెలిపాయన్నారు. ఎన్డీయే అభ్యర్థి రాధాకృష్ణన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని అధికార పక్షం విజ్ఞప్తి చేసిన సమయంలోనే విపక్ష పార్టీలు తమ అభ్యర్థిని ప్రకటించాయి. " దేశంలోని ప్రఖ్యాత న్యాయనిపుణుల్లో బి.సుదర్శన్ రెడ్డి ఒకరు. ఆంధ్రప్రదేశ్, గువాహటి హైకోర్టులతోపాటు సుప్రీంకోర్టులో సేవలందించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయంపై స్పష్టమైన అవగాహన కలిగిన వ్యక్తి. ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టాలని ఇండియా కూటమిలోని పార్టీలన్నీ ఓ అభిప్రాయానికి వచ్చి ఏకగ్రీవంగా ఈ నిర్ణయం తీసుకున్నాయి" అని ఖర్గే పేర్కొన్నారు. ప్రతిపక్షాలన్నీ ఒకే పేరును అంగీకరించడం ఎంతో సంతోషంగా ఉందని, ఇది ప్రజాస్వామ్యానికి అతిపెద్ద విజయమన్నారు.

ఉస్మానియా వర్సిటీ నుంచి..



జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆకులమైలారం. 1946 జులైలో జన్మించిన ఆయన 1971లో ఉస్మానియా యూనివర్సిటీలో లా పూర్తి చేశారు. అనంతరం అదే ఏడాది డిసెంబర్ 27న బార్ కౌన్సిల్‌లో నమోదు చేసుకున్నారు. 1995 మే 2న ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2005లో గువాహటి హైకోర్టు సీజేగా పని చేశారు. 2007–11 మధ్య సుప్రీంకోర్టు జడ్జిగాను సేవలందించిన ఆయన.. 2013 మార్చిలో గోవా తొలి లోకాయుక్తగా బాధ్యతలు స్వీకరించారు. వ్యక్తిగత కారణాలతో ఏడు నెలల్లోనే ఆ పదవికి రాజీనామా చేశారు. మరోవైపు ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్‌ను ప్రకటించిన ఎన్డీయే.. ఆ ఎన్నికను ఏకగ్రీవం చేయాలని ప్రయత్నాలు చేసింది. ఇందులో భాగంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఫోన్ చేసి మద్దతు ఇవ్వాలని కోరినట్లు సమాచారం. అంతకుముందు భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా కూడా రాధాకృష్ణన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని విపక్షాలకు విజ్ఞప్తి చేశారు. తాజాగా విపక్షాలు కూడా అభ్యర్థిని ప్రకటించడంతో రాధాకృష్ణన్, జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిల మధ్య పోటీ అనివార్యమైంది.

ప్రతిపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మహాత్మా గాంధీ బంధువు?

దేశంలో ఉపరాష్ట్రపతి ఎన్నికల వేడి నెలకొంది. త్వరలో జరగబోయే ఉపరాష్ట్రపతి ఎన్నికలకు ప్రతిపక్షాల ఇండియా కూటమి రాజకీయేతర, పార్టీయేతర అభ్యర్థిని నిలబెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ కోవలో పలువురు ప్రముఖుల పేర్లు పరిశీలనలో ఉన్నాయి. మీడియాకు అందిన వివరాల ప్రకారం ఈ జాబితాలో ఒక శాస్త్రవేత్త, మహాత్మా గాంధీ వారసుడు కూడా ఉన్నారు. వీరిలో ఇస్రో మాజీ శాస్త్రవేత్త ఎం. అన్నాదురై పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. భారతదేశ చంద్రయాన్, మంగళయాన్ మిషన్లలో అన్నాదురై కీలక పాత్ర పోషించారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత, మహాత్మా గాంధీ ముని మునిమనవడు తుషార్ గాంధీని కూడా ఉప రాష్ట్రపదవికి నామినేట్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాజకీయేతర వ్యక్తికి మద్దతు ఇవ్వడం ద్వారా, పార్టీ శ్రేణులకు అతీతంగా, విస్తృత ఆమోదం పొందే అవకాశం ఉంటుందని కాంగ్రెస్ భావిస్తోంది. సెప్టెంబర్ 9న జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికలకు అభ్యర్థిని నిర్ణయించేందుకు ప్రతిపక్ష పార్టీలు ఈరోజు(మంగళవారం) మధ్యాహ్నం 12.30 గంటలకు న్యూఢిల్లీలోని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే నివాసంలో సమావేశం కానున్నారు. ఈ సమావేశం అనంతరం ఉపరాష్ట్రపతి అభ్యర్థిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

## కాళేశ్వరం కమిషన్ నివేదిక... హైకోర్టులో కేసీఆర్, హరీశ్ రావు పిటిషన్లు

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను రద్దు చేయాలని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్లు హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉన్నాయి. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణార్హత లేదని, ఆ కమిషన్ సమర్పించిన నివేదికను కొట్టివేయాలని వారు కోరారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తమ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ మేరకు కేసీఆర్, హరీశ్ రావు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని వారు ఆరోపించారు. ప్రభుత్వానికి ఏది కావాలో కమిషన్ నివేదిక ఆ విధంగా ఉందని వారు పేర్కొన్నారు. కాళేశ్వరం కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదికకు ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని, అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను స్వీకరిస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు.

## విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను వెంటనే తొలగించండి: భట్టి విక్రమార్క

హైదరాబాద్: విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను యుద్ధప్రాతిపదికన తొలగించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఇటీవల రాష్ట్రంలో పలుచోట్ల టీవీ, ఇంటర్నెట్ కేబుళ్ల (వైర్లు) ఏర్పాటులో నిర్లక్ష్యంతో విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. తాజాగా హైదరాబాద్ రామంతాపూర్‌లో ఐదుగురి మృతికి రోడ్డుకు అడ్డంగా లాగిన కేబుల్ తెగి విద్యుత్‌లైనుపై పడటమే కారణమని విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం) అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. దీంతో మంగళవారం విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో భట్టి సమీక్షా నిర్వహించారు. అనుమతులు లేకుండా ఎలాంటి విద్యుత్ కనెక్షన్లు ఉన్నా వెంటనే తొలగించాలన్నారు. కేబుల్ వైర్లు తొలగింపునకు ఏడాది సమయం ఇచ్చినా ఆపరేటర్లు స్పందించలేదన్నారు. వారి నిర్లక్ష్యం వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కాలిఫోర్నియా ప్రమాదంపై గవర్నర్, ట్రంప్ పాలనా యంత్రాంగం మధ్య మాటల యుద్ధం

అమెరికా: అమెరికాలోని కాలిఫోర్నియాలో జరిగిన ఓ ఘోర ప్రమాదం ప్రస్తుతం ఆ రాష్ట్ర గవర్నర్ కు, దేశ అధ్యక్షుడి పాలనా యంత్రాంగం మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. అక్రమ వలసదారులకు డ్రైవింగ్ లైసెన్స్ ఇస్తూ అమెరికన్ల ప్రాణాలు తీస్తున్నారంటూ కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్ పై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కార్యాలయం తీవ్రంగా మండిపడింది. గవిన్ తీరు సరిగా లేదని ఆరోపించారు. ఇంకెంతమంది అమెరికన్లు ప్రాణాలు కోల్పోవాలంటూ సోషల్ మీడియా వేదికగా హోంలాండ్ సెక్యూరిటీ ప్రశ్నించింది. అయితే, సదరు డ్రైవర్ ట్రంప్ పాలనలోనే అక్రమంగా దేశంలోకి అడుగుపెట్టాడని, అక్రమ చొరబాట్లను అడ్డుకోవడంలో ఆయన విఫలమయ్యారని గవిన్ కౌంటర్ ఇచ్చారు. ఈ ప్రమాదానికి నువ్వంటే నువ్వే కారణమని పరస్పరం విమర్శలు చేసుకుంటున్నారు. అతడి ఇమిగ్రేషన్ స్టేటస్ ప్రస్తుతం పరిశీలనలో ఉందని, స్థానిక చట్టాల ప్రకారమే లైసెన్స్ మంజూరు చేశామని గవిన్ న్యూసమ్ స్పష్టం చేశారు.

### అసలేం జరిగిందంటే..

భారత సంతతికి చెందిన హర్జిందర్ సింగ్ అమెరికాలోకి అక్రమంగా ప్రవేశించి అక్కడే ఉండిపోయాడు. కాలిఫోర్నియాలో డ్రైవింగ్ లైసెన్స్ తీసుకుని ట్రక్ డ్రైవర్ గా స్థిరపడ్డాడు. ఈ క్రమంలో ఫ్లోరిడా హైవేపై కంటైనర్ ట్రక్కు నడుపుతూ రాంగ్ యూటర్న్ తీసుకున్నాడు. దీంతో వెనకే వచ్చిన ఓ కారు అదుపుతప్పి కంటైనర్ ను ఢీ కొట్టింది. ప్రమాద తీవ్రతకు కారులోని ముగ్గురు అమెరికన్లు అక్కడికక్కడే మరణించారు. కారు మొత్తం ధ్వంసమైంది. ఈ ప్రమాదంపై ట్రంప్ కార్యాలయం స్పందిస్తూ.. అమెరికాలో అక్రమంగా ఉంటున్న హర్జిందర్ సింగ్ కు డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వకుంటే ఈ ప్రమాదం జరిగేది కాదని కాలిఫోర్నియా గవర్నర్ ను నిందించింది.

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సినిమాల్లో నటించడంపై హైకోర్టులో పిటిషన్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సినిమాల్లో నటించకుండా నిరోధించాలంటూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. అయితే, ఈ దశలో ప్రతివాదులకు నోటీసులు జారీ చేసేందుకు న్యాయస్థానం నిరాకరించింది. తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది. వివరాల్లోకి వెళితే, మాజీ ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్ సోమవారం ఏపీ హైకోర్టులో ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కల్యాణ్ సినిమాల్లో నటించడం, వాటిని నిర్మించడం, ప్రచారం చేయడం, వాణిజ్య ప్రకటనల్లో కనిపించడం వంటివి చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని ఆయన తన పిటిషన్‌లో కోరారు. ముఖ్యంగా, 'హరిహర వీరమల్లు' సినిమా నిర్మాణంలో పవన్ కల్యాణ్ తన పదవిని, ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారని విజయ్ కుమార్ ఆరోపించారు. ఈ వ్యవహారంపై సీబీఐతో నిష్పక్షపాతంగా విచారణ జరిపించేలా ఆదేశాలు ఇవ్వాలని న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. ఈ పిటిషన్‌పై న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప విచారణ చేపట్టారు. ప్రతివాదులైన సీబీఐ, ఏసీబీ, పవన్ కల్యాణ్‌లకు వెంటనే నోటీసులు జారీ చేయాలని పిటిషనర్ తరఫు న్యాయవాది కోరారు. అయితే, న్యాయమూర్తి ఈ అభ్యర్థనను తోసిపుచ్చారు. విచారణను వచ్చే వారానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. విచారణ జాబితాలో సీబీఐ, ఏసీబీ తరఫు న్యాయవాదుల పేర్లను చేర్చాలని రిజిస్ట్రీకి ఆదేశాలు జారీ చేశారు.

## ఓర్వలేకే రాజధానిపై వైకాపా దుష్ప్రచారం

అమరావతి: ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినా వైకాపా నేతల్లో మార్పు రాలేదని ఏపీ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. అమరావతి ముంపునకు గురైందంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని.. సొంత మీడియాలో విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అనిత మాట్లాడారు. "అమరావతిపై వైకాపా అనుకూల మీడియా, సోషల్ మీడియాలో మూకుమ్మడిగా దాడి చేస్తున్నారు. ప్రజల్లో అభద్రతాభావం నింపుతున్నారు. రాజధానిగా అమరావతి కొనసాగాలని లక్షలాదిగా మహిళలు బయటకు వచ్చి పోరాడారు. రాజధాని నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఒక్కో ఇటుకా పేర్చుకుంటూ సీఎం చంద్రబాబు ముందుకెళ్తున్నారు. అది చూసి ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడేవారిపై రాజద్రోహం కింద కేసులు పెట్టాలి. ప్రకాశం బ్యారేజ్‌లో ఒక్క గేటుకు చిన్న రిపేర్ వస్తే రాద్ధాంతం చేశారు. వైకాపా సొంత పత్రికలో రోజుకో నకిలీ వార్త రాస్తున్నారు. మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. సోషల్ మీడియా పోస్టులపై ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ ఏర్పాటు చేసి నిజానిజాలు పరిశీలిస్తాం. అనంతరం బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. ఇలాంటి పోస్టులను అరికట్టేందుకు అవసరమైతే చట్టం తీసుకొచ్చేందుకు కూడా సిద్ధం. తిరుపతి జిల్లా గూడూరుకు చెందిన శ్రీకాంత్ ఇప్పటికే నెల్లూరు జైల్లో జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు. పెరోల్ ఇచ్చిన వారంలోపు రద్దు చేసి జైలుకు పంపాం. పెరోల్ ఎవరు ఇచ్చారనేదానిపై దర్యాప్తు చేపట్టాం.. చర్యలు తీసుకుంటాం. దీని వెనుక ఏం జరిగిందో.. ఎవరున్నారో పరిశీలిస్తున్నాం. మాజీ సీఎం జగన్ కొందరిని పెంచి పోషించారు. గతంలో ఉన్నట్లే ఇప్పుడు కూడా కొనసాగుతుందని అనుకోవద్దు. అసాంఘిక శక్తులు, ముఠాలు, రౌడీలు జాగ్రత్తగా ఉండాలి. ఇది వైకాపా ప్రభుత్వం కాదు.. కూటమి ప్రభుత్వమని తెలుసుకోవాలి. అసాంఘిక శక్తులను ఎలా అరికట్టాలో సీఎం చంద్రబాబుకు బాగా తెలుసు" అని హోం మంత్రి అన్నారు.

# "అమెరికా ద్వంద్వ వైఖరి బయటపడింది

ఈ ఆరోపణ ఇప్పటిది కాదు. దాదాపు 35 ఏళ్ల క్రితం నాటి రాజీవ్ గాంధీ ప్రభుత్వంలోని వాణిజ్య మంత్రి దినేష్ సింగ్ చేసిన ప్రకటన. 1989లో భారత్‌పై అమెరికా ప్రభుత్వం 'సూపర్ 301' చర్యలపై స్పందన..!. ఇప్పటి చైనా వలే 1980ల చివర్లో అమెరికా ఆర్థిక వ్యవస్థతో జపాన్ తీవ్ర స్థాయిలో పోటీపడింది. దానిని లక్ష్యంగా చేసుకొని అమెరికా చేపట్టిన చర్యలకు చివర్లో భారత్ బాధిత దేశంగా మారింది. ఇక 2025లో చైనాను టార్గెట్ చేసుకొని ట్రంప్ సర్కారు వాణిజ్య యుద్ధం మొదలుపెట్టింది. వాషింగ్టన్ నుంచి తయారీ రంగాన్ని బీజింగ్ లాగేసుకోవడంతోనే ఈ చర్యలు అని పేర్కొనడం అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు అగ్రరాజ్యం అసలు విషయాన్ని పక్కనపెట్టి భారత్‌పై చర్యలకు నడుం బిగించడం విడ్డూరంగా ఉంది. భారీగా వాణిజ్య మిగులు సాధించిన చైనాకు మినహాయింపులు ఇస్తూ.. భారత్‌తో వాణిజ్య చర్చలను నిలిపివేసింది. నవంబర్ 10 వరకు బీజింగ్‌కు పన్నుల నుంచి ఊరట కల్పించింది. చైనాపై ఆంక్షలు విధిస్తే అంతర్జాతీయ చమురు రేట్లు పెరుగుతాయంటూ అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో పేర్కొనడం మరీ విడ్డూరంగా ఉంది. అమెరికా చర్యలపై ఆ దేశ మాజీ ఎన్ఎస్ఏ జాన్ బోల్టన్ స్పందిస్తూ "చైనా విషయంలో ఉదారంగా ఉండటం.. భారత్‌పై కఠిన వైఖరిని ట్రంప్ అవలంభిస్తున్నారు. రష్యా, చైనా నుంచి భారత్‌ను దూరం చేయడానికి ఏళ్ల తరబడి అమెరికన్లు పడిన శ్రమ వృథాగా మారింది" అని వ్యాఖ్యానించారు. 1980ల్లో జపాన్ రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. దీనికి వాణిజ్యంలో అమెరికా ప్రధాన ప్రత్యర్థి. టెక్నాలజీ విషయంలో రెండు దేశాలు సహకరించుకొంటున్నా.. వాణిజ్యం విషయంలో మాత్రం విపరీతమైన పోటీ ఉండేది. అమెరికాతో వాణిజ్యంలో జపాన్‌కు బిలియన్ల కొద్దీ మిగులు ఉండేది. అప్పట్లో అమెరికా పత్రికలు దీనిని




తరచూ ఎద్దేవా చేసేవి.

అమెరికాలో 6,000 మందికి విద్యార్థి వీసాలు రద్దు..!

1981లో రోనాల్డ్ రీగన్ అధ్యక్షుడిగా శ్వేతసౌధంలోకి అడుగుపెట్టాక.. వాణిజ్య లోటు తగ్గించుకోవడానికి జపాన్ ఆర్థిక వ్యవస్థను తెరవాలని అమెరికా ఒత్తిడి తీసుకురావడం మొదలుపెట్టింది. కానీ, 1988లో జార్జ్ హెచ్‌డబ్ల్యూ బుష్ హయాంలో కఠిన చర్యలు చేపట్టింది. ఆ దేశం ఓమ్ని బస్ ట్రేడ్ అండ్ కాంపిటేటీవ్‌నెస్ యాక్ట్, 1974 అమెరికా ట్రేడ్ యాక్ట్ సెక్షన్ 301 సవరణలను తీసుకొచ్చింది. అసమంజస వాణిజ్య విధానాలు చేస్తున్న దేశాలను గుర్తించి వాణిజ్య ఆంక్షలు విధించింది. సెక్షన్ 301ను 'సూపర్ 301'గా పిలవడం మొదలుపెట్టారు. మొదట్లో జపాన్ దీని లక్ష్యంగా మారింది. అప్పట్లో పారిశ్రామిక వేత్త అయిన డొనాల్డ్ ట్రంప్ కూడా జపాన్ అమెరికన్ల రక్తం పీల్చేస్తోందని విమర్శించినట్లు 2019లో సీఎన్ఎన్ పేర్కొంది.

ఆ తర్వాత భారత్‌పై గురిపెట్టి..

1989 మే నెలలో సూపర్ 301 దేశాల జాబితాను అమెరికా విడుదల చేసింది. దీనిలోని 8 దేశాల్లో జపాన్, బ్రెజిల్, భారత్ ఉన్నాయి. అప్పట్లో అమెరికాతో వాణిజ్యం కారణంగా భారత్‌కు కేవలం 690 మిలియన్ డాలర్లు మాత్రమే మిగిలేవి. ఇక జపాన్‌కు బిలియన్ల డాలర్ల లబ్ధి ఉండేది. ఆ తర్వాత రాజీవ్ ప్రభుత్వం అధికారం కోల్పోయి వీపీ సింగ్ ప్రధానిగా పగ్గాలు చేపట్టారు. ఆయన కూడా రాజీవ్ వలే అమెరికా ఒత్తిడికి తలొగ్గలేదు. భారత్‌కు అత్యాధునిక టెక్నాలజీ రాకుండా, ఎగుమతులను నిలిపివేయడంతో వాణిజ్య యుద్ధానికి తెరతీసింది. భారత్ బీమా రంగంలోకి అమెరికా కంపెనీలకు అనుమతి, సినీరంగం, హోం వీడియోస్ మార్కెట్లో అవకాశాలు, అగ్రరాజ్య కంపెనీలు ఇక్కడ సంస్థల్లో 50శాతం కంటే వాటాలను కొనుగోలు చేయడానికి అవకాశం వంటివి కీలక డిమాండ్లుగా ఉన్నాయి. భారత్ మాత్రం చాలా సహనంగా ఓపిక పట్టింది.

అమెరికాలోని ఓ చట్టం కారణంగా భారత్‌పై ఆంక్షల్లో జాప్యం జరిగింది. అప్పట్లో ఏ దేశంపైన అయినా చర్యలు చేపట్టాలంటే యూఎస్‌టీఆర్ దర్యాప్తు చేపట్టి.. సదరు దేశం వల్ల అమెరికా కంపెనీలు ఎంత నష్టపోతున్నాయో గుర్తించాలి. దీని వల్ల కొంత జాప్యం చోటు చేసుకొంది. 1990 ఏప్రిల్‌లో చర్చల కారణంగా సూపర్ 301 జాబితా నుంచి జపాన్, బ్రెజిల్‌ను తప్పించారు. భారత్ మాత్రం కొంతకాలం కొనసాగింది. అయితే భారత్‌పై చర్యలు మాత్రం తీసుకోలేదు. ఆ తర్వాత పీవీ నరసింహారావు ప్రభుత్వం భారతలో ఆర్థిక సంస్కరణలను తీసుకొచ్చింది. దీంతో మన మార్కెట్లు తెరుచుకోవడంతో భారత్ తప్పించుకొంది. అమెరికా హఠాత్తుగా సంబంధం లేని దేశాలపై చర్యలకు తెగబడుతుందనడానికి సూపర్ 301 ఓ బలమైన ఉదాహరణగా నిలిచింది. నాడు జపాన్ కోసం నేడు చైనా కోసం మొదలుపెట్టిన వాణిజ్య యుద్ధంలో చివరికి భారత్ లక్ష్యంగా మారింది.

# మోదీ అంటే భయమా లేక భక్తా?.. పార్లమెంట్ లో బీఆర్ఎస్ ఎంపీలు పత్తా లేకుండా పోయారు

హైదరాబాద్: తెలంగాణ రైతాంగం విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో ఆరోపించారు. రాష్ట్రానికి అవసరమైన యూరియా సరఫరాను ప్రధాని మోదీ ఉద్దేశపూర్వకంగానే అడ్డుకుంటున్నారని, ఇది తెలంగాణపై ఆయనకున్న వివక్షకు నిదర్శనమని విమర్శించారు. రాష్ట్ర రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, సరిపడా యూరియాను పంపించాలని లేఖలు, విజ్ఞప్తుల రూపంలో ఎన్నిసార్లు కోరినా కేంద్రం నుంచి స్పందన రావడం లేదని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ఈ మొండి వైఖరిని తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంటులో గట్టిగా ఎండగట్టారని ఆయన ప్రశంసించారు. ఈ విషయంలో తెలంగాణ ఎంపీలకు మద్దతుగా నిలిచి, రైతుల పక్షాన గొంతు విప్పిన ఎంపీ ప్రియాంక గాంధీకి ఆయన 'ఎక్స్' వేదికగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రం నుంచి కేంద్రంలో మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లపైనా రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. రాష్ట్ర రైతాంగానికి అండగా నిలవాల్సిన వారు, తమ బాధ్యతను మరిచి కేవలం మోదీ భజనకే పరిమితమయ్యారని దుయ్యబట్టారు. మరోవైపు, బీఆర్ఎస్ ఎంపీల తీరుపైనా ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "గల్లీలో లొల్లి చేసే బీఆర్ఎస్ నేతలు, ఢిల్లీలో రైతుల సమస్యలపై మోదీని ప్రశ్నించడానికి ఎందుకు ముందుకు రావడం లేదు? మోదీ అంటే భయమా లేక భక్తా?" అని సీఎం నిలదీశారు. రైతుల కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాల్సిన సమయంలో



పార్లమెంటులో బీఆర్ఎస్ ఎంపీలు కనిపించకుండా పోయారని ఆయన ఎద్దేవా చేశారు.

ఉప రాష్ట్రపతి ఎన్నిక.. ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు, కేసీఆర్ సహకరించాలి: రేవంత్‌రెడ్డి

దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను ఎన్డీయే దుర్వినియోగం చేస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల వ్యవస్థలను ఎన్డీయే అపహాస్యం చేస్తోంది. రాజ్యాంగ రక్షణ కోసం పోరాడుతున్న కూటమి ఒక వైపు.. రాజ్యాంగాన్నే రద్దు చేయాలని చూస్తున్న కూటమి మరో వైపు. పీవీ నరసింహారావు తర్వాత తెలుగువాడిని కీలక పదవిలో కూర్చోబెట్టే అవకాశం మనకు వచ్చింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఏకతాటి మీదకు రావాలి. తెదేపా, వైకాపా, భారత రాష్ట్ర సమితి, ఎంఐఎం సహా అన్ని పార్టీలు.. ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు తెలపాలి. చంద్రబాబు, కేసీఆర్, జగన్, పవన్ కల్యాణ్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. రాజకీయాలకు అతీతంగా తెలుగు రాష్ట్రాల నేతలంతా కలిసి రావాలి. ఆనాడు ప్రధాని పీవీ నరసింహారావుకు ఎన్టీఆర్ మద్దతు ఇచ్చారు. నంద్యాల ఉప ఎన్నికలో పీవీపై పోటీ పెట్టకుండా గెలిపించారు. తెలుగువాడు అత్యున్నత స్థానంలో ఉండాలనే భావనతో సహకరించారు. ఇప్పుడు మరోసారి తెలుగు నేతలంతా ఎన్టీఆర్ స్ఫూర్తితో సహకరించాలి. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి రైతు కుటుంబం నుంచి వచ్చారు. న్యాయమూర్తిగా, లోకాయుక్తగా దేశానికి సేవలందించారు" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

## పీ4 కింద దత్తత.. స్వచ్ఛందమే: సీఎం చంద్రబాబు

### బంగారు కుటుంబాలు– మార్గదర్శులతో సీఎం ముఖాముఖి

మంగళగిరి: ఏపీలో పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన పీ4 అమలు కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. బంగారు కుటుంబాలు– మార్గదర్శులతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. ఉగాది రోజు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు ప్రభుత్వం బంగారు కుటుంబాలు, మార్గదర్శుల ఎంపిక ప్రక్రియ చేపట్టింది. పీ–4లో దాదాపు 13 లక్షల బంగారు కుటుంబాలను గుర్తించింది. మార్గదర్శులుగా 1.40 లక్షల మంది పారిశ్రామిక వేత్తలు, ప్రవాసాంధ్రులు ముందుకొచ్చారు. పీ4 ద్వారా హెచ్‌సీఎల్ కంపెనీలో ఉద్యోగం కల్పించడంతో భావోద్వేగానికి గురైన కృష్ణా జిల్లా వాసి పావని కంటతడిపెట్టుకున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడారు. " డొక్కా సీతమ్మ అంటే పేదల పెన్నిధి. అన్నదాతగా ఇప్పటికీ ప్రజల్లో గుర్తుండిపోయారు. మంచి కార్యక్రమం చేస్తే చరిత్ర గుర్తుపెట్టుకుంటుంది. సుదీర్ఘ రాజకీయ జీవితంలో అనేక కార్యక్రమాలు చేశాను. జన్మభూమి, ప్రజల వద్దకు పాలన, శ్రమదానం వంటి కార్యక్రమాలు చేశాం. పచ్చదనం–పరిశుభ్రత, నీరు–మీరు వంటి అనేక కార్యక్రమాలు చేశాం. పేదరిక నిర్మూలన ఇప్పటిది కాదు.. ఎన్టీఆర్ సిద్ధాంతమిది. ఆనాడు వెలుగు కార్యక్రమం తీసుకొచ్చాం. దీని ముఖ్య ఉద్దేశం పేదరిక నిర్మూలన. ఆర్థిక సంస్కరణ వల్ల సంపద సృష్టించడం చాలా సులభమైంది. భూమిపై ఎవరూ శాశ్వతం కాదు.. వెళ్లేటప్పుడు ఏం తీసుకెళ్లలేరు. మనుషులుగా బతకాలి.. చనిపోయాక కూడా మనల్ని గుర్తుపెట్టుకునేలా పనులు చేయాలి. మానవత్వంతో మంచి సమాజం కోసం పనిచేయాలని కోరుతున్నా. మార్గదర్శుల చేయూతను బంగారు కుటుంబాలు అందిపుచ్చుకోవాలి. పీ4 కార్యక్రమం కింద దత్తత తీసుకోవడం స్వచ్ఛందమే. దీనిలో ఎలాంటి ఒత్తిడి లేదు. 15లక్షల టార్గెట్‌ను త్వరలోనే చేరుకుంటాం." అని సీఎం అన్నారు. బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు సౌదీ అరేబియాకు చెందిన పలువురు తెలుగువాళ్లు ముందుకొచ్చారు. కుప్పం నియోజకవర్గానికి చెందిన 250 కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు చంద్రబాబు తెలిపారు. దత్తతకు సంకేతంగా అడాప్ట్ ట్రీని బంగారు కుటుంబాలకు ఆయన అందజేశారు.

## హైదరాబాద్ వయా తిరుపతి వెళ్లే విమానంలో
# సాంకేతిక లోపం 67 మంది సురక్షితం




రాజేంద్ర నగర్,ఆగస్టు19 (నేటి శుభోదయ):వరుస విమాన ప్రమాదాలు,సాంకేతిక లోపాలు ప్రయాణికుల్లో దడ పుట్టిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఇవాళ తెల్లవారుజామున శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నుంచి తిరుపతి బయలుదేరాల్సిన అలియన్స్ విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. టేకాఫ్ తరువాత సమస్యను గుర్తించిన పైలట్ విమానాన్ని తిరిగి శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ చేయడంతో పెను ప్రమాదం తప్పింది. ఘటన జరిగిన సమయంలో ఫ్లైట్‌లో 65 మంది ప్రయాణికులు ఉన్నారు.

## ప్రకాశం బ్యారేజ్ కి వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో కృష్ణానది పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖామాత్యులు

నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు : రేపల్లె , వేమూరు నియోజకవర్గ కరకట్టకు అనుకుని ఉన్న లంక గ్రామాల ప్రజలను అధికారులు నిరంతరం అప్రమత్తం చేయాలి..కృష్ణానది కరకట్ట వెంబడి పరిస్థితిని అధికారులు ఎప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలి. అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని రెవిన్యూ అధికారులకు, పోలీసులకు ఆదేశం రెవెన్యూ అధికారులకు సెలవులు రద్దు చేయడం జరిగింది. కరకట్ట ప్రాంతంలో గండి పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారులకు సూచిస్తున్నాను. తుఫాన్ తీరం దాటుతున్న నేపథ్యంలో మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లో వేటకు వెళ్ళవద్దని హెచ్చరిస్తున్నాం. కృష్ణానది పొంగిపొర్లుతున్న నేపథ్యంలో ప్రజలు నదిని గాని, కాలువలు గాని దాటే ప్రయత్నం చేయవద్దు. ప్రజలెవరూ ఆందోళన చెందవద్దు.సోషల్ మీడియాలో జరిగే వదంతులను నమ్మవద్దు. ఎటువంటి విపత్తునైనా ఎదుర్కునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది..

# "యూరియా" పై డిల్లీ లో "యుద్ధభేరి"

### పార్లమెంట్ వద్ద నిరసన గళమెత్తిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, ఇతర సభ్యులు

### స్వయంగా హాజరై మద్దతు తెలిపిన కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా



#### నినాదాలతో హోరెత్తించిన రామసహాయం

న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరితో తెలంగాణకు యూరియా కేటాయింపులో తీవ్ర అన్యాయం జరుగుతోందని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి పార్లమెంట్ ఆవరణలో నిరసన గళమెత్తారు. తెలంగాణకు చెందిన ఇతర కాంగ్రెస్ ఎంపీలతో కలిసి "మా రాష్ట్రానికి యూరియా నిల్వలు కేటాయించండి, మా రైతుల ఇబ్బందులు తీర్చండి " అంటూ నినాదాలతో హోరెత్తించారు. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా హాజరై వీరి నిరసనకు మద్దతు తెలిపారు. కేంద్రం గతంలో ఇచ్చిన హామీ మేరకు ఇంకా తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన మూడు లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను తక్షణమే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈసీ తీరుపై కూడా ఓటర్ల జాబితాలో అవకతవకలు, ఓట్ల చోరీ అంశాలను ప్రస్తావిస్తూ పార్లమెంట్ ఆవరణలో ఎంపీల నిరసన కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి ప్లకార్డులు చేతబట్టి పాల్గొన్నారు.




# నిద్ర మత్తు వదలని అధికారులు

### ప్రజలను అంటువ్యాధుల నుండి కాపాడండి



ఖమ్మం, నేటి శుభోదయ ::: రోజు రోజుకి జిల్లా వ్యాప్తంగా డెంగ్యూ విషజ్వరాలు, అంటువ్యాధులు ప్రభలుతున్న నేపథ్యంలో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. పట్టించుకునే వారు దిక్కు లేరు వాతావరణ మార్పు వల్ల ప్రభలుతున్న అంటూ వ్యాధులు, కలుషితమైన మంచి నీరు,రోడ్ల డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా వుండటం వల్ల రోజు రోజు కి ఇంక ఆధ్వానమైన పరిస్థితి మారుతుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం తీవ్రంగా విమర్శించారు. మంగళవారం నగరంలో టూ టౌన్ ప్రాంతం లో గల కొన్ని ప్రాంతల్లో సిపిఐ ప్రతినిధి బృందం సందర్శించింది. ఈ సందర్బంగా సలాం మాట్లాడుతూ అధికారులకు, పాలకులకు ముందు చూపు లేని కారణంగా ఎంత చెప్పిన ఎన్ని విజ్ఞప్తి లు చేసిన నిర్లక్ష్యం తో వ్యవహరించినందుకు ఈ పరిస్థితి వుందని సలాం తీవ్రంగా విమర్శించారు. గతంలో జిల్లాలో అనేక ప్రాంతాలు అంటువ్యాధులతో, విషజ్వరాలతో తీవ్రంగా ప్రజలు ప్రాణాలు కోల్పోవటం జరిగింది. మున్నేరు ప్రాంత వాసులను వారి ఇబ్బందులను వారి పరిస్థితి ని కేవలం ఆదేశాలు సందర్శనలతో చేతులు దులుపు కుంటున్నారు. ఈ విషజ్వరాలను ఆసరా చేసుకొని ప్రైవేట్ ఆసుపత్రులు సొమ్ము చేసుకుంటూ వారి రక్తాన్ని డబ్బుల రూపంలో పీలుస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన డాక్టర్లు, న్యూరో సర్జన్, న్యూరో ఫిజిషియన్ లాంటి డాక్టర్లు లేని కారణంగా డాక్టర్లు వారి సొంత ఆసుపత్రి లో చూపించే చొరవ ప్రభుత్వ ఆసుపత్రులో చూపించటం లేదని సలాం అన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యానాలి సంబశివారెడ్డి మాట్లాడుతూ పిసి సెంటర్స్ లో ఆ ప్రాంత ప్రజలు వైద్యం చూపించుకునే విధంగా చర్యలు చేపట్టాలని పిసి సెంటర్స్ లో అన్ని రకాల టెస్టులను చేసే విధంగా మలేరియా, డెంగ్యూ ప్రభలకుండా అన్ని ప్రాంతాల్లో పిచికారి చెయ్యాలని ప్రజల అప్రమత్తం కోసం ప్రభుత్వం ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా సమితి సభ్యులు నూనె శేశిధర్, జ్వాల నర్సింహారావు, ఎండీ రెహామాన్, ఎస్ కే చానా, ఎస్ కే జహూర్, ఎస్ కే కరీం, దుర్గ నాథ్, డాక్టర్ ఖాసీం పాషా తదితరులు పాల్గున్నారు.





## అవార్డు అందుకున్న "ఈనాడు" ఫోటో గ్రాఫర్ కంది శివప్రసాద్




హైదరాబాద్, నేటి శుభోదయ ::: ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మంగళవారం తెలంగాణ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ నిర్వహించిన పోటీల్లో రాష్ట్రస్థాయి ద్వితీయ అవార్డును తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కమిషనర్ ప్రియాంక, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి ల చేతులమీదుగా అందుకుంటున్న ఈనాడు ఖమ్మం స్టాఫ్ ఫోటో గ్రాఫర్ కంది శివ ప్రసాద్. ఈ సందర్భంగా శివప్రసాద్ ను జర్నలిస్టు మిత్రులు, ఈనాడు ఖమ్మం యూనిట్ బాధ్యులు, విలేకర్లు ప్రత్యేకంగా అభినందించారు.

# అధిక వర్షాలకు సార్వా వరి పంటలో తీసుకోవలసిన జాగ్రత్తలు..

## డా. చల్లా వెంకట నరసింహారావు



గోకవరం నేటి శుభోదయ::: తూర్పు గోదావరి జిల్లాలో గత కొద్ది రోజులగా కురుస్తున్న వర్షాల ప్రభావం వివిధ దశలలో ఉన్న వరి పంటపై పరిశీలించేందుకు మంగళవారం జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్ర వేత్త డా. చల్లా వెంకట నరసింహారావు, జిల్లా వనరుల కేంద్రం మరియు కోరుకొండ ఏ డి ఏ ఎస్ జయ రామ లక్ష్మి, స్థానిక వ్యవసాయ అధికారి రాజేశ్వరి లతో కలిసి గోకవరం మండలం లో తంటికొండ గ్రామం లోని వరి పొలాలను సందర్శించి, పాక్షికంగా నీట మునిగిన వరి చేలను గమనించి, చేపట్ట వలసిన యాజమాన్య పద్ధతులను సూచించారు. ఈ సందర్శనలో వి ఏ ఏ లు, వి ఆర్ ఓ, రైతులు పాల్గొన్నారు. డా. నరసింహ రావు మాట్లాడుతూ, ప్రస్తుతం వర్షపాతం సాధారణ స్థితి లోనే వున్నదనీ, ఎక్కడా ముంపు కి పంట గురి కాలేదన్నారు. ఈ వర్షాలు పంట ఎదుగుదల కు దోహదం చేయడమే కాక, కొన్ని ఆకు ముడత, ఆకు నల్లి పురుగులు ఈ వర్షాలకు కొట్టుకు పోయాయన్నారు. రైతులు ఆందోళన చెంద వద్దన్నారు. ఒకవేళ, ముంపునకు తాత్కాలికంగా గురి అయిన ప్పటికీ, వెంటనే నీరు బయటకు పోయేపరిస్థితిఉందన్నారు.ఒకవేళ పంట ముంపునకు గురి అయితే, ఈ క్రింది యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు.ప్రస్తుత ఆగష్టు మాసంలో కురుస్తున్న అధిక వర్షాలకు పల్లపు ప్రాంతాలలో వరి పంట ఊడ్చిన దశ నుండి పిలకలు దశలో నీట ముంపుకు గురి కావడం జరిగింది. ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసిన ఎం.టి.యు 1318, పి ఎల్ ఏ 1100, ఎం టి యు 1262, స్వర్ణ , సంపద స్వర్ణ, ఎం.టి.యు 1061 మరియు ఎం.టి.యు 1064 రకాలు ఐదు రోజుల వరకు ముంపును తట్టుకుంటాయి. పంట ఊడ్చిన వెంటనే నీట మునిగి మొక్కలు చనిపోయిన ఎడల మనియాదలు చేసు కోవాలి. ఈ వాతావరణంలో ఆశించే తెగుళ్ళ నివారణకు లీటరు నీటికి 1.0 గ్రా. కార్బెండిజిమ్ లేదా 2.0 గ్రా కార్బెండిజిమ్ ం మాంకోజెబ్ కలిపి పిచికారీ చేసుకోవాలి. పిలకల దశలో సాధారణ రకాలు 5 రోజుల వరకు ముంపును తట్టు కుంటాయి. అదే ముంపును తట్టుకునే ఎం టి యు 1318, ఎం.టి.యు 1064, పి.ఎల్.ఏ 1100 వంటి రకాలు వారం రోజుల వరకు మునకను తట్టుకుంటాయి, అలాగే ఆకులు పైకి కనిపిస్తూ 30 - 40 సెంటీ మీటర్ల నీరు నిలబడే పల్లపు ప్రాంతల్లోని మధ్యస్థ ముంపుని కూడా తట్టుకుంటాయి. అదే ఎం.టి.యు 1232 రకం అయితే 10 - 12 రోజుల పాటు తాత్కాలిక ముంపును కూడా తట్టుకుంటుంది. పిలకలు కట్టే దశలోనీట మునిగిన వరి పొలం త్వరగా పుంజుకోవడానికి, వీలైనంత త్వరగా నీటిని తీసివేసి ఎకరానికి 20 కిలోల యూరియా మరియు 10 –15 కిలోల పొటాష్ అదనంగా వేసుకోవాలి.

## ఘనంగా చౌడమ్మ బోనాల వేడుకలు



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండల కేంద్రంలో మంగళవారం యాదవ సంఘం ఆధ్వర్యంలో చౌడమ్మ బోనాల పండుగ వేడుకలను చాలా ఘనంగా నిర్వహించారు.మహిళలు నెత్తిన బోనం ఎత్తి డోలు వాయిద్యాలతో శివసత్తుల,యువత నృత్యాలతో ఊరేగింపుగా వెళ్లి ఆలయం వద్దకు చేరుకొని చౌడమ్మ అమ్మవారికి బోనంతో తీసుకుపోయిన నైవేద్యాన్ని సమర్పించారు.తమ పిల్లాపాపలను,పాడి పంటలను, గ్రామ ప్రజలను చల్లంగా చూడాలని వేడుకున్నారు. ఈసందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ తలసాని వెంకట్ రెడ్డి,బొజ్జం శ్రీశైలం యాదవ్,కడియాల అంజయ్య ముదిరాజ్, బైకని శేఖర్ యాదవ్,తలసాని పవన్ కుమార్ రెడ్డి,పోలెమోని సతీష్ ముదిరాజ్,పిల్లి అమ్రేష్ యాదవ్,బోగ శ్రీశైలం యాదవ్,బైకని పాండు యాదవ్ గంజాయి దశరథం,గ్రామ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని నృత్యాలు చేస్తూ చౌడమ్మ బోనాల వేడుకలు విజయవంతమయ్యేందుకు ఎంతో కృషి చేశారు.

# పోలవరం నిర్వాసిత
# పేదల భూములలో అక్రమాలను అరికట్టాలి!...

### అఖిలపక్ష పార్టీలు వి.ఆర్.పురం!....
### తహసిల్దార్ కి వినతిపత్రం అందజేత!....



వి.ఆర్.పురం, ఆగస్టు 19(నేటి శుభోదయ ప్రతినిధి): పోలవరం నిర్వాసితుల భూముల్లో అక్రమాలను అరికట్టాలని,అధికారులను తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పి.టి.సి, ముత్యాల రామారావు,కోరారు. మంగళవారం అఖిలపక్షం నాయకత్వంలో తెలుగుదేశం, వై.సి.పి,జనసేన, బి.జె.పి, పార్టీలకు చెందిన అఖిలపక్ష ప్రతినిధి బృందం ఉదయం వి.ఆర్.పురం, రెవెన్యూ తహసిల్దార్ ను కలిసి ఈ క్రింది డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించడం జరిగిందని వివరించారు. 1) గిరిజన సంఘం ఆధ్వర్యంలో లక్ష 15 వేలు పొందిన భూములపై అక్రమంగా (పాతిన ) పెట్టిన జెండాలను వెంటనే తీయించాలి. 2) అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని, భూ అక్రమాలకు పాల్పడవద్దని, మండల ప్రతినిధి బృందం కోరడమైనది 3) భూ అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని గిరిజనేతలకు రక్షణ కల్పించాలని కోరడమైనది ఈ కార్యక్రమంలో బి.జె.పి, పార్టీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య, వై.సి.పి, నాయకులు జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ,తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు గొంది చంద్రయ్య ( సొసైటీ చైర్మన్) జనసేన మహిళ మండల అధ్యక్షురాలు బాగుల ప్రమీల,బి.జె.పి,పార్టీ మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు, బి.జె.పి మండల ప్రధాన కార్యదర్శి ఉయిక రత్తయ్య, గిరిజన మోర్చా డివిజన్ నాయకులు సొంది నాగేశ్వరరావు,కారం ధరయ్య (మాజీ అసెంబ్లీ కో కన్వీనర్ ) వై.సీ.పీ, జిల్లా నాయకులు బొడ్డు సత్యనారాయణ, వై.సీ.పీ, మండల యూత్ లీడర్ మోడెం నరేష్, మండల ఎస్.సి, సెల్ నాయకులు చీమల కాంతారావు, వై.సీ.పీ, మండల నాయకుడు పెట్ట రాజు, వై.సీ.పీ, మండల నాయకులు మాచర్ల వెంగళరావు, జనసేన మండల కార్యదర్శి బాగుల అంజనరావు, తెలుగు దేశం నాయకులు శేఖర్, బి.జె.పి,పార్టీ జిల్లా మహిళా బొర్ర కామేశ్వరి, (జిల్లా కార్యదర్శి)జిల్లా నాయకులు కడుపు వెంకటరమణ, కడుపు రాజు జిల్లా నాయకులు, రైతు కోట్ల అప్పారావు, బుర్ర రాంబాబు, ముత్యాల చక్రపాణి, ముత్యాల ఐ పతి, ముత్యాల సత్యనారాయణ, కాపారపు ఉమామహేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.





# సీపీఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

### సీపీఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు జె ఆనంద్ గౌడ్.



రాజేంద్ర నగర్,ఆగస్టు19(నేటి శుభోదయ): సీపీఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడు జె ఆనంద్ గౌడ్ పిలుపు నిచ్చారు. 20నుంచి 22 వరకు మేడ్చల్ జిల్లా గాజుల్ల రామారంలో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడు జె ఆనంద్ గౌడ్ అన్నారు. మూడు రోజులు జరిగే ఈ మహాసభలలో కేంద్రంలోని నరేందర్ మోడీ అవలంబిస్తున్న ప్రజా వ్యేరేక పాలనపై పోరాట విధానాలపై చర్చించనునట్లు ఆయన తెలిపారు.

## మొగల్ సామ్రాజ్యం నుండి విముక్తి కల్పించిన
# తెలంగాణ విప్లవ వీరుడు

### గౌడ కుల సంఘాల నాయకులు
### ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న 375వ జన్మదిన వేడుకలు



చేవేళ్ల నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు 19:: మొగల్ సామ్రాజ్యం నుండి విముక్తి కల్పించిన తెలంగాణ ముట్ట మొదటి విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్ని గౌడ సంఘం నాయకులు అన్నారు మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధి సురంగల్ లో కౌండిన్య గౌడ కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళు లర్పించారు అనంతరం వక్తలు మాట్లాడుతూ 16వ శతాబ్దంలో తెలంగాణ గడ్డపై పోరు విత్తనాలు నడిపిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అన్ని 12 మందితో మొదలైన సైన్యం 12 వేల మందికి చేరుకోవడం ఆయన వీరత్వానికి ఆయన నాయకత్వానికి నిదర్శనమని అన్నారు గోల్కొండ కిలా షాపూర్ ఏలిన వీరుడు బహుజనుల రాజ్యాధికార పోరాట యోధుడు ఆయన ఆశల కోసం యువత పనిచేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు, బీజేపీ మొయినాబాద్ మండల ప్రధాన కార్యదర్శి గుమ్మల సీతారాం రెడ్డి, సురంగల్ మాజీ వార్డు సభ్యులు ఎట్టయ్య గౌడ్, గౌడ సంఘం జిల్లా నాయకులు ఎలగని అశోక్ గౌడ్ జవ్వాజి రాజేష్ బజరంగ్ దళ్ మండల ఆధ్యక్షులు విజయ్ పాండు యాదవ్,సురంగల్ గ్రామ గౌడ సంఘం ఆధ్యక్షులు కందికొండ శ్రీకాంత్ గౌడ్,ఉపాధ్యక్షులు చేగురి రమేష్ గౌడ్, ఎలాగని ఓం ప్రకాష్ గౌడ్, ముద్దాపురం రాఘవేందర్ గౌడ్,కార్యదర్శి చేగురి విజయ్ గౌడ్ సహాయ కార్యదర్శి గౌండ్ల కృష్ణ గౌడ్,మెట్టుగారి రాజు గౌడ్,ఏలాగని సాయి గౌడ, సంఘం నాయకులు పాల్గొన్నారు



## లక్ష్మి గూడలో నూతన సిసి రోడ్
# డ్రైనేజీ పనులు ప్రారంభించండి



### కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి.

రాజేంద్రనగర్,ఆగస్టు19(నేటి శుభోదయ): మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మిగూడ,హౌసింగ్ బోర్డ్ ప్రాంతంలోని మల్లన్న దేవాలయాల పరిసర ప్రాంతాల్లో లక్ష్మిగూడ బస్తిలో నూతన్ భూగర్భ డ్రైనేజ్ పైపులైన్ వ్యవస్థ పనులు,నూతన సీసీ రోడ్డుల కొరకై రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ శ్రీ తోకల శ్రీనివాస్ రెడ్డి,జిహెచ్ఎంసి,వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి కాలనీలో విస్తృతంగా పర్యటించారు.అదే విధంగా వర్షాల కారణంగా బస్తిలలో దెబ్బతిన్న రోడ్లకు ప్యాచ్ వర్క్ తొందరగా మరమత్తులు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులను ఆదేశించారు.వీలైనంత త్వరగా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ,సీసీ రోడ్ల పనులకు నూతన మార్గదర్శకాలు వేసి పనులు త్వరగా ప్రారంభం అయ్యేవిధంగా చూడాలన్నారు.ఇంకా డివిజన్ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే బస్తివాసులు తన దృష్టికి తీసుకొని వస్తే అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుందన్నారు.ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటానన్ని కార్పొరేటర్ బస్తీ వాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ ప్రసాద్,వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్ వినయ్,సీనియర్ నాయకులు మాజీ అధ్యక్షుడు అడికే జనార్ధన్,అడికే మారయ్య,సాయి రెడ్డి, అడికే పద్మనాభం,రఘునాథ్, మన్మోహన్ రెడ్డి,ప్రవీణ్ కుమార్,సురేష్ శ్రీకాంత్ రెడ్డి అడికే శివ,కిట్టు,హరి చంద్ర,రాజు,శంకర్ రెడ్డి అడికే మల్లేష్,అశోక్,ప్రభాకర్,బస్తి వాసులు జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## డ్రైనేజ్ పూడిక తీతా పనుల పరిశీలించిన మేయర్ పునుకొల్లు నీరజ




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో గల 42వ డివిజన్ వైరా రోడ్ పాతబస్టాండ్ ప్రాంతం లో డ్రైనేజి పూడిక తీతా పనులను మంగళవారం మేయర్ పునుకొల్లు నీరజ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాల కారణంగా నీటి నిల్వలు ఏర్పడకుండా డ్రైనేజ్ లైన్లలో ఉన్న పూడికను పూర్తిగా తొలగించాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా డ్రైనేజ్ పనులను వేగంగా పూర్తి చేయాలి అని తెలిపారు. ఎక్కడైనా పనులు నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. పారిశుద్ధ్యం పనుల విషయంలో ఎలాంటి రాజీ ఉండదు అని వారు స్పష్టం చేశారు. మేయర్‌తో పాటు స్థానిక కార్పొరేటర్ పాకాల పాటి విజయనిర్మల శేషగిరి, 45వ డివిజన్ కార్పొరేటర్ బుడిగం శ్రీనివాస్,సహాయ కమిషనర్ అనిల్ కుమార్, శానిటేషన్ సూపర్వైజర్ సాంబయ్య, ఎన్విరాన్మెంట్ ఏఈ శ్రీనివాస్, ఎస్సై మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## న్యూసెన్స్ చేస్తే సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు



**చోరీ కేసులు చేధించేందుకు ప్రతేక పోలీస్ బృందాలు**

**గంజాయి సరఫరా, వినియోగన్ని సమూలంగా నియంత్రించేందుకు పటిష్టమైన చర్యలు**

**రెండు నెలల్లో 114 గంజాయి బ్యాచ్ అరెస్టు, పలు కేసుల్లో 11 లక్షల విలువ చేసే గంజాయి స్వాధీనం**

**ఖమ్మం నగర టౌన్ ఏసీపీ రమణమూర్తి**

ఖమ్మం, నేటి శుభోదయ ::: బహిరంగ మద్యపానం, రాష్ డ్రైవింగ్, రాత్రి సమయాల్లోసమయానికి మించిషాపులుతెరవడం, పని లేకున్నా రోడ్లపై రావడం, పుట్టినరోజు వేడుకలు రోడ్డుపై వాహనాలు అడ్డం పెట్టి పబ్లిక్ న్యూసెన్స్ చేస్తే సిటీ పోలీసు యాక్టు కింద కేసులు నమోదు చేస్తామని టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు. చోరీ కేసులను చేదించేందుకు మూడు పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు వేగవంతం చేసినట్లు టౌన్ ఏసీపీరమణమూర్తి తెలిపారు. చోరీ సంఘటనా స్థలంలో లభించిన ఆధారాల మేరకు త్వరితగతిన కేసు ఛేదించేందుకు అన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేసినట్లు తెలిపారు.త్వరలోనే నిందితులను పట్టుకుంటామని పేర్కొన్నారు. నగరంలోని పలు ప్రాంతాలలో రికార్డు అయిన సిసి కెమెరాల పుటేజ్ ఆధారంగా అనుమానిత వ్యక్తుల వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. గంజాయి సరఫరా, వినియోగన్ని సమూలంగా నియంత్రించేందుకు నగరంతో పాటు శివారులో ప్రాంతాలలో డివిజన్ పోలీసుతో పాటు టాస్క్ ఫోర్స్, సిసిఎస్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు కొనసాగుతున్నాయని, ఈ ప్రయత్నాలలో భాగంగా ఈ ఏడాది జులై, ఆగస్టు నెలలోనే ఖమ్మం డివిజన్ లో 38 కేసులు నమోదు చేసి 167 మంది గంజాయి బ్యాచ్ లను గుర్తించి, 114 మందిని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. వారి నుండి 11 లక్షల విలువ చేసే గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.

## ఇంటర్మీడియట్ కమిషనర్ కృతికా శుక్లా ని కలిసి వినతి పత్రం అందించిన రాష్ట్ర విద్యార్థి యువసేన నాయకులు




నేటి శుభోదయ 19 ఆగస్టు పల్నాడు జిల్లా వినుకొండ : వినుకొండ :- రాష్ట్రంలో అనుమతులు లేకుండా కొన్ని కాలేజీలు నడుస్తున్నాయని మరి ముఖ్యంగా గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాలోఈ కాలేజీలు విద్యా మండలి నుండి సరైన గుర్తింపు లేకుండా విద్యార్థులను చేర్చుకొని, పరీక్షల సమయానికి మాత్రమే అనుమతులు పొందుతున్నారని అంతేకాకుండా విద్యార్థుల నుండి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేసి, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు, ల్యాబ్‌లు, లైబ్రరీ, బోధన సిబ్బంది వంటి వాటిని సరైన విధంగా కల్పించడం లేదని రాష్ట్ర విద్యార్థి యువసేన సంఘ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు నాణ్యమైన విద్యను పొందలేక, మానసిక ఒత్తిడికి గురవుతున్నారన్నారు. అందువలన ఇలాంటి అనధికారికంగా నడుస్తున్న కాలేజీలపై తగిన చర్యలు తీసుకొని విద్యార్థుల హక్కులు వారి భవిష్యత్తు రక్షించవలసిందిగా అలాగే రికగ్నజేషన్ ఫీజ్ 200 ఉన్నదానిని ఇపుడు 25 రూపాయలు అదనంగా కలిపి కట్టమనడం ద్వారా విద్యార్థులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్ కూడా ఇబ్బంది పడుతున్నారు. కనుక ఈ ఒక్క సంవత్సరం పాత ఫీజ్ విధానాన్ని ఉంచి విద్యార్థులకు మేలు చేయవలసిందిగా, అలాగే అనుమతులు లేకుండా, సరైన వసతులు కల్పించకుండా విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్న ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలని ఇంటర్మీడియట్ కమిషనర్ కృతిక శుక్ల ను కలిసి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యార్థి యువసేన అధ్యక్షులు సంపెంగుల రవికుమార్, కార్యదర్శి వెలిగండ్ల కోటేశ్వరరావు లు పాల్గొన్నారు.

## కవి కమలారామ్ కి "తెలుగు తేజం అవార్డు" కు ఆహ్వానం..



నేటి శుభోదయ 19 ఆగస్టు పల్నాడు జిల్లా వినుకొండ : అంతర్జాతీయ సంస్థ శ్రీ శ్రీ కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్ మరియు జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి ఈశ్వరి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకమైన ' తెలుగుతేజం' పురస్కారానికి వినుకొండ జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు, జాషువా సమాఖ్య గౌరవ అధ్యక్షులు మరియు రచయిత జీ కమలారామ్ ని ఎంపిక చేసి ఆహ్వానం పంపామని ప్రతాప్ తెలిపారు. ఆగస్టు 31వ తేదీన నరసరావుపేటలో నిర్వహించే తెలుగు భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి ఉత్సవాల సందర్భంగా తెలుగు భాష సంబరాలు కార్యక్రమంలో ఈ అవార్డును అందిస్తామని శ్రీమతి ఈశ్వరి తెలిపారు. ఎన్నో ఏళ్లుగా సాహితీ రంగంలో మరియు కళా రంగంలో సేవలు చేస్తున్న రచయితలకు ఈ అవార్డును ప్రకటిస్తున్నామని శ్రీశ్రీ కళా వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి టి పార్థసారథి తెలిపారు. ఇప్పటికే కవిరత్న, కళారత్న, సాహితి రత్న, నంది అవార్డులు పొందిన కమలారామ్" తెలుగు తేజం" అవార్డుకు ఎంపిక చేసినందుకు శ్రీశ్రీ కళావేదిక వారికి ధన్యవాదాలు తెలిపారు.తెలుగు తేజం అవార్డుకు ఎన్నికైన కమలారామ్ ని మిత్రులు, కవులు, జన విజ్ఞాన వేదిక నాయకులు, పుర ప్రముఖులు, జాషువా సమాఖ్య సభ్యులు అభినందనలు తెలిపారు.




## కిసాన్ మేళాకు ట్రాక్టర్లతో భారీగా తరలివచ్చిన రైతులు..





నేటి శుభోదయ 19 ఆగస్టు పల్నాడు జిల్లా వినుకొండ : వినుకొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన మెగా కిసాన్ మేళకు నియోజకవర్గంలోని గ్రామాల నుండి రైతులు ట్రాక్టర్లతో భారీగా తరలివచ్చారు. నరసరావుపేట రోడ్డు నుండి ట్రాక్టర్లు ర్యాలీగా మార్కెట్ యార్డ్ వద్దకు తరలి వెళ్లాయి. కిసాన్ మేళ కు వేలాది మంది రైతులు స్వచ్ఛందంగా తరలివచ్చారు. రైతు ట్రాక్టర్ల ప్రదర్శనతో వినుకొండలో పండుగ వాతావరణం నెలకొంది.

## కాళ్ళ చక్రాల కుర్చీలు కట్టేసారు!

**రోగులకు నరకం చూపిస్తున్నారు!!**

**గుంటూరు ప్రభుత్వం ఆసుపత్రి నీర్వాహకం**



నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: సాధారణంగా రోగుల సంక్షేమం కోసం పాటుపడే ప్రభుత్వ ఆసుపత్రి అధికారులను చూసి ఉంటారు... కానీ గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు అందుబాటులో ఉంచాల్సిన కాళ్ళ చక్రాల కుర్చీలను సాక్షత్తు ఆసుపత్రి సూపరిన్ డెంట్ కార్యాలయం దగ్గర పెట్టుకొని రోగులకు నరకం చూపిస్తున్నారు.. అత్యవసర విభాగం వద్దా చికిత్స కోసం వచ్చే రోగులకు అందుబాటులో ఉంచాల్సిన కుర్చీలను అక్కడ పెట్టకుండా ఆసుపత్రి సూపరిండెంట్ కార్యాలయం వద్దా పెట్టుకోవడం త్రివ్ర విమర్శలు ఎదుర్కొన వలసి వస్తుంది.... రోగులకు ఇబ్బంది కలగకుండా చూడలనే ఆలోచన తో ఒక పక్క దాతలు మరో పక్క ప్రభుత్వం త్రివ్రం గా కృషి చేస్తుంటే మరో పక్క అధికారుల ఉదాసీనత వల్ల రోగులకు అందాల్సిన సేవలు అందకుండా పోతున్నాయి.... ఇప్పటికైనా అధికారులు స్పందించి రోగులకు అందాల్సిన సేవలను అందించాలి...




## తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రారంభమైన అగ్రికల్చర్,వెటర్నరీ,ఉద్యాన యూజీ కోర్సుల మొదటి విడత కౌన్సిలింగ్

రాజేంద్ర నగర్,ఆగస్టు19(నేటి శుభోదయ): 2025-26 విద్యా సంవత్సరానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం,పీవీ నరసింహారావు వెటర్నరీ విశ్వవిద్యాలయం,శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయంలోని వివిధ యూజీ కోర్సులలో ప్రవేశాలకు మొదటి దశ కౌన్సిలింగ్ మంగళవారం ప్రారంభమైంది.రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరుగుతున్న ఈ కౌన్సిలింగ్ కు పిజెటిఎయు రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ ముఖ్యఅతిథిగా హాజరై లాంచనంగా ప్రారంభించారు.తెలంగాణ ఈఏపీ సెట్-2025లో 221 ర్యాంకు సాధించిన పిడిశెట్టి వర్షితకు రాజేంద్రనగర్ లోని వెటర్నరీ కళాశాలలో డివిఎస్ సిలో ప్రవేశం కల్పిస్తూ వెటర్నరీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ శరత్ చంద్రతో కలిసి ఆయన ధ్రువపత్రాన్ని అందజేశారు.262వ ర్యాంకు పొందిన రిగ్వేద్ రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో ప్రవేశం పొందాడు.అలాగే 273 ర్యాంకర్ సత్యనారాయణ రెడ్డి,276 ర్యాంకర్ మధుమిత,316 ర్యాంకర్ మధుమిత,362 ర్యాంకు పొందిన హరిచందన వరుసగా రాజేంద్రనగర్ లోని వెటర్నరీ కళాశాల,రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలల్లో ప్రవేశం పొందారు.ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ..తాము ఈ మూడు విశ్వవిద్యాలయాల్లోని కోర్సుల్లో చివరి సీటు నిండే వరకు కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు. వ్యవసాయ అనుబంధ కోర్సులలో ఎంత కష్టపడి చదివితే అంత ఫలితం ఉంటుందని చెప్పారు.గుర్తింపు ఉన్న విశ్వవిద్యాలయాలు, కళాశాలలోనే చేరి మీ డిగ్రీలకు విలువను జోడించుకోవాలని ఆయన సూచించారు.తెలంగాణలో కేవలం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి మాత్రమే ఐసిఏఆర్ గుర్తింపు ఉందని తెలిపారు.ఈ సమావేశంలో వ్యవసాయ,ఉద్యాన,వెటర్నరీ విశ్వవిద్యాలయాల అధికారులు డాక్టర్ ఈశ్వరి,డాక్టర్ ఝాన్సీరాణి, డాక్టర్ రమణారావు,డాక్టర్ శ్రీనివాసన్,డాక్టర్ శరత్ చంద్ర,డాక్టర్ ఉదయ్ కుమార్,డాక్టర్ జయలక్ష్మి తో పాటు వ్యవసాయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ మల్లారెడ్డి పాల్గొన్నారు.వ్యవసాయ,అనుబంధ కోర్సుల కు ఉన్న ఉపాధి,ఉన్నత విద్యా అవకాశాల గురించి వివరించారు.ఈ నెల 23 వరకు మొదటి విడత కౌన్సెలింగ్ కొనసాగుతుంది.



## ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న "మాత శిశు కేంద్రం" పై సీత కన్నే

**అడుగు అడుగున వైద్యులు, స్టాఫ్ నర్సుల నిర్లక్ష్యం**

**కలెక్టర్ ఛైర్మన్ గా ఉన్న పర్యవేక్షణ కరువే**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా కేంద్రం గా ఉన్న మాత శిశు కేంద్రం పరిస్థితి అన్ని వసతులు ఉన్న వైద్యులు, స్టాఫ్ నర్సుల నిర్లక్ష్యం కారణంగా రోగులకు మరింత శాపంగా మారిందని అనడానికి నిదర్శనం క్షేత్ర స్థాయిలో పరిశీలన చేస్తే తెలుస్తోంది అంటున్నారు రోగులు, వారి బంధువులు వేదన అంతా ఇంతా కాదు మరి. ఖమ్మం తోపాటు, ఖమ్మం రూరల్, అర్బన్, ఇతర ప్రాంతాల నుంచి నిత్యం వందలాది మంది రోగులు వివిధ రకాల వైద్యం కోసం వస్తే వారికి వైద్యం అందించడం లో అడుగు, అడుగున ఇబ్బందులు పాలు చేయడం వారికి వెన్నతో పెట్టిన విద్య అని చెప్పక తప్పదు. కనీసం రోగులకు ప్రాథమిక చికిత్స అందించడం లో అనేక లోపాలు ఉన్నాయని రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మాత శిశు కేంద్రం లో పని చేసే సిబ్బంది, వైద్యులపై అనేక ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. వైద్యం చేయక పోగా మీరు ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం అందుబాటులో ఉంటే ఇక్కడకు ఎందుకు వచ్చారని ప్రశ్నించడం కొస మెరుపు. మాతా శిశు కేంద్రం కు వచ్చిన రోగులను రోజు మొత్తంలో ఒక్క సారి మాత్రమే చూడటం తో రోగులు తీవ్ర అస్వస్థతకు గురి అవుతున్న రోగుల పట్ల ఆసక్తి చూపక నిర్లక్ష్యం గా సమాధానం చెప్పి రోగుల ఓపికకు పరీక్ష పెట్టడం ఏమిటి అని ప్రశ్నిస్తున్నారు. ఇంతా జరుగుతున్నా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఛైర్మన్ గా వ్యవహరిస్తున్న మాత శిశు కేంద్రం లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది లో ఎలాంటి పురోగతి లేకపోవడం శోచనీయం. ఇటీవల మాత శిశు కేంద్రం లో పని చేసే సిబ్బంది, వైద్యులు రోగుల తల్లిదండ్రులతో దురుసుగా ప్రవర్తించిన వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రోజుకు ఒక్క సారి విజిట్ చేయడమే కాకుండా చిన్న పిల్లల విషయంలో దారుణం గా వ్యవహరిస్తున్న తీరు పట్ల రోగులు, వారి బంధువులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మాత శిశు కేంద్రం లో సంపూర్ణంగా వైద్యం అందని ద్రాక్ష లా ఉంది అని రోగుల బంధువులు లబోదిబో మంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సౌకర్యాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి అని చెప్పడం కొసమెరుపు. మాత శిశు కేంద్రం లో పని చేసే సిబ్బంది పై జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణ లేకపోవడం శోచనీయం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఖమ్మం మాత శిశు కేంద్రం లో సరైన వైద్యం అందకపోవడం పట్ల పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం రోగుల వద్ద కూర్చోవడానికి కుర్చీలు సైతం లేకపోవడం దారుణం అని చెప్పక తప్పదు. కనీసం ఫ్యాన్లు తిరిగి పోవడం, పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉంది మరి. పాత హాస్పిటల్ కూడా ఇదే పరిస్థితి నెలకొంది అని రోగుల బంధువులు ఆరోపించారు. మరోవైపు మరుగుదొడ్లు పరిస్థితి దారుణం గా ఉన్నాయి. వాటిని శుభ్రం చేసే పరిస్థితి లేదు అని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాతా శిశు కేంద్రం తో పాటు పాత హాస్పిటల్ లో చెత్త చెదారం పేరుకు పోయి దుర్వాసన వస్తుంది అని రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం పది గంటలకు రాసిన రక్త పరీక్షలు సాయంత్రం సమయంలో బ్లడ్ శాంపిల్స్ తీసుకుంటే రిపోర్ట్ ఇచ్చేదెప్పుడు అని రోగులు ప్రశ్నిస్తున్నారు. నిర్లక్ష్యపు నీడలో వైద్య సేవలు ఉన్నాయి అనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. చిన్న పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వైద్యులు, సిబ్బంది పై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మీనా మీసాలు లెక్కిస్తున్నారు. జర్వం వచ్చిన పిల్లలను మాత శిశు కేంద్రం కు వస్తే వచ్చిన తల్లులకు జర్వాల బారిన పడిన సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు, జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


























## సంపత్ కు ఉత్తమ ఫోటోగ్రఫీ అవార్డు అందజేసిన మంత్రి పొంగులేటి

హైదరాబాద్,ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉత్తమ ఫోటోగ్రాఫర్ గా ఖమ్మానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ చావా సంపత్ కుమార్ కు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ప్రతిభా పురస్కారం అందజేశారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఫోటోగ్రఫీ పోటీలు ఇటీవల నిర్వహించారు. ఈ ఛాయాచిత్ర పోటీల్లో రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన వేలాది మంది ఫోటోగ్రాఫర్లు పోటీలో పాల్గొనగా ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ చావా సంపత్ కుమార్ కు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఫోటోగ్రాఫర్ అవార్డు దక్కింది. ఇందిరమ్మ ఇళ్ళు, రాజీవ్ యువ వికాసం విభాగాల్లో సంపత్ కు ఈ పురస్కారం దక్కింది. ఈ సందర్భంగా హైదరాబాద్ గ్రీన్ పార్క్ హెూటల్ లో ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ అవార్డును సంపత్ కు బహుకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ లో సంపత్ తీసిన పలు చిత్రాలను సైతం మంత్రి పొంగులేటి పరిశీలించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు, రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర సమాచార శాఖ కమీషనర్ చక్కా ప్రియాంక పాల్గొన్నారు.



















## ఢిల్లీ జంతర్ మంతర్ లో నిరసనలకు హాజరై మద్దతు తెలిపిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి




న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: గ్రామీణ బ్యాంకులను ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని, ప్రైవేటీకరణ ఆపేయాలని అఖిల భారత ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ లో కొనసాగిన నిరసన కార్యక్రమానికి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మంగళవారం హాజరై మద్దతు ప్రకటించారు. అండగా ఉంటామన్నారు. రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో ఈడబ్ల్యూఎస్ కమిషన్, కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ తో కొనసాగుతున్న 36 గంటల నిరసన దీక్షకు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి హాజరై సంఘీభావం ప్రకటించారు. కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అభయమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో పలువురు కాంగ్రెస్ ఎంపీలు పాల్గొన్నారు.




## ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి

**గిరిజన చట్టాలను రక్షించాలి**

**గిరిజన చైతన్య వేదిక అద్యక్షులు కిషన్ నాయక్**



మహాబూబాబాద్, నేటి శుభోదయ ఆగష్టు19: ఆపరేషన్ కగార్ నిలిపి వేయాలని,ఆదివాసీ చట్టాలను రక్షించాలని కోరుతూ,ఈనెల ఇరవై నాలుగున అంబేద్కర్ భవన్ వరంగల్ లో జరిగే, బారీ బహిరంగ సభను, రాలీ విజయవంతం చేయాలని, గిరిజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు,ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక రాష్ట్ర కో కన్వీనర్ గుగులోత్ కిషన్ నాయక్ పిలుపునిచ్చారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు బహిరంగసభ పోస్టర్ ను, వివిద వామపక్ష ప్రజాపార్టీలు ప్రజాసంఘాలతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అడవిలో,ప్రశాంతమైన వాతావరణంలో జీవిస్తూ,పర్యావరణాన్ని కాపాడుతూ,బ్రతుకుతున్న,గిరిజనులపై,కేంద్రప్రభుత్వం సాయుధ బలగాలతో చేస్తున్న దాడులను, నిలిపివేయాలని,ఆదివాసుల హక్కులను,చట్టాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో,వివిధ వామపక్ష ప్రజాసంఘాల నాయకులు చినచంద్రన్న హలావత్ లింగన్న సామపాపయ్య కొత్తపల్లిరవి హరినాయక్ షేక్ జాని మైసశ్రీనివాస్ ఉప్పలయ్య గణేష్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను అవమానించిన మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ ను బేషత్ గా వెంటనే సస్పెండ్ చేయాలి

**ప్రజల హాగ్రహానికి గురి చేస్తే వాళ్ళ పోరాటాన్ని చవిచూడాల్సి వస్తుంది.**

**అసైన్డ్ భూమి సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శ్రీనివాస్**



చేవేళ్ల నేటి శుభోదయ ప్రతి నిధి ఆగస్టు 19 : మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని చిలుకూరు వార్డులో జాతీయ జెండాను 12 గంటకు ఎగురవేయడాన్ని అసైన్డ్ భూమి సమితి తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది.దీనికి కారణమైన మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ కాజా మోహిన్ దిన్ వెంటనే సస్పెండ్ చేయాలని మంగళవారం నాడు నేటి శుభోదయ ప్రతి నిధి తో అసైన్డ్ భూమి సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడుస్తున్న ఎంతోమంది మహనీయుల త్యాగ ఫలితమే అన్నారు ప్రభుత్వ అధికారిగా పని చేస్తూ జాతీయ జెండాను అవమానపరచడం చాలా బాధాకరమైన విషయమని ఇలాంటి వ్యక్తులను వెంటనే నిధుల నుండి బహిష్కరించాలని మున్సిపల్ డైరెక్టర్, జిల్లా కలెక్టర్ ని డిమాండ్ చేశారు భారతదేశంలో పుట్టి ప్రభుత్వ అధికారి అయ్యుండి జాతీయ జెండాను అవమానపరుస్తూ 12 గంటలకు జాతీయ జెండాను ఎగరవేయడం మున్సిపల్ కమిషనర్ జాతీయ జెండాను అవమానించడమే అన్ని అన్నారు జాతీయ జెండాను ఆఫ్టాల్ జెండా అని ఎలా సంబోధిస్తారు ఈ దేశంలో పుట్టి ప్రజల పన్నులతో జీతాలు తీసుకుంటున్న కమిషనర్ అహంకార ధోరణికి ఇది నిదర్శనం అని అన్నారు. స్వతంత్ర దినోత్సవం నాడు జరిగిన ఘటనపై మున్సిపల్ ఉన్నతాధికారులు,జిల్లా కలెక్టర్ విచారణ జరిపి మున్సిపల్ కమిషనర్ సస్పెండ్ చేయాలని హెచ్చరించారు. కమిషనర్ పై చర్యలు తీసుకోకపోతే మున్సిపల్ ఉన్నతాధికారులకు, మున్సిపల్ శాఖ మంత్రి కి ఫిర్యాదు చేస్తామని అన్నారు

## ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ సురేష్ రెడ్డి,ఎమ్మెల్సీ శ్రవణ్ కుమార్, నాయకులు ప్రవీణ్ కుమార్, సుమన్ లతో కలిసి కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తో భేటీ



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: తెలంగాణలో నెలకొన్న ఎరువుల కొరత గురించి కేంద్ర ప్రభుత్వ ప్రభుత్వం దృష్టికి తెచ్చి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నామని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. వానలు విస్తారంగా పడి వరి నాట్లు వేస్తున్న ఈ కీలకమైన సమయాన రాష్ట్రంలో ఎరువుల కొరత కారణంగా రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులను సంబంధిత శాఖల మంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్ జే.పీ.నడ్డాలను కలిసి వివరిస్తామన్నారు.ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో మంగళవారం ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి,ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్,ఐపీఎస్ మాజీ అధికారి, బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్,మాజీ ఎంపీ డాక్టర్ బాల్క సుమన్ లతో కలిసి విలేకరులతో మాట్లాడారు.అంతకుముందు వారు కేంద్ర సిబ్బంది పాలనా వ్యవహారాలు, శిక్షణా శాఖ (డీవోపీటీ) మంత్రి జితేంద్ర సింగ్ తో పార్లమెంటులోని ఆయన ఛాంబరులో భేటీ అయ్యారు.ఈ సందర్భంగా వారు తెలంగాణలోని ఐఏఎస్,ఐపీఎస్ అధికారులు కొందరు కాంగ్రెస్ ప్రభుత్వ తొత్తులుగా వ్యవహరిస్తూ ప్రధాన ప్రతిపక్షంపై అనవసరమైన వ్యాఖ్యలు చేస్తుండడాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు. ఆధారాలతో సహా నిరూపిస్తూ వినతిపత్రమిచ్చారు.ఆ తర్వాత ఎంపీ రవిచంద్ర విలేకరులతో మాట్లాడుతూ తమ నాయకులు కేసీఆర్ పదేళ్ల పాలనలో ఎరువుల కొరత ఏనాడు కూడా చోటుచేసుకోలేదని,సీజనుకు ముందే సమృద్ధిగా అందుబాటులో ఉంచేవారని వివరించారు.అందుకు భిన్నంగా ఇప్పుడు రైతులు గంటల తరబడి క్యూలైనులో నిలబడి కండ్లు కాచేలా ఎదురుచూసినా కూడా దొరకడం లేదని ఎంపీ వద్దిరాజు ఆవేదన చెందారు.ఈ విధమైన రైతుల దుర్భర పరిస్థితుల్ని పార్లమెంట్ దృష్టికి తీసుకువద్దామంటే సమావేశాలు సజావుగా జరగడంలేదన్నారు.ఈ విషయంలో వ్యవసాయ మంత్రి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్,ఎరువుల,రసాయనాల శాఖల మంత్రి జే.పీ.నడ్డాలను తమ పార్టీ ఎంపీలు కలిసి సమస్య తీవ్రతను వివరిస్తామన్నారు.అఖిల భారత సర్వీసులకు చెందిన ఐఏఎస్,ఐపీఎస్ అధికారులు నియమ నిబంధనల ప్రకారం కాకుండా కాంగ్రెస్ కార్యకర్తల మాదిరిగా వ్యవహరిస్తూ ప్రధాన ప్రతిపక్షానికి చెందిన నాయకులపై అనవసరమైన విమర్శలు చేయడం, అక్రమ కేసులు బనాయించడం తీవ్ర అభ్యంతరకరమన్నారు.

## గణేష్ నిమజ్జనం కు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలి



రాజేంద్రనగర్,ఆగస్టు19(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ నియోజకవర్గం లో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరిపేందుకు ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే



ప్రకాష్ గౌడ్ అన్నారు.రాబోయే వినాయక చవితి పండుగ,నిమజ్జనం ఏర్పాట్లపై రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మంగళవారం జిహెచ్ఎంసి,పోలీసు, విద్యుత్తు అధికారులతో కలిసి రాజేంద్రనగర్ లోని పత్తికుంట చెరువును సందర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నిమజ్జనం రోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పోలీసు సిబ్బందికి సూచించారు.విగ్రహాలనిమజ్జన సమయం లో ఎక్కడ కూడా చెట్ల కొమ్మలు అడ్డు రాకుండా తొలగించాలని,వేలాడుతున్న విద్యుత్‌వైర్లనుగుర్తించి సరి చేయాలన్నారు .రోడ్లపైఉన్న గుంతలను పూడ్చివేయాలని జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు. గణేష్ఉత్సవాలుప్రశాంత వాతావరణంలో



జరిగేలా అన్ని వర్గాల ప్రజలు సహకరించాలన్నారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని,భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు.పత్తి కుంటను సందర్శించిన వారిలో రాజేంద్రనగర్ అదనపు డిసిపి శ్రీనివాస్,ఎసిపిలు టి.శ్రీనివాస్,బాలాజీ,సీఐలు క్యాస్ట్రో,రాజు,దక్షిణ మండలం జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి,గణేష్ నవరాత్రి ఉత్సవాల కన్వీనర్ వై.శ్రీధర్,నాయకులు పలుకు చెరువు మహేష్,బొక్క ప్రభాకర్ రెడ్డి సాబాద విజయ్ కుమార్,ధనుంజయ,ప్రేమ్ గౌడ్,బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ 2025-26 సీజన్ కు పంట ఉత్పత్తులపై కనీస మద్దతు ధర పెంపు

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**నిర్దేశించిన మద్దతు ధరకు రైతులు పంటను విక్రయించాలి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: భారత ప్రభుత్వం ఖరీఫ్ 2025-26 సీజన్ కు పంట ఉత్పత్తులపై కనీస మద్దతు ధర పెంచడం జరిగిందని, నిర్దేశించిన మద్దతు ధరకు రైతులు తమ పంటను విక్రయించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్వింటాకు వరి కామన్ గ్రేడ్ రూ. 2369, గ్రేడ్ ఏ రూ. 2389, జొన్నలు హైబ్రిడ్ రూ. 3699, మాల్దండి రూ. 3749, సజ్జలు రూ. 2775, రాగులు రూ. 4886, మొక్కజొన్న రూ. 2400, కందులు రూ. 8000, పెసర్లు రూ. 8768, మినుములు రూ. 7800, పల్లికాయ రూ. 7263, పొద్దు తిరుగుడు గింజలు రూ. 7721, సోయాబీన్ ఎల్లో రూ. 5328, నువ్వులు రూ. 9846, నైజర్ సీడ్ రూ. 9537, పత్తి పొడగాటి మధ్య రకం (29.5-30.5) రూ. 8110, మధ్య రకం (24.5- 25.5) రూ. 7710 రూపాయలు మద్దతు ధరగా నిర్ణయించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. మద్దతు ధర అంశాన్ని రైతులు గమనించి తమ పంట ఉత్పత్తులను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని కనీస మద్దతు ధర పొందాలని, అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు ను పరిశీలించిన కలెక్టర్

**ప్రస్తుత నీటి నిల్వ, ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో తదితర అంశాల పై ఆరా తీశారు**

**నీటి నిర్వహణ పకడ్బందీగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ**



మంథని /అంతర్గాం/ పెద్దపల్లి, ఆగస్టు -19 (నేటిశుభోదయ) : ఎల్లంపల్లి రిజర్వాయర్ లో నీటి నిర్వహణ పకడ్బందీగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ అంతర్గాం లోని ఎల్లంపల్లి రిజర్వాయర్ ను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎల్లంపల్లి రిజర్వాయర్ లో ఉన్న నీటి నిల్వ ఎంత ఉంది? ఇన్ ఫ్లో ఎంత ఉంది? ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం ఎంత? వంటి వివరాలను నీటిపారుదల శాఖ అధికారుల నుంచి ఆరా తీశారు. ప్రస్తుతం 35 గేట్ల ద్వారా ఎల్లంపల్లి నుంచి దిగువకు వరద విడుదల చేస్తున్నామని అధికారులు తెలిపారు. ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్టు నుంచి భారీ ఎత్తున వరద వస్తున్నందున ఎల్లంపల్లి దిగువకు నీరు విడుదల చేస్తున్నామని, ప్రాజెక్టు దిగువన గోదావరి నది పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పశువుల కాపర్లు, గొర్రెల కాపర్లు,



చేపలు పట్టేవారు రైతులు సామాన్య ప్రజలు నది దాటే ప్రయత్నం చేయవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టులో నీటి నిల్వ పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఎగువ నుంచి వస్తున్న వరద ఆధారంగా ఎప్పటికప్పుడు దిగువకు నీరు విడుదల చేయాలని కలెక్టర్ సూచించారు. డ్యాం గేట్లను పరిశీలించి వాటి నిర్వహణను పర్యవేక్షించారు. నీటి విడుదల అంశాలు రెగ్యులర్ గా ప్రెస్ కు విడుదల చేయాలని కలెక్టర్ ప్రాజెక్ట్ అధికారులకు సూచించారు.భారీ వర్షాల నేపథ్యంలో నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ పోలీస్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి రామగుండం మండలం లోని ముంపు ప్రాంతం మల్కాపూర్ గ్రామంలో పర్యటించి లోతట్టు ప్రాంతాలలో నీరు ఒకే చోట నిల్వకుండా చర్యలు తీసుకోవాలని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సీఈ సుధాకర్ రెడ్డి, ఎస్.ఈ. సత్యనారాయణ, డీఈ బుచ్చి బాబు, శరత్ బాబు,తహసిల్దార్ ఈశ్వర్, ఈ ఈ రామన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా అధికంగా వాడటం ప్రమాదకరం

**యూరియా బస్తాలు నిల్వ ఉండటం వల్ల నత్రజని పోషకం ఆవిరైపోతుంది**

**జిల్లా వ్యవసాయ అధికారి బి. శ్రీనివాస్**




మంథని /పెద్దపల్లి, ఆగస్టు -19 (నేటిశుభోదయ): యూరియా అధికంగా వాడటం ప్రమాదకరమని, యూరియా నిల్వ ఉంచరాదని, ప్రస్తుత అవసరం మేరకు మాత్రమే రైతులకు కొనుగోలు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి బి. శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. యూరియా బస్తాలను ముందస్తుగా కొనుగోలు చేసి ఇళ్లలో నిల్వ చేసుకుంటే ఎరువు గాలిలో కలసిపోయే స్వభావం వలన దానిలో గల నత్రజని పోషకం అవిరైపోతుందని అట్టి బస్తాలను వాడినప్పుడు మొక్కకు నత్రజని పోషకం సరిగా అందక దిగుబడులు బాగా తగ్గిపోతాయని అన్నారు. 45 కిలోల యూరియా బస్తాలో 20 కిలోల నత్రజని. పోషకం ఉంటుందని, బస్తాలు ముందస్తుగా కొన్ని నిల్వ చేసుకుంటే ఈ 20 కిలోలు నత్రజని పోషకం ఆవిరి అయిపోతాయని అన్నారు. యూరియా బస్తాలు ఇండ్లలో నిల్వ చేసుకుంటే గాల్లో కలిసి పోతున్నప్పుడు, ఘాటైన ప్రమాదకరమైన విషవాయువు విడుదలవుతుందని, దీని వలన ముక్కు మంట, జలుబు, దగ్గు, గొంతు నొప్పి ఇతర శ్వాసకోశ వ్యాధులు వస్తాయని అన్నారు. ప్రస్తుత డోసు ఎంత అవసరం ఉందో అంత మేరకే యూరియా కొనుగోలు చేసి వాడుకోవాలని, ముందస్తుగా కొని నిల్వ చేసుకొని డబ్బులు వృధా, మీ ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని అన్నారు. యూరియాను ఒకేసారి పెద్ద మొత్తంలో అంటే ఎకరానికి ఒక బస్తా చొప్పున ఒకేసారి వేస్తే, మొక్క విపరీతంగా ముదిరాకు పచ్చలోకి వచ్చి, చీడ పీడలను ఆకర్షిస్తుందని, పంట కాలం, సాగు ఖర్చు పెరిగిపోతుందని, పూత ఖాతా, పంట దిగుబడి తగ్గిపోతుందని అన్నారు. వరి పొలంలో యూరియా వేసినప్పుడల్లా 15 లేదా 20 కిలోల యూరియాను పొడి ఇసుకలో కలిపి పంటకు సమంగా వేసుకోవాలి. అట్లా 15 రోజులకు ఓసారి చెప్పున 4 దఫాలు వేసుకోవాలని, చివరి దశలో యూరియా తో పాటు ఒక 20 కిలోల పొటాష్ కలిపి వేసుకుంటే సరిపోతుందని అన్నారు. యూరియా పంటకు ఎంత మంచి చేస్తుందో అధికంగా వాడితే అంతకంటే ప్రమాదకర మైందని రైతులు తెలుసు కోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ప్రకటనలో పేర్కొన్నారు.

## యాంటీ ర్యాగింగ్ వారోత్సవాల్లో భాగంగా రాజేంద్రనగర్ లోని వ్యవసాయ కళాశాలలో ర్యాగింగ్ పై అవగాహన




రాజేంద్ర నగర్,ఆగస్టు19(నేటి శుభోదయ):యాంటీ ర్యాగింగ్ వారోత్సవాల్లో భాగంగా రాజేంద్రనగర్ లోని వ్యవసాయ కళాశాలలో ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ కు చెందిన సబ్ ఇన్స్పెక్టర్లు కిషోర్,రాజకుమార్,భాను ప్రకాష్ హాజరై ర్యాగింగ్ పాల్పడటం వల్ల విద్యార్థులపై తీసుకునే చర్యలు,వాటి నివారణ కోసం ఉన్న చట్టాలు,వాటికి విధించే శిక్షలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ర్యాగింగ్ కు పాల్పడితే జరిగే పరిణామాలపై వారికి వివరించడం జరిగింది.కళాశాల అసోసియేన్ డాక్టర్ జి గోవర్ధన్ మాట్లాడుతూ..రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో ర్యాగింగ్ అన్న పదం వినపడకూడదని విద్యార్థులకు సూచించారు.




జూనియర్ విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలగాలని చెప్పారు.ఈ అవగాహన కార్యక్రమానికి కళాశాలలోని వివిధ విభాగాధిపతులు,బోధన,బోధనేతర సిబ్బంది,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు,ఓఐఎస్ఏ తదితరులు హాజరయ్యారు.ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పోస్టర్ మేకింగ్,స్లొగన్స్ రైటింగ్,ఎస్సే రైటింగ్ వంటి అంశాలలో పోటీలు నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు అందజేశారు.

## వరద చుట్టేచిన గ్రామాల్లో ఉచిత బియ్యం!...

**సర్పంచ్ పిట్టా రామారావు!...**



వి.ఆర్.పురం, ఆగస్టు 19(నేటి శుభోదయ ప్రతినిధి)బారీ వర్షాలు, కనీవినీ ఎరుగని రీతిలో వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. వ్యవసాయ పనులు లేక వ్యవసాయ కూలీలు ఇబ్బందులు పడుతున్నారని, ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. వరద చుట్టేసిన గ్రామాల్లోని చిన్నమట్టపల్లి, గ్రామపంచాయతీలో జి.సి.సి, ఆద్వర్యంలో గుండుగూడెం,చింత రేవుపల్లి, ప్రతిపాక, తుష్టివారిగూడెం ఉచిత బియ్యం పంపిణీ చేశారు.ఈ పంపిణీ కార్యక్రమంలో, హాజరైన సర్పంచ్ పిట్టా రామారావు, పీసా ఉపాధ్యక్షుడు కోటం జయరాజు, ఉయిక రవి, కోట్ల బాలరాజు, కోట్ల సత్యనారాయణ, వి.ఆర్.వో వినోద్, వి.ఆర్.ఏ, ప్రసాద్, విద్య కమిటీ చైర్మన్ కోట్ల సత్యనారాయణ, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వీధికుక్కలు దాడిలో గొర్రెలు మృతి





వి.ఆర్.పురం, ఆగస్టు 19(నేటి శుభోదయ ప్రతినిధి)మండలంలోని రేఖపల్లి పంచాయతీ పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో వీధికుక్కలు రెచ్చిపోయి గొర్రెలపై దాడిచేసి వీరంగం సృష్టించాయి. ఇటీవల వీధికుక్కలు దాడిచేసి గొర్రెలను చంపేశాయి.ఈ ఘటనలో బాధితుడు కంపసాటి లక్ష్మణ్ రావు, అనేరైతు తీవ్రంగా నష్టపోయాడు. గత కొన్ని రోజులుగా ఇదే తరహాలో పశువులపై వీధికుక్కలు దాడులు కొనసాగిస్తున్నట్టు గొర్రెల కాపరులు చెబుతున్నారు. గొర్రెల కాపరులు స్థానిక గ్రామపంచాయతీ అధికారులను, గ్రామ పెద్దలను సంప్రదించి వీధికుక్కలను నియంత్రించడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. వీధికుక్కల ఉనికి వల్ల గ్రామ ప్రజలు, ముఖ్యంగా రైతులు, గొర్రెల కాపరులు భయాందోళనకు గురవుతున్నారని, తమ జీవనాధారమైన పశువులను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ, పంచాయతీ అధికారులు స్పందించి వీధికుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటారనే నమ్మకంతో రైతులు ఎదురుచూస్తున్నారు. ఏది ఏమైనా గొర్రెలకు రక్షణ ఇవ్వాలని, రైతులను ఆదుకునేందుకు వీధి కుక్కలను కట్టడి చర్యలు చేపట్టాలని గొర్రెల రైతులు కోరుతున్నారు.

## ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసిన వ్యవసాయ అధికారులు





యాడికి ఆగస్టు 19 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ) మండలంలో పలు ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుత్తి డివిజన్ సహాయ సంచాలకులైన వెంకటరాముడు , యాడికి మండల తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి , మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టడం జరిగింది. శ్రీ వెంకట్ ఫర్టిలైజర్స్ దుకాణంలో ఎరువులను తనిఖీ చేసి అనుమతులు లేని ఎరువైన ఏషియన్ బయోటెక్ కంపెనీ నవారా ఎరువును సీజ్ చేయడం జరిగినది. దీని విలువ దాదాపు ఒక లక్ష 69 వేల రూపాయలు. డీలర్లు ఎవరైనా కృత్రిమ యూరియా కొరతను సృష్టిస్తే అట్టి డీలర్ల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని యూరియా రేటును ఎమ్మార్పీ కంటే అధిక ధరకు విక్రయిస్తే లైసెన్సులను రద్దు చేస్తామని తెలియజేశారు. తరువాత రాయలచెరువులోని న్యూ లక్ష్మీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ మరియు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఫర్టిలైజర్ దుకాణాలలో తనిఖీలు చేపట్టి రికార్డులను పరిశీలించడం జరిగినది. మండలంలో డీలర్ల దగ్గర కావలసినంత యూరియా ఉన్నదని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలియజేశారు. కృత్రిమ కొరత సృష్టించే డీలర్ల పైన కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా అధికారులు తెలియజేశారు..

## తెలంగాణ ఆశా వర్కర్స్,ఎంప్లాయిస్ కార్మికుల సమస్యలపై మెడికల్ అధికారికి వినతి



రాజేంద్ర నగర్,ఆగస్టు19(నేటి శుభోదయ): గండిపేట్ మండలం తెలంగాణ ఆశా వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ కార్మికుల సమస్యలపై మెడికల్ అధికారికి వారి సమస్యల వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా సిఐటియు గండిపేట మండల నాయకులు చాపల రమేష్ మాట్లాడుతూ..ఆశా వర్కర్లకు జూలై నెల పారితోషికాలు వెంటనే చెల్లించాలని తెలిపారు.ఆగస్టు నెల పారితోషికాలు ఆలస్యం చేయకుండా గతంలో చెల్లించినట్లు సకాలంలో చెల్లించాలని అన్నారు.ఫిక్సిడ్ వేతనం రూ.18,000/-లు,2023 సెప్టెంబర్ అక్టోబర్ నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె చేశారు.సమ్మె సందర్భంగా ఆనాటి ఉన్నతాధికారులు ఆశా యూనియన్ (సిఐటియు)రాష్ట్ర కమిటీతో జరిపిన చర్చలు ఇచ్చిన కొన్ని నిర్దిష్టమైన హామీలను ఇప్పటికే అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాము.గత ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలతో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని,ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు చేశాము,సమస్యల పరిష్కారం కోసం కోరి వద్ద జరిగిన ధర్నాల సందర్భంగా రాష్ట్ర ఉన్నతాధికారులు రూ.50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని,మట్టి ఖర్చులు రూ.50 వేలు ఇస్తామని,రిటైర్మెంట్ బెనిఫిట్స్,సెలవులు ఇస్తామని,టార్గెట్స్ రద్దు చేస్తామని,ప్రమోషన్స్ కల్పిస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు.వెంటనే ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలి లేని పక్షంలో ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతామని వారు విజ్ఞప్తి చేయడం అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ గండిపేట మండల నాయకురాలు శంకరమ్మ,లత,శ్రీదేవి,కవిత,పద్మ,సులోచన,మమత,కార్మికులు వీరితోపాటు గండిపేట మండలం మంచిరేవుల ఎక్స్ రోడ్ - గచ్చిబౌలి రూట్ ఆటో డ్రైవర్స్ యూనియన్ కార్యదర్శి గునుగుర్తి పద్మారావు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## బోయిన్ పేట్ భలవీర హనుమాన్ ఆలయంలో భక్తుల సందడి

### శ్రావణమాసంలో నిత్య పూజలు




మంథని, ఆగష్టు -19 (నేటి శుభోదయ): మంథని మున్సిపల్ పరిధిలోని బోయినపేట శ్రీ భలవీర హనుమాన్ దేవాలయం శ్రావణ మాసంలో భక్తుల సందడి తో పండుగ వాతావరణం నెలకొంది. ఈ ప్రాంతంలో ఎంతో మహిమాన్వితంగా కలిగిన శ్రీ భలవీర హనుమాన్ దేవాలయానికి శ్రావణమాసం నాలుగు శనివారాలు 4 మంగళవారాల్లో ఉదయం 5 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు జాతరలా భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. భలవీర హనుమాన్ ప్రాముఖ్యత ఎంతో ప్రచుర్యం పొందింది. మంథని కి సుమారు కిలోమీటర్ల దూరంలో ఉన్న బోయిన్ పేట గ్రామంలో స్వయంభూగా వెలసిన ఆంజనేయ స్వామి భక్తులపాలిట కొంగుబంగారంగా భక్తులు ఎంత విశ్వాసంతో దర్శించుకుంటారు. అనంతరం శ్రీ కాళికామాతను దర్శించుకుని భక్తులు పునీతులు అవుతారు. శ్రావణ శనివారం రోజున ఈ ఆలయంలో ఎక్కువగా 24 గంటల పాటు భజన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. మంథని ప్రాంతం వాసులే కాకుండా సుదూర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో శ్రీ భలవీర హనుమాన్ ను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు.

## ఏసీబీ చిక్కిన అవినీతి అధికారులు



ఆమనగల్లు,ఆగస్ట్ 19(నేటి శుభోదయ):ఆమనగల్లు తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం నాడు తహసీల్దార్ చింతకింది లలిత పై అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులను నిర్వహించారు.ఓ రైతు తన అమ్మమ్మకు చెందిన భూమిని తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేయడానికి,రికార్డుల్లో ఉన్న తప్పులను సవరించటానికి బాధితుడు తహసీల్దార్ లలిత తరపున సర్వేయర్ కోట రవి ను సంప్రదించగా వారు రూ.50,000/-లు డిమాండ్ చేశారు.ఇదే అదనుగా భావించి తహసీల్దార్ మరో రూ.50 వేలు డిమాండ్ చేశారు.దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు.ఏసీబీ అధికారులు,ఆర్పితో జగదీశ్వర్ రెడ్డి సయుక్తంగా తహసిల్దార్ కార్యాలయానికి చేరుకుని విచారణ చేపట్టారు.ఈ విచారణలో తహసీల్దార్ లలిత మరియు సర్వేయర్ కోట రవి లంచం తీసుకున్నట్లు రుజువు కావడంతో అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఏసీబీ శ్రీధర్ తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు మరే శాఖలో నైనా సామాన్య ప్రజలను లంచం అడిగితే తమను సంప్రదించాలని ఏసీబీ కార్యాలయం టోల్ ఫ్రీ నెంబర్ 1064 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా తెలిపారు.



## సిపిఐ జిల్లా సమితి సభ్యులుగా జూటూరు మహమ్మద్ రఫీ



యాడికి ఆగష్టు 19 అనంతపురం జిల్లా రిపోర్టర్ బందారు బాలక్ష్మన్న ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ) భారత కమ్యూనిస్టు పార్టీ అనంతపురం జిల్లా సమితి సభ్యులుగా జూటూరు మహమ్మద్ రఫీ ఎన్నికయ్యారు. అనంతపురంలో జరిగిన జిల్లా మహాసభల్లో సిపిఐ పార్టీ నాయకత్వం జిల్లా సమితి సభ్యులుగా ఎంపిక చేశారు. జూటూరు మహమ్మద్ రఫీ కుటుంబం గత 35 సంవత్సరాలుగా సిపిఐ పార్టీ లో కొనసాగుతూ ప్రస్తుతం సిపిఐ మండల కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ జిల్లా సమితి సభ్యులుగా నా మీద నమ్మకం ఉంచి నన్ను ఎన్నుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్, జాఫర్ సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణ స్వామి, జిల్లా సహాయ కార్యదర్శులు మల్లికార్జున, రాజారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆశయాలతో తాడిపత్రి నియోజకవర్గంలో సిపిఐ పార్టీ బలోపేతానికి ముందుకు కొనసాగుతానని రఫీ పేర్కొన్నారు..

## ఘనంగా ఫోటోగ్రాఫర్స్ డే



దమ్మపేట ప్రతి నిది నేటి శుభోదయ-: స్థానిక మండల కేంద్రంలో ఫోటో గ్రాఫర్స్ డే సందర్భంగా దమ్మపేట మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నల్లపు ప్రభాకర్ అధ్యక్షతన ఫోటోగ్రాఫీ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకకు దమ్మపేట మండల ఎస్సై సాయి కిశోర్ రెడ్డి మరియు దమ్మపేట ఎస్బిహెచ్ బ్యాంక్ మేనేజర్ సైదులు ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్ రే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు తదనంతరం జెండా ఆవిష్కరణ చేశారు అనంతరం ఫోటోగ్రాఫర్ లు ప్రధాన రహదారి నుండి ర్యాలీ నిర్వహించారు అనంతరం గవర్నమెంట్ హాస్పిటల్లో ఉన్న పేషెంట్లకు ఫ్రూట్స్ అందచేశారు ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట అసోసియేషన్ సభ్యులు మరియు కార్యవర్గం దమ్మపేట అసోసియేషన్ అధ్యక్షులు నల్లపు ప్రభాకర్, నాగేంద్ర. సురేష్, సత్యం శోభన్రావు దానయ్య హరీష్ . సతీష్ కుమారస్వామి చిరంజీవి,వెంకటస్వామి, రావుల రామకృష్ణ,లక్ష్మణ్, నరసింహారావు, రవి, నాగేశ్వరరావు,శ్రీను, సత్యంబాబు, రహీం తదితరులు పాల్గొన్నారు

## మంత్రి అచ్చెన్నాయుడు, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు కామెంట్స్



నేటి శుభోదయ-: వినుకొండలో కిసాన్ మేళా ప్రారంభించిన మంత్రి అచ్చెన్నాయుడు, చీఫ్ విప్ జీవీ కిసాన్ మేళా సందర్భంగా ట్రాక్టర్లతో రైతులు, కూటమి నాయకుల భారీ ప్రదర్శన అంతకుముందు రాష్ట్రంలో అసత్యప్రచారాలకు కేరాఫ్ జగన్, వైకాపా: మంత్రి అచ్చెన్నాయుడు అబద్ధాల మీద పుట్టిన పార్టీ వైకాపా, అబద్ధాల నాయకుడు జగన్ ఇప్పటికీ అదే చేస్తున్నారు: అచ్చెన్న ప్రజలు వైకాపాను 151 నుంచి 11 స్థానాలకు పడేసినా జగన్ బుద్ధి మారడం లేదు: అచ్చెన్న అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా తెలుగుదేశం ప్రజల కోసం పని చేసింది: అచ్చెన్న 2019లో తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ దుర్మార్గపు పాలన చేశాడు: అచ్చెన్న జగన్ ఇకనైనా బుద్ధి మార్చుకోకపోతే త్వరలో ప్రజలే సరైన గుణపాఠం చెబుతారు: అచ్చెన్న చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు రైతులు ఆర్థిక ప్రగతిలో నెంబర్‌వన్‌గా ముందుకు వెళ్లాలన్నదే సీఎం చంద్రబాబు ఆశయం: జీవీ మొసలి కన్నీళ్లు కార్చుతున్న జగన్‌రెడ్డి నిజానికి రాష్ట్ర రైతుల పాలిట ద్రోహి, శత్రువు: జీవీజగన్ దుర్మార్గపు పాలనలో రైతుల ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదేశ్ రెండోస్థానంలో నిలిచింది: జీవీ సొంత పత్రిక, ఛానెల్తో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయడమే జగన్‌కి పరిపాటిగా మారింది: జీవీ ప్రకాశం బ్యారేజ్ వద్ద ఒక్కగేటు మూసివేస్తే బ్యారేజ్ కొట్టుకు పోతుందని దుష్ప్రచారం: జీవీ అమరావతి మునిగి పోయిందంటూ ఫేక్ వీడియోలతో తప్పుడు ప్రచారం చేస్తున్నారు: జీవీ దుష్ప్రచారాలు ఆపకపోతే ప్రజలు వైసీపీ నాయకుల వీపులు విమానం మోత మోగిస్తారు: జీవీ




## ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య.



ఏన్కూర్, నేటి శుభోదయ:: ఏన్కూరు మండల కేంద్రానికి చెందిన సునావత్ ప్రేమకుమార్ (35) అనే యువకుడు మంగళవారం ఉదయం తన ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు కథనం ప్రకారం... వివరాలు ఇలా ఉన్నాయి. జూలూరుపాడులో హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ నిర్వహిస్తూ, ప్రతిరోజు లాగానే రాత్రికి తన సొంత ఇంటికి ఏన్కూరు చేరుకున్నారు. మంగళవారం ఉదయం ఇంట్లో ఉరివేసుకున్న ప్రేమ కుమార్. ఆత్మ హత్యకు పాల్పడ్డాడు అయితే మృతికి గల కారణాలు తెలియ రాలేదు. మృతుడి ప్రేమ్ కుమార్ మృతదేహాన్ని ఏన్కూర్ పోలీసులు పరిశీలించింది. పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం తరలించడం జరిగింది. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏన్కూర్ ఎస్సై రఫీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అప్పుడు ఆనకట్టలు కట్టలేదు ఇప్పుడు నీళ్లు అపుతలేరు

### కన్నీళ్లు తుడిచిన కాళేశ్వరంపై కాంగ్రెస్సోళ్లు విషం చిమ్ముతుండ్రు

### సుందిళ్ల గేట్లు ఎందుకు ఎత్తిండ్లో మంథని ఎమ్మెల్యే జవాబు చెప్పాలే

### లక్షల క్యూసెక్కుల నీళ్లు సముద్రం పాలు చేస్తాండ్లు

### ఈనాడు గోదారమ్మ గోడు కాంగ్రెస్సోళ్లకు కనబడుతలేదా

### సుందిళ్ల బరాజ్‌ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర




మంథని రూరల్, ఆగష్టు-19 (నేటి శుభోదయ): 40ఏండ్లు అధికారంలో ఉన్నప్పుడు గోదావరినదిపై ఆనకట్టలు కట్టలే



ఆలోచన చుక్కల కుటుంబం చేయలేదని, ఈనాడు అధికారంలో ఉండి వృధాగా పోతున్న నీటిని ఆపాలని చూడటం లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మంథని మండలం సిరిపురం సమీపంలోని సుందిళ్ల బ్యారేజీని గోదావరి విలాపం అనే పేరుతో స్థానిక నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు పడి ఎగువనుంచి భారీగా వరదనీరు చేరి గోదావరినది నిండుగా ప్రవహిస్తోందని, నీళ్లు వృధాగా పోతుంటే గోదావరినది కన్నీరు పెట్టుకుంటున్నదన్నారు. ఈనాడు లక్షల క్యూసెక్కుల నీళ్లు వృధాగా ఉప్పు నీళ్లలో కలిపేస్తున్నారని, తనను ఎవరికి ఉపయోగపడకుండా చేస్తున్నారని గోదావరిమాత గోస వెళ్లబోసుకుంటున్నదన్నారు. ఆనాడు ప్రకృతికి విరుద్దంగా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ రివర్స్ పంపింగ్ చేసి నీటిని పైకి తీసుకువస్తే శాపం తగులుతుందని అనుకున్నా కానీ నేడు నీళ్లన్నీ వృధాగా పోయి సముద్రంలో కలుస్తుంటే ఆనాడు కేసీఆర్ చేసిన ఆలోచన ఎంతో గొప్పదని గోదావరినది చెప్తోందన్నారు. నీళ్లు వృధా పోతున్నా ఆపాలనే ఆలోచన చేయకుండా ఇటు రైతులు, ప్రజలకు ఉపయోగపడకుండా చేస్తున్నారని గోదావరినది మొరపెట్టు కుంటుందని, కళ్ళున్న కాంగ్రెస్ నాయకులకు గోదావరినది గోస కన్పించడం లేదా అని ప్రశ్నించారు. ఆనాడు సాధ్యం కాదనుకున్న ప్రాజెక్టును పూర్తి చేసి రైతుల కన్నీళ్లు తుడిచిన కేసీఆర్‌పై, కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ విషం చిమ్ముతోందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్లు ఆపితే ప్రాజెక్టు కట్టినోళ్లకు పేరు వస్తుందనే ఆలోచనతోనే ముఖ్యమంత్రి కక్షపూరితంగా వ్యవహరిస్తుంటే మంథని ఎమ్మెల్యే ఆయన అడుగులకు మడుగులు ఒత్తుతున్నారని అన్నారు. మేడిగడ్డ బరాజ్ దెబ్బతిందని చెప్తున్నారు, కానీ సుందిళ్ల బరాజ్‌కు ఎలాంటి ఇబ్బంది లేకున్నా గేట్లు ఎత్తి నీళ్లను ఎందుకు వృధా చేస్తున్నారో జవాబు చెప్పాలన్నారు. ఒక ప్రాంతానికి పరిశ్రమనో ప్రాజెక్టు వస్తే దానిలో ఏదైనా సమస్య ఉంటే అక్కడి నాయకులు సరిచేసి ఉపయోగంలోకి తీసుకురావాలే తప్ప దానిని పూర్తిగా పనికి రాకుండా చేయవద్దని హితవుపలికారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు కళ్లు తెరిచి ఇప్పటికైనా వృధాగా పోతున్న గోదావరినీళ్లను ఆపి ఉపయోగంలోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. సిరిపురం బరాజ్‌లో నీటిని ఆపితే ఈప్రాంతంలో రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, గ్రౌండ్ వాటర్ పెరిగి వేసవి కాలంలోసైతం నీటి సమస్య తీరుతుందని ఆయన వివరించారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా ఉన్న మత్స్యకారులకు సైతం ఉపాధి మెరుగుపడుతుందని, ప్రభుత్వం ఈ ప్రాంత పాలకుల ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ సమ్మయ్య, ఆరెల్లి కుమార్, శంకర్ గౌడ్,శంకర్ లాల్, రవీందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 22న జాబ్ మేళా నిర్వహణ

### జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు



మంథని /పెద్దపల్లి, ఆగస్టు -19 (నేటిశుభోదయ): పెద్దపల్లి జిల్లాలోని నిరుద్యోగ యువకులకు హైదరాబాద్ లోని మెడ్ ప్లస్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఆగస్టు 22న మంగళవారం రోజున సమీకృత జిల్లా కలెక్టరేట్ రూమ్ నెంబర్ 225 నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెడ్ ప్లస్ సంస్థలో 120 పోస్టులకు ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందని, 40 ఫార్మసిస్ట్, 20 కస్టం సేల్స్ అసోసియేట్, 30 స్టాక్ పికింగ్ %ం% ప్యాకింగ్ అసిస్టెంట్, 30 ఆడిట్ అసిస్టెంట్ పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని, ఫార్మసిస్ట్ పోస్టులకు డిప్లొమా/ డిగ్రీ ఇన్ ఫార్మసీ, కస్టమర్ సేల్స్ అసోసియేట్, ఆడిట్ అసిస్టెంట్లకు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18 నుంచి 30 లోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఆగస్టు 22 న ఉదయం 11 గంటల సర్టిఫికెట్స్ జిరాక్స్ లతో సమీకృత జిల్లా కలెక్టరేట్ కు వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9392310323, 8985336947, 8121262441 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ప్రకటనలో తెలిపారు.

## అక్రమ మదర్సా పై వెంటనే చర్యలు తీసుకోవాలి

### - శ్రీరాములు అందెల

### సుల్తాన్ పూర్ గ్రామ హిందువులకు అండగా శ్రీరాముల అందెల

### ఏసిపి హామీతో ధర్నాను విరమించుకున్న కాషాయ దళం



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగష్టు 19:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సుల్తాన్ పూర్ గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సా ను తొలగించాలని సుల్తాన్ పూర్ హిందువులకు అండగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు స్థానిక హిందువులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీ గత సంవత్సర కాలంగా అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సా పై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో కి కలెక్టర్ కి కమిషనర్ కి వినతి పత్రాలు అందజేసిన ఈ విషయంపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



ఈ ప్రాంతానికి సంబంధం లేని రోహింగ్యాలు మదర్సా లో నివసిస్తున్నారని స్థానికంగా ఉంటున్నట్లువంటి అనేకమంది హిందువులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ధర్నా స్థలానికి ఏసిపి జానకిరామ్ రెడ్డి చేరుకొని అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సా పై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో కాషాయ శ్రేణులు ధర్నాను విరమించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు మాజీ కౌన్సిలర్లు, వివిధ క్షేత్రాల నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వైభవముగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు




పులిచెర్ల, ఆగస్టు 19,(నేటి శుభోదయ) : పులిచెర్ల మండలం పాతంవారిపల్లి శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఆలయంలో సాయంత్రం స్వామివారికి కళ్యాణ్ ఉత్సవం జరిపించి,ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి గావించారు. స్వామివారిని పురవీధుల్లో ఊరేగించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ జరిపారు. భక్తులు కోలాటాలతో భక్తి నామ స్మరణ తో పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు.

## ముత్తారంలో ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలు



ముత్తారం:నేటి శుభోదయ-19: ముత్తారం మండలంలోని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలు మంగళవారం ముత్తారం చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముత్తారం మండల వ్యవస్థాపక అధ్యక్షుడు అనుము వీరస్వామి మాట్లాడుతూ ఒక ఫోటో 100 ప్రశ్నలకు సమాధానమని,ఒక ఫోటో ఎన్నో మాట్లాడేదని అనుభూతులకు సాక్ష్యం అన్నారు.అనంతరం కేకు కట్ చేసి మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వైద్య రాజేందర్, ప్రధాన కార్యదర్శి తిర్రి శ్రీనివాస్,దేశిని రాజు,గోస్కుల కుమారస్వామి,చారి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పెద్దిరెడ్డి ని కలిసిన వైసిపి నాయకులు



పులిచెర్ల, ఆగష్టు 19,(నేటి శుభోదయ) :మాజీ మంత్రి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని తిరుపతిలో పులిచెర్ల మండల వైసీపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే ని కలిసిన వారిలో మాజీ సర్పంచ్ వెంకటేష్, వైస్సార్సీపీ నాయకులు జయచంద్రా రెడ్డి,రాజేంద్ర, గోపి, చౌదరి, మధు, రకేష్ తదితరులు ఉన్నారు.

## 50 శాతం సబ్సిడీతో వ్యవసాయ యంత్రాలు

### మండల వ్యవసాయ అధికారి అనూష



ముత్తారం:నేటి శుభోదయ-19: ప్రభుత్వం చేపట్టిన వ్యవసాయ యాంత్రీకరణ పథకం ఎస్ ఎం ఎ ఎం 2025-26 సంవత్సరానికి గాను చిన్న, సన్నకారు రైతులకు 50 శాతం సబ్సిడీతో వ్యవసాయ యంత్రాలను అందజేయనున్నారు .ఇందులో చేతి పంపులు, పవర్ స్ప్రేయర్, రోటోవేటర్ ,సీడ్ కం ఫర్ట డ్రిల్, పవర్ టిల్లర్ కల్టివేటర్, బ్రష్ కట్టర్, స్ట్రాబెయిలర్ ,పవర్ వీడర్ కేటాయించడం జరిగింది. యంత్రాలు కావలసిన రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, దరఖాస్తు ఫారం, పాస్ ఫోటో తీసుకొని వ్యవసాయ విస్తరణాధికారిని సంప్రదించాలని,ట్రాక్టర్ తో నడిచే పరికరాలు కావలసిన రైతులకు వారి పేరు మీద ఆర్సి ఉండాలని ఏవో అనూష తెలిపారు.

## అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ని తనిఖీ చేసిన సిపి

### యూరియా అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు

### రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంథని/రామగుండం, ఆగష్టు-19 (నేటిశుభోదయ): రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాపనపల్లి వద్ద యూరియా ఎరువుల అక్రమ రవాణా నియంత్రణ కోసం అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ను గత కొద్దిరోజులుగా ఏర్పాటు చేయడం జరిగింది. ఉన్నతాధికారుల సందర్శనలో భాగంగా మంగళవారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి సందర్శించి అక్కడ విధుల్లో ఉన్న సిబ్బందికి అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.... చెక్ పోస్ట్ లో పోలీస్ సిబ్బందితో పాటు వ్యవసాయ, రెవెన్యూ శాఖల సిబ్బంది 24×7 నిరంతర పర్యవేక్షణ అప్రమత్తంగా ఉంటూ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహిస్తూ యూరియా అక్రమ రవాణా చేసేవారిని పట్టుకోవడం జరుగుతుందన్నారు. ఇట్టి చెక్ పోస్ట్ వద్ద గత రెండు రోజుల క్రితం యూరియా ను అక్రమంగా రవాణా చేస్తున్న వారిని పట్టుకొని ఓ కేసు కూడా నమోదు చేయడం జరిగిందన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో వ్యవసాయ, పోలీస్, ఇతర శాఖల అధికారులతో టాస్క్‌ఫోర్స్ బృందాలను నియమించడం జరిగిందని, అదేవిధంగా జిల్లా సరిహద్దు లో చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడంతో పాటు 24×7 సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ తనిఖీ లు నిర్వహించడం జరుగుతుంది. ఎక్కడ కూడా ఎరువుల కొరత తలెత్తకుండా రైతుల అవసరాలకు సరిపడా నిల్వలను అందుబాటులో ఉంచడం జరిగిందని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద కూడా రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యూరియా ఎరువుల దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు. అనంతరం వాహనా తనిఖీ సమయంలో వివరాలు నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు వాహన తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వుంటూ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు. ఎరువుల నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు. సిపి వెంట జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, చెన్నూరు రూరల్ సీఐ బన్సీలాల్, కోటపల్లి ఎస్సై రాజేందర్, ఇతర శాఖ ల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




# ఓరా ఓరా పోటీలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుని ఎన్నిక

**హిమయత్ నగర్ అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షులు కట్టమీది శ్రీను**

**అంబేద్కర్ ఆశయాల కోసం పనిచేస్తాం**

**అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కట్టమీది శ్రీను**



చేవేళ్ల నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు 19: మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్ నగర్ వార్డు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా కట్టమీద శ్రీను ఎన్నికయ్యారు ఆదివారం మధ్యాహ్నం నుంచి



మొదలైన ఎన్నిక రాత్రి వరకు ఉత్కంఠ భరితంగా ఓరా ఓరా జరిగింది సాయంత్రం ఎలక్షన్ కమిషన్ ఎన్నికలు లెక్కించి సరికి సమీప ప్రత్యర్థి కుశంగల నవీన్ కుమార్ పై ఐదు ఓట్ల తేడాతో శీను గెలుపొందారు ఉపాధ్యక్షులుగా షాబాద్ సాయికుమార్, సమీప ప్రత్యర్థి కాంజర్ల ప్రమోద్, షాబాద్ మనోహర్, పై విజయం సాధించారు ప్రధాన కార్యదర్శి పైలు శ్రీధర్,సహాయ కార్యదర్శి కట్టమీద అనిల్ కుమార్, కోశాధికారిగా రెడ్డిపల్లి రోహిత్, సహాయ కార్యదర్శిగా కట్టమీద శ్రీకాంత్, క్రీడా అధికారి మల్లెపల్లి ప్రవీణ్ కుమార్ సహాయ క్రీడా అధికారిగా షాబాద్ శ్రావణ్, ఎన్నికయ్యారు ఎన్నికలకు హిమత్ నగర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ షాబాద్ శ్యామ్ రావు, మాజీ వార్డు సభ్యులు జ్యోతి ప్రకాష్, మాజీ వార్డు సభ్యులు మాల యాదయ్య, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలుపోటములు సమానంగా స్వీకరించాలని ఈరోజు ఓటమి రేపటి గెలుపుకు పునాది అన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన మార్గంలో యువజన సంఘం నడవాలని వారి ఆశల కోసం యువత పని చేయాలని వారు పిలుపునిచ్చారు వార్డు అభివృద్ధిలో పాలు పంచుకొని పోటీ తత్వంలో ముందుకెళ్లాలని సూచించారు ప్రభుత్వాలు అంబేద్కర్ ఆశయాన్ని నెరవేర్చకు వివిధ పథకాల్లో రూపొందిస్తున్నాయని వాటిని సద్వినియోగపరుచుకునేలా ఎన్నికైన వారు వారికి తోడ్పడాలని కోరారు ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షులు కట్టమీది శీను మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్,డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిరావు పూలే, ఆశయాల కోసం పనిచేయాలని నాపైన నమ్మకంతో ఎన్నుకున్నందుకు గ్రామ ప్రజా ప్రతినిధులకు, గ్రామ పెద్దలకు, యువకులకు, గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో యువత ముందుండాలని మహనీయుల ఆశాల కోసం పనిచేసే వారికి అంబేద్కర్ యువజన సంఘం తోడ్పాటు అందిస్తుందని అన్నారు

# ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవం వేడుకలు





ఏన్కూర్, నేటి శుభోదయం : ఏన్కూర్ మండల కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మండల ఫోటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు పరమేశు, గోపి, సందీప్ లను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు . మాజీ ఎంపీపీ ముక్తి వెంకటేశ్వర్లు శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముక్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా చూపించేది, నేటి జ్ఞాపకాలను రేపటి తరాలకు పదిలంగా చూపించేది ఫోటో, వీడియోలని అన్నారు. అలాంటి సృజనాత్మకతను కలిగిన ఫోటోగ్రాఫర్లను సన్మానించడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు కృష్ణమాచారి, జర్నలిస్టులు చెరుకు రాంబాబు, అశోక్ రెడ్డి, పలువురు నాయకులు సామెల్, లక్ష్మ, పంతగాని నరేష్, రాయబారపు కృష్ణ, సాయి రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా...

**సిఐటియు రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి పి బ్రహ్మయ్య.**

**తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు.**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఆగస్టు 19: సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెంద్యాల బ్రహ్మయ్య మాట్లాడుతూ, రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా యాచారం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహించి వారి సమస్యలపై ఆసుపత్రి అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు సిఐటియు మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు జూలై నెల పారితోషికాలు వెంటనే చెల్లించాలి. ఆగస్టు నెల పారితోషికాలు ఆలస్యం చేయకుండా గతంలో చెల్లించినట్లు సకాలంలో చెల్లించాలి. ఫిక్సిడ్ వేతనం రూ.18,000/-లు,2023 సెప్టెంబర్ అక్టోబర్ నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె చేశారు. సమ్మె సందర్భంగా ఆనాటి ఉన్నతాధికారులు ఆశా యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీతో జరిపిన చర్చలు ఇచ్చిన



కొన్ని నిర్దిష్టమైన హామీలను ఇప్పటికే అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాము. గత ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలతో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రతకల్పిస్తామని ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు చేశాము, సమస్యల పరిష్కారం కోసం కోరి వద్ద జరిగిన ధర్నాల సందర్భంగా రాష్ట్ర ఉన్నతాధికారులు రూ.50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, మట్టి ఖర్చులు రూ.50 వేలు ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు ఇస్తామని, టార్గెట్స్ రద్దు చేస్తామని, ప్రమోషన్స్ కల్పిస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు వెంటనే ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలి లేని పక్షంలో ఆందోళన పోరాటాలకు సిద్ధం అవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లితెలంగాణ ఆశా వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ యాచారం మండల నాయకురాలు శోభ రాణి, సుశీల ,నరసమ్మ ,లలిత, స్వాతి, పద్మ ,ఎల్లమ్మ, బాలామణి, సైదమ్మ, నాగమణి ,లక్ష్మి ,గరిష, రమాదేవి ,గోవిందమ్మ, లలిత ,అస్మదవేగం, వైదేవి, అలవేలు, నరసమ్మ, బాలమ్మ ,పద్మ, మంజుల, రమాదేవి, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ, పట్టణ, నగర ప్రాంతంలో విజృంభిస్తున్న దోమలు

**వర్షాల కారణంగా వేగంగా వృద్ధి**

**సాయంత్రం వేళల్లో కుప్పలుగా ఇళ్లల్లోకి**

**నివారణ చర్యలు చేపట్టడంలో అధికారులు విఫలం**

**డెంగ్యూ, గున్యా వంటి వ్యాధులు ప్రభలే ప్రమాదం**

ఖమ్మం, నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: ఖమ్మం ఉమ్మడి జిల్లాలో గల అన్ని గ్రామ, పట్టణ ,నగర ప్రాంతంలోనే దోమలు విజృంభిస్తున్నాయి. వ ర్షాలు కురుస్తుండటంతో దోమల వృద్ధి వేగంగా జరు గుతోంది. గుంపులు గుంపులుగా పుట్టుకొస్తున్న దోమ లు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. సాయంత్రమైతే చా లు చెరువులు, నాలాల పక్కనున్న కాలనీల్లో ప్రజలు తలుపులు తెరవాలంటేనే భయపడిపోతున్నారు. వీధు ల్లో డ్రైనేజీలను రోజుల తరబడి శు భ్రపరచకపోవడం, మురికి నీటిపై దోమలు వేగంగా వృద్ధి చెందుతుండ టంతో ప్రజలు రోగాల బారినపడే అవకాశాలు ఉన్నా యి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణ చర్యలు చేపట్టవలసిన అధికారులు చోద్యం చూస్తున్నారు. దోమల నియంత్రణ చర్యలను మొక్కుబడిగా చేపడుతూ ప్రజారోగ్యాన్ని నిర్లక్ష్యం చే స్తున్నారు.

### జాడలేని ఫాగింగ్

వర్షాకాలం ప్రారంభమై సుమారు మూడు నెలలు కా వస్తున్నా ఇప్పటి వరకు వీధుల్లో ఫాగింగ్ చేపట్టకపోవ డమే అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. వర్షాకా లం ప్రారంభమైందంటే గతంలో గ్రామ పంచాయతీలు విరివిరిగా దోమల ని వారణ చర్యలు చేపట్టేవారు. పా లకులు పారిశుధ్య పనులు చేపట్టేవారు. ఇందులో భా గంగా పారిశుధ్య కార్మికులతో కలిసి కూడళ్లు, టైర్ల కొ ట్లు, డ్రైనేజీల్లో నీరు నిలువ ఉండకుండా చర్యలు చేప ట్టేవారు. కొబ్బరి బోండాల్లోనూ నీరు నిలువ ఉండ కుం డా వాటిని జనావాసాల నుంచి దూరంగా తరలించే వారు. ఇళ్లు, పరిసరాలతో పాటు నిర్మాణంలోని నీటి ట్యాంకులు, వ్యర్థాలు, పాత సామగ్రిని తనిఖీ చేసేవా రు. నీటి నిల్వలు తొలగించి, దోమల మందు పిచికారీ చేసేవారు. ఇటీవల భారీ వర్షాలు కురవడంతో సహజంగానే బయటి వాతావరణంలో పలు రకాలుగా నీటి నిల్వలు పెరిగాయి. ముఖ్యంగా వినియోగంలో లేని భవనాలు, నిర్మాణంలో ఉన్న కట్టడాల వద్ద దోమ లు స్వైర విహారం చేస్తున్నాయి. దోమల నివారణలో ఫాగింగ్ ప్రధానం. గ్రామాల్లో ఫాగింగ్ యంత్రాలు అందుబాటులో లేవు. ఇదిలా ఉండగా రికార్డుల్లో మాత్రం ఎప్పటికప్పు డు దోమల నివారణ చర్యలు చేపడుతున్నట్లు నమోదు చేస్తుండటం కొసమెరుపు. ఇదిలా ఉండగా పంచాయ తీలకు పాలక వర్గాలు లేకపోవడం కూ డా పారిశుధ్యం లోపించడానికి కారణమవుతుందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం స్థానిక సంస్థల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతుండటంతో ముం దు జాగ్రత్త చర్యలు తీసుకోవడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది.

### క్లోరినేషన్ ఏదీ...?

ప్రజలు తాగే రక్షిత మంచినీటి ట్యాంకుల్లోనూ క్లోరి నేషన్ చేసిన దాఖలాలు కానరావడం లేదు. నిలువ నీరు ఉన్నచోట లార్వా వృద్ధి చెందే అవకాశాలు అనేకం ఉంటాయి. క్లోరినేషన్ చేయడం వల్ల దోమలు వృద్ధి చెందే అవకాశాలు తక్కువగా ఉంటాయి. అలాగే వీధు ల్లోని నాలాల్లో సైతం బ్లీచింగ్ చేసిన పాపాన పోవడం లేదు. నీరు నిలువ ఉండే చోట్ల బ్లీచింగ్ చేస్తే ఆదిలోనే లార్వా అంతమై దోమల బెడద తగ్గుతుంది. ఆ చర్యలు కూడా గ్రామాల్లో చేపట్టడం లేదు. దీంతో సా యంత్రం వేళ్లలో లైట్లు వేయగానే నాలాల్లో ఉన్న దోమలన్నీ ఇళ్లలోకి చేరుతున్నాయి. గుంపులు గుంపులు గా వస్తున్న దోమల కారణంగా ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

### పొంచి ఉన్న వ్యాధుల ముప్పు

పరిసరాలు పరిశుభ్రంగా లేని కారణంగా వివిధ వ్యాధులు సోకే ప్రమాదం ఉంది. దోమకాటు వల్ల మలే రియా, డెంగ్యూ, చికన్ గున్యా లాంటి విష జ్వరాలు సోకుతాయి. ముఖ్యంగా పగలు కుట్టే దోమల పట్ల ప్ర జలు జాగ్రత్తలు వహించాల్సిన అవసరం ఉంది. అవి కుడితే డెంగ్యూ, చికన్ గున్యా వంటి తీవ్రమైన జ్వరాలు సోకుతాయి. వర్షాలు, వాతావరణ మార్పుల కారణంగా ఇప్పటికే ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. ఆ స్పత్రులలో జ్వరపీడితుల సంఖ్య రోజు రోజుకూ పెరు గుతోంది. ప్రస్తుతానికి వైరల్ జ్వరాలతో ప్రజలు బాధ పడుతున్నప్పటికీ దోమల కారణంగా విష జ్వరాలు సోకే అవకాశాలు కూడా ఉన్నాయి. తాగునీరు సరఫరా చేసే ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయని కారణంగా నీరు కలుషితమై అతిసార ప్రభలే ప్రమాదం కూడా పొంచి ఉంది. అధికారుల వైఖరిపట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# ఆకులమైలారం మాలగూడ ముద్దుబిడ్డ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా.....!

**ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా... కందుకూరు ముద్దుబిడ్డ జస్టిస్ సుదర్శన్ రెడ్డి**

**ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి**

**జస్టిస్ సుదర్శన్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం....**

**కందుకూర్ మండలం ఆకుల మైలారం మాలగూడ పరిధిలో వ్యవసాయ భూమిలో సుదర్శన్ రెడ్డి ఇల్లు**

**ప్రస్తుతం బంజారాహిల్స్ లో నివాసం ఉంటున్న సుదర్శన్ రెడ్డి**

( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 19:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండలం ఆకుల మైలారం గ్రామపంచాయతీ పరిధి మాలగూడ గ్రామానికి చెందిన



జస్టిస్ సుదర్శన్ రెడ్డి,... ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి



జస్టిస్ సుదర్శన్ రెడ్డి, ఉపరాష్ట్రపతి పదవికి తమ అభ్యర్థిగా మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డిని అధికారికంగా ప్రకటించింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మీడియాకు వెల్లడించారు జస్టిస్ సుదర్శన్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం అని తెలియజేశారు మల్లికార్జున కరిగే మీడియాతో మాట్లాడుతూ.. జస్టిస్ సుదర్శన్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం నుండి ఎన్నికవ్వడం హర్షనీయమని సుదర్శన్ రెడ్డి రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కందుకూరు మండలం ఆకుల మైలారం గ్రామపంచాయతీ పరిధి మాలగూడ గ్రామానికి చెందినవారు అని మరియు మాల కూడా పరిధిలో వ్యవసాయ భూమిలో ఇల్లు ఉంది అని తెలియజేస్తూ ప్రస్తుతం బంజారాహిల్స్ లో నివాసం ఉంటున్న సుదర్శన్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ నుండి న్యాయ విద్య పూర్తి చేసి న్యాయ వృత్తిలో అడుగుపెట్టారు అని తెలియజేశారు 2005లో గుహ హార్ట్ హైకోర్టు న్యాయమూర్తిగా అనంతరం 2007లో సుప్రీంకోర్టు జడ్జిగా నియమితులయ్యారు, 2011లో పదవి విరమణ అనంతరం గోవా రాష్ట్రంలో తొలి లోకాయుక్తగా పనిచేశారని సామాజిక న్యాయం బలహీన వర్గాల హక్కుల పరిరక్షణలో ఆయనకు ప్రత్యేక గుర్తింపు




ఉందని ప్రోగేసీవ్ జూరెస్టుగా పేరు పొందిన సుదర్శన్ రెడ్డి అని తెలియజేయడం జరిగింది మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం కేంద్రంలో అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకోవడం జరుగుతుంది మన తెలంగాణ నుండి ముఖ్యంగా.. కందుకూరు మండలం ఆకుల మైలారం మాలగూడ గ్రామానికి చెందిన వ్యక్తి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా... నియమితులైన సందర్భంగా... మండల కేంద్రంలో సంబరాలు నిర్వహించడం జరిగింది సుదర్శన్ రెడ్డి... 1946 జూలై 8న ఓ సాధారణమైన రైతు కుటుంబంలో ఆయన జన్మించారు 1971లో హైదరాబాదులో ఉస్మానియా యూనివర్సిటీలో. లా పూర్తి చేశారు లీడర్ గా పని చేసిన ఆయన 1990లో ఓయూ లీగల్ అడ్వైజర్ గా ఉన్నారు. తమ గ్రామస్తుడు ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎన్నికవ్వడంపై ఆకుల మైలారం మాలగూడ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు గ్రామంలో సంబరాలు చేసుకోవడం జరుగుతుంది

# గ్రామపంచాయతీ ఆఫీస్ ముందు ధర్నాకు దిగిన సిపిఎం పార్టీ

**సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య.**

**బీటీ రోడ్డును వెంటనే మంజూరు చేయాలి.**

**నంది వనపర్తి గ్రామ పరిధిలో కొమ్మోని బాయి బర్ల శివయ్య నగర్ గ్రామానికి.**

ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఆగస్టు 19: మంగళవారం యాచారం మండలం నంది వనపర్తి గ్రామపంచాయతీ ముందు ధర్న సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య మాట్లాడుతూ,ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామనికి వున్నా మట్టి రోడ్ బురదగామారి,ప్రజలు రైతులు, విద్యార్థులు,రాకపోకలకు ఇబ్బందిపడుతున్న విషయం పై ఆ గ్రామాన్ని సందర్శించడం జరిగింది. వర్షాలు పడుతూనే వున్నవి బురద ఇంకా



ఎక్కువైంది 2రోజులైనా అధికారులు పట్టించు కొక పోవడం వలన,ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి గ్రామ



పంచాయితీ ముందు,2 గంటల పాటు ధర్నా చేయడం జరిగింది, స్పందించిన గ్రామ స్పెషల్ ఆపిసర్ గ్రామంచాయితీ డి ఈ శ్రీనివాస్, మాతో ఫోన్లో మాట్లాడి ప్రస్తుతం బురద లేకుండా వెంటనే రేపటి వరకు మొరం పోయిస్తానని చెప్పారు, గ్రామ పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ ద్వారా ధర్నా సందర్భంగా చెప్పారు.ధర్నా సందర్భంగా స్పందించి రోడ్ కు మొరం పోయటం ప్రస్తుతం మంచి పరిణామమే,రేపటిలోగా రోడ్ పై మొరం పోయాకపోతే ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా ఉంటుంది. మొగుళ్ళ వంపు గ్రామం నుండి కొమ్మోనిబాయి గ్రామం మీదుగా, బొల్లి గుట్ట తండ వరకు వున్నా ,రోడ్ 3కిలో మీటర్లు వుంది,ఈ రోడ్ మొగుళ్ళ వంపు,కొమ్మోని బాయి, నీల్లి పోచమ్మ ,బొల్లి గుట్ట తండ గ్రామాల రైతులకు,ప్రజలకు అందరికి అనుకూలంగా వుంది,ఈరోడ్ వేస్తె యాచారం రావడానికి 4 కిలో మీటర్లు తగ్గుతుంది. ఈ రోడ్ కి కిలో మీటర్ వరకు కంకర వేసి ఉంది కాబట్టిస్థానిక ఎమ్మెల్యే స్పందించి నిధులు మంజూరు చేసి బీటీ రోడ్డు వేయాలని,ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాము. పెన్షన్ల కోసం వృద్దులు, వికలాంగులు, 3కిలో మీటర్లు రావాలి అంటే ఇబ్బంది పడుతున్నారు.కాబట్టి గ్రామనికి పోయి పెంక్షన్స్ ఇవ్వాలి,పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ అంగీకరించారు, అతనికి ధన్యవాదాలు తెలియ చేస్తున్నాము. రేషన్ బియ్యం తేవడానికి కూడా చాలా ఇబ్బంది ఏర్పడుతుంది,కాబట్టి బియ్యం కూడా అక్కడే ఇయ్యాలని,ఈ సందర్భంగా కోరడం జరిగింది, ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎం జంగయ్య,గ్రామస్తులు శ్రీరాములు,సత్యం,శ్రీశైలం సత్యనారాయణ,శ్రీశైలం జంగయ్య, పెద్దులు, ఐలయ్య, యాదగిరి,శాంతి,హైమావతి, మంజుల,లీలమ్మ, పద్మమ్మ, సుశీల,పార్వతమ్మ,అలివేలు, మంజుల,జయమ్మ తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ షాక్ తో పాడి మృతి



నేటిశుభోదయ/తలకొండపల్లి: తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామనికి చెందిన మాజీ సర్పంచ్ బాలకిష్టయ్య రైతు తన పాడి ఆవు ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్ఫార్మా వైరుకు తగిలి షాక్ కు గురై మృతి చెందింది.రోజు మాదిరిగానే వ్యవసాయ పొలం వద్ద ఆవులను మేపుతున్నాడు. ఈక్రమంలో పొలంలో ఉన్న విద్యుత్ వైర్లకు ఆవు తగిలి విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. పాడి ఆవు విలువ రూ.1,50,000 ఒక లక్ష 50 వేల రూపాయలతో ఆవును కొన్నానని, ప్రభుత్వ పరంగా తనను ఆదుకోవాలని రైతు బాలకృష్ణయ్య ప్రభుత్వాన్ని కోరారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



మంథని/కాటారం,ఆగష్టు -19 (నేటి శుభోదయ) : మంథని నియోజకవర్గం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం కొత్తపల్లి గ్రామంలో కుంభం రామిరెడ్డి ప్రథమ వర్థంతి సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించి అదేవిదంగా కాటారం గ్రామంలో పసుల కోటేష్ ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని పరామర్శించి వాళ్ళ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



# తెదేపా మండల అధ్యక్షుడుకి ఘనసత్కారం...

**పిల్లా చంటిబాబు, గునిపే భరత్ లను ఘనంగా సత్కరించిన తెలుగు తమ్ముళ్లు...**



గోకవరం నేటి శుభోదయ...: నూతనంగా గోకవరం మండల టిడిపి కన్వీనర్ గా బాధ్యతలు స్వీకరించినటువంటి పిల్లా అర్జున సారధి (చంటిబాబు) ను గోకవరం టిడిపి నాయకులు మంగళవారం ఘనంగా సత్కరించారు. కన్వీనర్ తో పాటు మండల ప్రధాన కార్యదర్శి గునిపే భరత్ నూ ఇరువురికి సాలువాలు కప్పి పూలమాలతో సత్కరించడం జరిగింది. టౌన్ కన్వీనర్ పైలా శ్రీనివాసరావు స్వగృహం (మండల టిడిపి కార్యాలయం) నందు మంగళవారం నాడు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ జగ్గంపేట అభివృద్ధి ప్రదాత స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నూతన కమిటీని నియమించడం జరిగిందని, నూతన కమిటీకి మా అందరి మద్దతు ఉంటుందన్నారు. నూతన కమిటీ ప్రతి గ్రామాలలో స్థానిక నాయకులతో మమేకమై ముందుకు సాగుతున్నారని, ఇది మంచి శుభ పరిణామని,రాబోయే కాలంలో పార్టీ బలోపేతానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కష్టించిన ప్రతి ఒక్కరికి పార్టీలో పదవులు దక్కుతాయని ,ఒకరి తర్వాత మరొకరికి అవకాశం వస్తుందన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం సుపరి పాలన అందిస్తుందని, ఇది మంచి ప్రభుత్వమని నాయకులు తెలిపారు. రాబోవు రోజుల్లో టిడిపి పార్టీని మరింత బలోపేతం దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి నాయకులు ,జిల్లా స్థాయి నాయకులు ,నియోజవర్గ స్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు..

# అంతర్జాలాన్ని సద్వినియోగం చేసుకోండి

## సిడబ్ల్యుసి చైర్ పర్సన్ భారతరాణి




ఖమ్మం, నేటి శుభోదయ ::: అంతర్జాలాన్ని వినియోగించడం తప్పనిసరి అయిన నేటి పరిస్థితులలో బాలలంతా సురక్షితంగా వినియోగించుకొని సద్వినియోగం చేసుకోవడం మంచిదని బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ గుంటుపల్లి భారత రాణి పిలుపునిచ్చారు. స్కోప్ ఆర్డి చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ మరియు పోలీస్ సైబర్ సెల్ ఆధ్వర్యంలో స్థానిక సక్సెస్ వొకేషనల్ జూనియర్ కళాశాల నందు బాలలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి వారు మాట్లాడుతూ బాల బాలికలు అంతర్జాలాన్ని సెల్ఫోన్ ని సద్వినియోగం చేసుకొని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని అన్నారు. అలా కాకుండా కాలక్షేపానికి సామాజిక మాధ్యమాలను చూస్తూ సమయాన్ని వృధా చేసుకుంటే జీవితంలో రాణించలేరని హితవు పలికారు. అంతర్జాలం ఎన్నో గొప్ప గొప్ప విషయాలను మన అరచేతిలో ఉంచుతుందని వాటిని తెలుసుకొని సద్వినియోగం చేసుకోవడం ద్వారా మాత్రమే మంచి పరిజ్ఞానం లభిస్తుందన్నారు. ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ యూట్యూబ్ తదితర సామాజిక మాధ్యమాలను విరివిగా వినియోగించడం వలన సమయము వృధా అవ్వడమే కాకుండా



రకరకాల మానసిక వ్యాధులకు రుగ్మతలకు లోనై పిల్లల ఇబ్బంది పడడమే కాకుండా తల్లిదండ్రులకు కూడా ఆర్థిక సామాజిక సమస్యలను కొనితెచ్చిన వారవుతారని హెచ్చరించారు. బాల్య వివాహాలు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన బాలలపై లైంగిక దాడులు అంతర్జాలంలో బాలలపై జరుగుతున్న రకరకాల వేధింపుల గురించి సోదాహరణంగా వివరించారు బాలలకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే చైల్డ్ లైన్ 10 అయినట్టు ఫోన్ చేసి తెలపాలని అన్నారు. సైబర్ సెల్ ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ పిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ ఇంటర్నెట్ మొబైల్ ఫోన్ వినియోగిస్తున్నారని దీన్ని ఆసరాగా చేసుకొని సైబర్ నేరగాళ్లు రకరకాల మెసేజ్లు లింకులు ఈమెయిల్స్ ద్వారా పంపిస్తూ మన బ్యాంక్ అకౌంట్ లను వ్యక్తిగత వివరాలను లూటీ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా బాలలు ఆన్లైన్ గేమ్ లకు బానిసలై జీవితాలను విచ్ఛిన్నం చేసుకుంటున్నారని విచారం వ్యక్తం చేశారు. సైబర్ నేరగాళ్లు మహిళలు బాలలు లక్ష్యంగా చేసుకొని ఆన్లైన్ ద్వారా దాడులు చేస్తున్నారని తెలిపారు. కావున అంతర్జాలాన్ని వినియోగించేటప్పుడు అనవసరమైన లింకులపై క్లిక్ చేయవద్దని లక్కీ డీప్ లాటరీ లాంటి ఆకర్షణలను చూపి బ్యాంకు అకౌంట్ వివరాలను అడుగుతూ నగదు కాజేయడానికి చూస్తారని హెచ్చరించారు. ఆన్లైన్ మోసాలకు సంబంధించి డయల్ 100 లేదా 1930 నెంబర్ కు ఫోన్ చేసి తెలిపి సహాయం పొందవచ్చు అన్నారు. అఖిల్ టెక్నాలజీస్ బాధ్యులు అఖిల్ మాట్లాడుతూ ఆన్లైన్లో ఏ విధంగా మనం మోసాలకు గురవుతాము మన ఫోటోలను ఏ విధంగా మార్ఫింగ్ చేస్తారు సోషల్ మీడియాలో ఫోటోలను అప్లోడ్ చేయడం ద్వారా ఎటువంటి ఇబ్బందులు కలుగుతాయి సురక్షితంగా అంతర్జాలాన్ని వినియోగించడానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగింది. స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ సుజాత మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ వారి సహకారంతో అంతర్జాలంలో బాలులు ఏ విధంగా వేధింపులకు గురవుతున్నారు వాటిని అరికట్టడానికి ఎటువంటి చర్యలు తీసుకోవాలి ఒకవేళ వేధింపులకు గురైతే తక్షణమే ఎవరిని సంప్రదించి మనం రక్షించబడవచ్చు అనే అంశాల పట్ల నిరంతరం అవగాహన కార్యక్రమాలు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ బాలలను అప్రమత్తం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే సుజాత, పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం బాధ్యులు భాస్కర్ , సైబర్ సెల్ కానిస్టేబుల్ ప్రసాద్,యూత్ అంబాసిడర్లు ఐశ్వర్య మరియు వాల్మీకి రామన్ సక్సెస్ ఒకేషనల్ కళాశాల కరస్పాండెంట్ మధు, శ్రీను, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎవరైతే వినాయక ప్రతిమ మండపాలలో ప్రతిష్టిస్తున్నారో పోలీసులు అనుమతి తప్పనిసరిగా

### రాజేంద్రనగర్ సిఐ ఓ క్యాస్ట్రో రెడ్డి.



రాజేంద్రనగర్,ఆగస్టు19(నేటి శుభోదయ): ఎవరైతే రాజేంద్రనగర్ సర్కిల్లో వినాయక ప్రతిమ మండపాలలో ప్రతిష్టిస్తున్నారో తప్పనిసరిగా ప్రతి ఒక్క శాఖతో పాటు పోలీసులు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని రాజేంద్రనగర్ సిఐ ఓ క్యాస్ట్రో రెడ్డి తెలిపారు.మంగళవారం రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్పరిధిలో ఉన్నటువంటి గణేష్ మండపాల గణేష్ నిమజ్జనం నాయకులతో రాజేంద్ర నగర్ ఎస్ హెచ్ ఓ క్యాస్ట్రో రెడ్డి,కిషోర్,సుమన్ ఎస్ఐ సమావేశం ఏర్పాటు చేసి వినాయక చవితి నుండినిమజ్జనంవరకు తీసుకోవాల్సి నటువంటి జాగ్రత్తలు సలహా సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సమావేశానికి సర్కిల్ భాగ్యనగర్ గణేష్ యూత్ సమితి కన్వీనర్ వాయిస్ శ్రీధర్,జాయింట్ కన్వీనర్ బొక్క బాల్రెడ్డి,బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ మహేందర్ గౌడ్,కార్పొరేటర్లు గోకరి సురేష్ గౌడ్,ప్రేమ్ సాగర్,బిజెపి నాయకులు మల్లారెడ్డి,మల్లేష్ యాదవ్,బాబురావు,ఈ వేణుగోపాల్,రఘుమారెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,డి.యాదగిరి, జగన్,విజయకుమార్,సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉద్యోగిగా ఇమ్రాన్ అహ్మద్ కు పురస్కారం



భద్రాద్రి, కొత్తగూడెం, నేటి శుభోదయ ::: ఇటీవల 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కొత్తగూడెం ఐ డి ఓ సి లో జరిగిన సందర్భంగా ఉత్తమ ఉద్యోగిగా జిల్లా మైనార్టీ సంక్షేమ కార్యాలయ ఉర్దూ ఆఫీసర్ యం డి. ఇమ్రాన్ అహ్మద్ రాష్ట్ర ప్రభుత్వం తరపున పురస్కారం అందుకున్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించారు. టీ బి మేసా రాష్ట్ర కోశాధికారిగా వ్యవహరిస్తున్న ఇమ్రాన్ అహ్మద్ కు ఈ సందర్భంగా పలువురు నాయకులు అభినందనలు ప్రకటించారు.




## నిరుపేద విద్య కుసుమానికి కందాల ఆర్థిక సహాయం



తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: తిరుమలాయపాలెం మండలం రాజారం గ్రామానికి చెందిన నిరుపేద గొర్రెల కాపరి కూతురైన వీరబోయిన వెంకన్న కూతురు త్రివేణి ఇంటర్మీడియట్ మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థ (ఎంజేపిటిబిసిడబ్ల్యూఆర్) టేకులపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చదివి 1000 మార్కులకు గాను 982 మార్కులు సాధించి కాలేజ్ టాపర్ గా నిలిచింది. తనకు డాక్టర్ కావాలన్న కోరిక ఉన్న ఆర్థిక ఇబ్బందులు సరైన ప్రోత్సాహం లేక ఇంటి వద్ద ఉండగా. ఇట్టి విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి రంగాపురం బాలకృష్ణ గౌడ్ బాణాల వెంకటరెడ్డి లు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారు బాలికను సన్మానించి మంచిగా చదువుకునే వారు డబ్బు లేకుండా చదువు ఆగిపోవద్దని ఆమె డాక్టర్ కావాలనే కలను నిజం చేయాలని హైదరాబాద్ లోని ప్రముఖ కోచింగ్ సెంటర్ శ్రీ చైతన్య లో మాట్లాడి ఆమె నిట్ లాంగ్ టర్మ్ కోచింగ్ అయ్యే ఖర్చు సగం బరిస్తానని హామీ ఇచ్చారు. త్రివేణిని బాగా చదువుకొని డాక్టర్ సీటు సాధించాలని అలాగే పది మందికి సేవ చేయాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా వీరబోయిన వెంకన్న, కందాళ ఉపేందర్ రెడ్డి కి గ్రామ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## మెయిన్ రోడ్డు పై ఈ గుంత ను పూడ్చ రా.....?

### ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు రహదారులన్నీ అక్కడక్కడ గుంతలుగా మారాయి....





ఏన్కూరు, నేటి శుభోదయం:: ఏన్కూరు మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డుపై ఉన్న చిన్న గుంత పెద్ద ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ రహదారిపై అనేక వాహనాలు రాకపోకలు కొనసాగిస్తుంటారు. దీనికి తోడు నూడిల్స్ వ్యాపారస్తులు ,ఇడ్లీ బండి వ్యాపారస్తులు వేస్ట్ నీళ్లన్నీ రోడ్డుపై పోయటం వల్లే గుంత మరింత పెద్దగా అయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ రహదారిపై ఉన్న గుంత ను వెంటనే ఆర్ అండ్ బి అధికారులు మరమ్మతు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



## ఘనంగా కేశంపేట చర్ల మైసమ్మ బోనాలు

### బోనాల వేడుకల్లో ఎమ్మెల్యే అదిరిపోయే స్టెప్పులు



కేశంపేట ప్రతినిధి ( నేటి శుభోదయ): మైసమ్మ తల్లి మమ్మల్ని కాపాడు తల్లి అంటూ చర్ల మైసమ్మకు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మొక్కుకున్నారు. కేశంపేట గ్రామంలో చర్ల మైసమ్మ తల్లి బోనాల సందర్భంగా ఆ తల్లిని దర్శించుకొని ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం కేశంపేట మండల కేంద్రంలో జరిగిన బోనాల కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితర పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్న అనంతరం బోనాల వేడుకల సందర్భంగా డప్పు వైద్యాల మధ్య పోతురాజుల సందడితో ఎమ్మెల్యే భక్తుల కోరిక మేరకు నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..అమ్మవారి ఆశీస్సులతో కేశంపేట మండలంలోని ప్రజలంతాసుఖ సంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది. అనంతరం పోతురాజులతో కలిసి చిందులు వేస్తూ నృత్యం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు గూడవిరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వరప్ప మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబార్ అలీ ఖాన్ నేతలు చెంది తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, ఇబ్రహీం, శ్రీకాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి ,అందే మోహన్ ముదిరాజ్, గిరి యాదవ్, అనసూయ నర్సింలు, పర్వతాలు, రూప్ల నాయక్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..



## ప్రారంభోత్సవాలకు ముస్తాబైన ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన కలెక్టర్

### లబ్ధిదారులకు అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులకు ఆదేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 19(నేటి శుభోదయ): నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామంలో నిర్మాణాలు పూర్తి చేసుకుని ప్రారంభోత్సవాలకు సిద్ధంగా ఉన్న ఇందిరమ్మ ఇళ్లను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం అదనపు కలెక్టర్ అంకిత్,బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తో కలిసి పరిశీలించారు.జైతాపూర్ లో 74 ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభమై,వివిధ దశలలో కొనసాగుతున్నాయని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు.వీటిలో 15 ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ నిర్మాణాలు పూర్తి అయిన ఇండ్లను క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ,ఒక్కో ఇంటి వారీగా పరిశీలన జరిపారు. ఒకటి,రెండు ఇండ్లకు సంబంధించి తుది దశలో అసంపూర్తిగా ఉన్న చిన్న చిన్న పనులను గుర్తించిన కలెక్టర్,యుద్ధప్రాతిపదికన వాటిని పూర్తి చేసుకోవాలని లబ్దిదారులకు సూచించారు. నిర్మాణాలు పూర్తయిన ఇళ్ళకు బిల్లుల చెల్లింపులు పూర్తి స్థాయిలో జరిగాయా? అని ఆరా తీశారు.చివరి విడతగా లక్ష రూపాయలు రావాల్సి ఉందని లబ్దిదారులు తెలుపగా,వెంటనే లబ్దిదారుల ఖాతాలలో బిల్లులు మంజూరు చేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



ఇందిరమ్మ ఇళ్ళకు విద్యుత్ కనెక్షన్,మిషన్ భగీరథ నీటి సరఫరా వంటి సదుపాయాలను సత్వరమే కల్పించాలని ట్రాన్స్కో ఏ.ఈ ముఖ్తార్ ను,ఆర్.డబ్ల్యు.ఎస్ డీ.ఈ రాకేష్ లకు సూచించారు. ప్రారంభోత్సవాల నాటికి,ఏ ఒక్క చిన్న పని కూడా పెండింగ్ లో లేకుండా,అన్ని వసతులు అందుబాటులో ఉండాలన్నారు.ఇళ్ళ ఆవరణలో ఖాళీ స్థలం ఉన్న చోట పూలు,పండ్ల మొక్కలు నాటించాలని అన్నారు.ఇళ్ళ నిర్మాణాలకు ముందుకు రాని వారి స్థానంలో,అర్హులైన ఇతర లబ్దిదారులను గుర్తించాలని అధికారులకు సూచించారు. కాగా, ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల విషయంలో అనవసర ఆడంబరాలకు పోయి అప్పుల ఊబిలో కూరుకుపోకూడదని ఈ సందర్భంగా కలెక్టర్ లబ్దిదారులకు హితవు పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ,జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో మొదటి విడతలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు తుది దశకు చేరుకున్నాయని,ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి త్వరలోనే వాటికి ప్రారంభోత్సవాలు చేయడం జరుగుతుందని తెలిపారు. జైతాపూర్ లో 15 ఇండ్లు ఇప్పటికే పూర్తయ్యాయని, వారం రోజుల్లో వాటికి ప్రారంభోత్సవాలు చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్దిదారులు అందరూ వెంటనే నిర్మాణాలను చేపట్టి త్వరితగతిన పూర్తి చేసుకోవాలని, ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు.కలెక్టర్ వెంట జిల్లా గృహ నిర్మాణ సంస్థ పీ.డీ పవన్ కుమార్,నివర్తి,స్థానిక అధికారులు ఉన్నారు.

## గోకవరం లో ఘనంగా 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



గోకవరం ఆగస్టు 19 గోదావరి : గోకవరం నేటి శుభోదయ::: గోకవరం మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శాంతిబాబు ఆధ్వర్యంలో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ది గోకవరం ప్రెస్ క్లబ్ భవనంలో మండల ఫోటోగ్రాఫర్స్ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా ఫోటోగ్రఫీ సృష్టికర్త లూయిస్ జాక్విస్ మండ్ డాగురె జన్మదినాన్ని పురస్కరించుకుని, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ ఫోటో గ్రాఫర్స్ మాట్లాడుతూ ప్రతి ఫోటోగ్రాఫర్ ఫోటోగ్రఫీలోని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, యూనియన్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ వంతు సహాయసహకారాలు అందించి,అందరూ ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ కస్టమర్స్ తో సొంత బంధువులుగా కలిసిమెలిసి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్స్ బాలు స్టూడియో బాలు, సూరిబాబు, అరసాల మోహన్, గంధం బుజ్జి, తోలేటి రామ్ ప్రసాద్ లను ఎస్పీ పిక్సెల్స్ పవన్ చేతుల మీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోకవరం మండలం ఫోటోగ్రాఫర్స్ సన్నపు శాంతి బాబు, వైస్ ప్రెసిడెంట్ శివ, మాజీ ప్రెసిడెంట్ పల్లెల కొండలు, సెక్రెటరీ లావరాజు, మాజీ సెక్రెటరీ సతీష్,జాయింట్ సెక్రెటరీ రత్నరాజు, మాజీ ట్రెజరర్ స్టూడియో రాజ్, గౌతమ్ స్టూడియో సతీష్, కార్తికేయ స్టూడియో, అసోసియేషన్ కార్యవర్గం మరియు గోకవరం మండల ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై రాసిన పాట విడుదల చేసిన డిఎంహెచ్వో బి.రాజశ్రీ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 19(నేటి శుభోదయ): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వర్షాకాలంలో సంభవించే సీజనల్ వ్యాధుల పై ప్రజల్లో అవగాహన కొరకు వ్రాసిన పాటను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని బి.రాజశ్రీ చేతుల మీదుగా డిఎంహెచ్వో కార్యాలయంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజల్లో విస్తృత అవగాహన కొరకు రాసిన పాట చాలా బాగుందని హర్షం వ్యక్తం చేశారు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఈ పాటను వినిపించి ప్రతి ఆశ కార్యకర్త అవగాహన కలిగించాలన్నారు ఈ సందర్భంగా పాట రాసిన డిప్యూటీ డెమో నాగలక్ష్మి పాట పాడిన స్వామీ,సులోచన ఈ పాటకు నృత్యాన్ని చేసిన ఆశా కార్యకర్తలను ఈ సందర్భంగా అభినందించారు ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్,డిఎస్ఓ నాగరాజు ఏవో రాజేశ్వర్, ఘనపూర్ వెంకటేశ్వర్లు,వేణుగోపాల్,వినయ్, సూర్యనారాయణ,నాగరాజు సందీప్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## వి.ఆర్.పురం మండల ప్రజలకు విజ్ఞప్తి..

### వి.ఆర్.పురం మండల పోలీస్ శాఖ వారి హెచ్చరిక..



వి.ఆర్.పురం, ఆగస్టు 19(నేటి శుభోదయ ప్రతినిధి ) : వి.ఆర్.పురం,మండల ప్రజలకు విజ్ఞప్తి బుధవారం, గురువారం, అధిక వర్షపాతం నమోదు అయ్యే అవకాశాలు ఉన్నందున వ్యవసాయ కూలీలు, వాగులు దాటరాదని పోలీస్ స్టేషన్ ఎస్సై సంతోష్ కుమార్, వారు తెలియజేశారు.రెండు తెలుగు రాష్ట్రాలలో ఎడతెరిపి లేని వర్షాలు కురవడంతో వాగులు వంకలు , పొంగి పొర్లడంతో రహదాలకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. మండలంలోని రాజుపేట కాలనీ, వడ్డీ గూడెం కాలనీ, వడ్డీ గూడెం, బీసీ కాలనీ, వి.ఆర్.పురం , సీతంపేట,తదితర గ్రామాలు ప్రజలు రైతులు, వ్యవసాయ కూలి పనులకు, కూలిపోయిన అన్నవరం వంతెనపై వ్యవసాయకూలి నిమిత్తం ప్రయాణించరాదని ఎస్సై సంతోష్ కుమార్, హెచ్చరిక.జారీ చేశారు. అలాగే మండలంలోని ఆటో యూనియన్ లోని డ్రైవర్లు వ్యవసాయ కార్మికులను వంతెన అవతలకు,ఇవతలకు దాటించరాదని ఎస్సై హెచ్చరిక జారీ చేశారు. జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు.

## సుల్తాన్ పల్లి,కే.బి దొడ్డి గ్రామాల కలుపు వంతెనకు

# ప్రత్యేక నిధులు మంజూరు:దండు ఇస్తారి





రాజేంద్ర నగర్,ఆగస్టు19(నేటి శుభోదయ): సుల్తాన్ పల్లి కే.బి దొడ్డి గ్రామాల మధ్యలో ఉన్నా ఏంటేరు వాగు పైన బ్రిడ్జ్ (వంతెన)వేసేందుకు మాజీ సర్పంచ్ దండు ఇస్తారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సూచనల మేరకు బ్రిడ్జ్ ఎస్టిమెషన్ వేయడం జరిగిందని సుల్తాన్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ దండు ఇస్తారి తెలిపారు.మంగళవారం శంషాబాద్ మండలం సుల్తాన్ పల్లి హనుమాన్ దేవాలయం నుంచి బైండ్ల యాదయ్య పొలం వరకు దాదాపు 850 ఫీట్ల బ్రిడ్జ్ నీ వేసేందుకు ప్రయత్నిస్తున్నాం అని అన్నారు.దానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అధికారులను ఆదేశించడంతో మండల పంచాయతీ రాజ్ శాఖ అధికారులు డిఇ,ఏఇ విచ్చేసి పరిశీలించడం జరిగిందన్నారు.అనంతరం ఎంత పొడవైనా వంతెన కావాలో కొలుతలు కొలవడం జరిగిందన్నారు.ఈ ఎస్టిమెషన్ ను అధికారులు సీఎం క్యాపు కార్యాలయానికి పంపిస్తాము అని తెలిపారు.ప్రభుత్వం ఈ వర్షాల,వరదల కారణంగా పాడైపోయిన రోడ్ల కోసం ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందన్నారు.ఈ ఫండ్ లో నుండి మన ఊరి కి బ్రిడ్జ్ వేసేందుకు నిధులు కేటాయించాలని ఈ ఎస్టిమేషన్ తోపాటు కొలతలు పంపియడం జరిగిందన్నారు.మన ఊరికి ఈ బ్రిడ్జ్ మంజూరు కావాలి అని మనమందరం మంచి పనసుతో కోరుకుందాం.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ గౌడ్,కారోబార్ బాలరాజ్,ఎల్గని ప్రభాకర్ గౌడ్,జి.మల్లికార్జున్,శివ గౌడ్,బిష్మ గౌడ్,దండు శివకుమార్ చందు,చాకలి సతయ్య,అచిత్ కుమార్,అశోక్,మహేందర్ రెడ్డి,బైండ్ల యాదయ్య,కావాలి నర్సింహా,కోసిక యాదయ్య,దశరథ తదితరులు పాల్గొన్నారు.

## మార్వాడీల వల్ల స్థానిక వ్యాపారస్తులకు జీవనోపాధి కరువైంది

### టిడిపి సీనియర్ నాయకులు, జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు బత్తుల సత్తిబాబు ఆవేదన



గోకవరం నేటి శుభోదయ:::: దేశంలో బడా కంపెనీలను మార్వాడిలు గుప్పెట్లో బంధించారని, దొడ్డి దారిన కంపెనీలు మార్వాడీలకు తక్కువ రేటుకి సరుకున అందించడం వలన తరతరాల నుండి వ్యాపారాన్ని వృత్తిగా చేసుకొని జీవనం కొనసాగిస్తున్న ఆంధ్ర ఆర్యవైశ్యులకు, మిగతా వ్యాపారస్తులకు మార్వాడిల వల్ల ఉపాధి కరువైందని రాజమహేంద్రవరం ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు, మండల వర్తక అధ్యక్షులు, టిడిపి సీనియర్ నాయకులు బత్తుల సత్తిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో అందరూ భారతీయులమేనని కంపెనీలు మాత్రం ప్రాంతీయత (మార్వాడి) ప్రామాణికంగా చేసుకొని ఇతర రాష్ట్రాలను దెబ్బతీస్తుందన్నారు.మార్వాడీలకు వస్తున్న వ్యాపార మార్జిన్ స్థానిక వ్యాపా వ్యాపారస్తులకు రావడంలేదని తద్వారా, స్థానిక వ్యాపారస్తులు మార్వాడీలతో పోటీ పడలేక వెనుక వెనుకబాటుకు గురికాక తప్పడం లేదన్నారు. ఆంధ్రలో ఇదే పరిస్థితి కొనసాగితే ఎప్పటినుంచో వ్యాపారం జీవనోపాధిగా చేసుకుంటున్న స్థానిక వ్యాపారస్తులు కూలీలుగా మారే ప్రమాదం తప్పదున్నారు. మార్వాడిల వల్ల స్థానిక సాంప్రదాయ వ్యాపారం మనుగడకే పేరు ప్రమాదన్నారు. ఎక్కువ మార్జిన్ తో వ్యాపారం మొదలెడుతున్న మార్వాడీలు అద్దెలు ఎక్కువగా పెంచేసి, ఇక్కడ సొంతంగా ఆస్తులు పోగేసుకుంటున్నారని, వీరితో స్థానిక వ్యాపారస్తులు అద్దెలు కట్టలేక వ్యాపారాలు వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపై జిల్లా వర్తక సంఘం యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి, ప్రత్యేక కార్యచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. వర్తక సంఘం సంక్షేమం కోసం పోరాటం చేస్తామన్నారు.

## సెప్టెంబర్ 9 లోపు పెంచే పెన్షన్ విషయం తేల్చాలి

### అందే రాంబాబు వి హెచ్ పిఎస్ జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఆగస్టు19: యాచారం మండల పరిధిలోని వి హెచ్ పిఎస్ జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ రాంబాబు మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం పింఛన్ పెంపు పై స్పష్టత రావాలి, వికలాంగుల పింఛన్ వితంతువుల పింఛన్ సెప్టెంబర్ 9 లోపు పెంచాలి. వృద్ధులకు,వితంతువుల, వికలాంగులకు, పెన్షన్ పెంచుతా అని చెప్పిన మాట నిలబెట్టుకోవాలి,



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఎన్నో, వికలాంగులు, వృద్దులు, వితంతువుల, పింఛన్ పెంచుతా అన్నారు, 2 వేల పింఛన్ ను 4 వేలు చేస్తామన్నారు, 4 వేల పింఛన్ను, 6 వేలు చేస్తామన్నారు, మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సెప్టెంబర్ తొమ్మిదిలోగా పెంచుతున్న పెన్షన్ పెంచకపోతే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెడతాం, ఈ కార్యక్రమంలో నరేంద్ర మాదిగ ఎమ్మెస్ పి జాతీయ నాయకులు, ఇంజన్ వెంకట్ స్వామి తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్, పేరిల్ల ఎలీషా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అదేవిధంగా ఎమ్మార్పీఎస్ యాచారం మండల అధ్యక్షులు మూలి మహేష్, ఉపాధ్యక్షులు మంద లింగం, అధికార ప్రతినిధి మస్కు యాదగిరి, ప్రధాన కార్యదర్శి కందుకూరి కొండల్ అదేవిధంగా మాదిగ సోదరులు వికలాంగుల సోదరులు మండల ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున మహాసభలో పాల్గొన్నారు.

## వన్ టౌన్ డీఎస్పీ అబ్దుల్ అజీజ్ పాత గుంటూరు సీఐ,

# వినాయక చవితి కమిటీ సభ్యుల మీటింగ్



నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: వినాయక చవితి పండుగ సందర్భంగా ఈస్ట్ డి.ఎస్.పి అయినా అబ్దుల్ అజీజ్ మరియు పాత గుంటూరు సిఐ అయినా కె. వెంకటప్రసాద్ పాత గుంటూరు పోలీస్ స్టేషన్ నందు వినాయక చవితి పండుగ సందర్భంగా విగ్రహాలు ఏర్పాటు చేసే కమిటీ మెంబర్స్ ను పిలిపించి వారితో మీటింగ్ ఏర్పాటు చేసి వినాయక పందిళ్ళ వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, గొడవలు జరగకుండా 24 గంటలు ఒక వ్యక్తి ఉండాలి అని వినాయక నిమజ్జన పూర్తి అయ్యేంతవరకు ఊరేగింపు అయ్యేంతవరకు కమిటీ మెంబర్స్ బాధ్యత వహించాలని సూచనలు ఇచ్చినారు. వినాయక చవితి పండుగ ఎటువంటి గొడవలు లేకుండా జరుపుకోవాలని పాత గుంటూరు సిఐ తెలియజేశారు. వినాయక చవితి పండుగకి వినాయక విగ్రహం పెట్టుటకు పోలీసు వారి అనుమతి తప్పకుండా తీసుకోవాలని తెలియజేశారు.



## యువనేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

### మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 19:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలం బాచుపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు ఎగిరి శెట్టి, నరేష్, జన్మదిన సందర్భంగా మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నిమర్యాదపూర్వకంగా కలిసి దీవెనలు అందుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాలువాతో సత్కరించి, స్వీట్లు అందజేస్తూ నరేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, యువజన విభాగం కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇల్లందు మాంటిస్సోరి స్కూల్ చిన్నారుల జీవితాలతో చెలగాటం

## విద్యా శాఖ నిద్రాణం, యాజమాన్యం దోపిడీ

ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు మాంటిస్సోరి స్కూల్ విద్యా దీపం వెలగాల్సిన చోట, చిన్నారుల జీవితాలపై చీకటి కమ్ముకుంటోంది. జోరు వానలకు కుప్పకూలే శిథిల గోడలు, చెరువులను తలపించే తరగతి గదులు,



ప్రమాదం పొంచి ఉన్న వాతావరణం ఇదీ ఈ స్కూల్ దారుణ చిత్రం. స్కూల్ యాజమాన్యం లాభాల దాహంతో చిన్నారుల భద్రతను బలి పెడుతుంటే, విద్యా శాఖ చేతులు కట్టుకుని చూసీ చూడనట్టు మౌనంగా ఉంది. ఒకవేళ ఈ గోడలు కూలి, చిన్నారులపై పడితే ఎవరు బాధ్యులు? నిర్లక్ష్యపు ప్రభుత్వమా? నిద్రాణమైన జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ)నా? లేక డబ్బు దాహంతో దోపిడీ చేస్తున్న స్కూల్ యాజమాన్యమా? “విద్య మనిషిని మలచాలి, కానీ మట్టిలో కలపకూడదు!” అనే సూక్తిని ఈ స్కూల్ యాజమాన్యం



గుండెల్లో దించుకోవాలి. తల్లిదండ్రులు తమ బిడ్డలను జ్ఞాన దీపంగా మలచాలని స్కూల్‌కు పంపితే, అక్కడ చెరువుల్లో ముంచే దుస్థితి! “చదువు చెప్పే చోట చావు పొంచి ఉంటే, ఇది విద్యా గుండా నా, దోపిడీ గుండా నా?” అని తల్లిదండ్రులు ఆగ్రహంతో ప్రశ్నిస్తున్నారు. స్కూల్ భవనం శిథిలావస్థలో ఉంది, వర్షాకాలంలో నీరు చేరి తరగతి గదులు కొలనులను తలపిస్తున్నాయి. ఇటువంటి పరిస్థితిలో పిల్లలను స్కూల్‌కు పంపడం తల్లిదండ్రులకు గుండెల్లో గునపంలా గుచ్చుకుంటోంది. విద్యా శాఖ నిర్లక్ష్యం ఈ దుస్థితిని మరింత దిగజార్చింది. “చూసీ చూడనట్టు ఉంటే, చిన్నారుల జీవితాలు చితిలో కలుస్తాయి” అనే సూక్తి విద్యా శాఖకు సరిగ్గా సరిపోతుంది. స్కూల్ భవనాలను తనిఖీ చేయడం, భద్రతా ప్రమాణాలను అమలు చేయడంలో విద్యా శాఖ ఘోరంగా విఫలమైంది. డీఈఓ ఈ సమస్యను పట్టించుకోక, తల్లిదండ్రుల ఆందోళనలను లెక్కచేయక, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. “అధికారం ఉన్నవాడు నిద్రపోతే, అమాయకుల జీవితాలు ప్రమాదంలో పడతాయి” అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### తల్లిదండ్రులకు హెచ్చరిక

మీ బిడ్డల జీవితాలతో యాజమాన్యం దొంగాట ఆడుతోంది! లాభాల దాహంతో చిన్నారుల భద్రతను బలి చేస్తున్న ఈ స్కూల్‌ను నిలదీయండి! “జ్ఞానం దీపం, కానీ శిథిల గోడలు చావు రీపర్!” ఈ నిర్వాకాన్ని ఎదిరించకపోతే, రేపు మీ బిడ్డల జీవితాలు ప్రమాదంలో పడతాయి. విద్యా శాఖ నిద్రాణంగా ఉంటే, యాజమాన్యం దోపిడీ చేస్తుంటే, తల్లిదండ్రులు మౌనంగా ఉండడం పాపం పాలు పోసినట్టే. స్కూల్ యాజమాన్యం, విద్యా శాఖను నిలదీసే సమయం ఆసన్నమైంది. “నీడ లేని చెట్టు క్రింద ఆశ్రయం ఉండదు” అన్నట్టు, ఈ నిర్లక్ష్యం తీరని విషాదాన్ని తెచ్చిపెడుతుంది. చిన్నారుల జీవితాలతో చెలగాటం ఆపండి! ఇప్పటికైనా విద్యా శాఖ మేల్కొని, స్కూల్ యాజమాన్యాన్ని కట్టడి చేయాలి, లేకపోతే ఈ దోపిడీ దొంగల చేతిలో చిన్నారుల భవిష్యత్తు చితిలో కలిసిపోతుంది!

## దొంగతనం జరిగిన ఎటిఎం సెంటర్ స్థలాన్ని

# పరిశీలించిన పోలీస్ కమిషనర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 19(నేటి శుభోదయ): మంగళవారం తెల్లవారుజామున 3వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చంద్రశేఖర్ కాలనీలో ఎస్బిఐ బ్యాంక్ ఎటిఎంలో గుర్తు తెలియని నేరస్తులు గ్యాస్ కట్టర్ తో ఏటీఎంలో ప్రవేశించి దొంగతనం కొరకు ప్రయత్నం చేయగా అలర్ట్ మెసేజ్ అందుకున్న 3వ టౌన్ పోలీసులు సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకోగా వారు ఈకో వ్యాన్లో పారిపోయి పాల్ద గ్రామ శివారులో వ్యాన్ వదిలేసి పారిపోయారు. ఈ సంఘటన స్థలాన్ని ఏటీఎం సెంటర్ ను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,ఐపిఎస్.,సందర్శించి,నేరం జరిగిన విధానాన్ని పరిశీలించి ఎస్పై హరిబాబు,సిఐ శ్రీనివాస్ రాజు లకు సూచనలు ఇచ్చి వీలైనంతవరకు త్వరగా నేరస్తులను పట్టుకోవాలి అని ఆదేశించారు.క్లూస్ టీం,సిసిఎస్ టీం అధికారులకు కేసు పరిశోధనకు సంబంధించి తగు ఆదేశాలు జారీ చేసినారు.

## అభయ అంజనేయ స్వామి సన్నిధిలో... శ్రీ పాల్ కి సన్మానం

### జర్నలిస్టు శ్రీపాల్ కి తంగడపల్లి లో అభయ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ ఘన సన్మానం



( నేటి శుభోదయ ప్రతినిధి చేవెళ్ల ఆగస్టు 19:): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో నూతనంగా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం ఆలయం కొరకు కృషిచేసిన వాస్తవం దినపత్రిక జర్నలిస్ట్ శ్రీపాల్ ను ఆలయ కమిటీ నిర్వాహకులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈకార్యక్రమంలో తంగడపల్లి మాజీ సర్పంచ్ అనూష సత్తయ్య గౌడ్, ఎక్స్ మాజీ సర్పంచ్ షాబాద్ రాములు గౌడ్ చంద్రయ్య గౌడ్ గోపాల్ రెడ్డి మల్లవాద రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖాన,ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్

### పాస్ బుక్ లేకున్నా... పంట సాగు చేస్తున్న రైతులకు ఎరువులు పంపిణీ చేయాలని ఆదేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 19(నేటి శుభోదయ): ఎడపల్లి మండలం జైతాపూర్, తానాకలాన్ గ్రామాలలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జైతాపూర్ గ్రామంలోని పల్లె దవాఖానాను సందర్శించిన కలెక్టర్,ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.రూర్బన్ పథకం కింద నూతనంగా నిర్మించిన పల్లె దవాఖాన భవనానికి విద్యుత్ వసతి లేకపోవడాన్ని గమనించి, తక్షణమే విద్యుత్ సౌకర్యం అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. రూ.లక్షల నిధులు వెచ్చించి నిర్మించిన భవనాలకు చిన్నచిన్న సదుపాయాలు కల్పించే విషయంలో తాత్సారం చేయడం వల్ల అసౌకర్యం ఏర్పడుతుందని అన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకుని అన్ని ప్రభుత్వ నూతన భవనాలకు పూర్తి స్థాయిలో వసతులు అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ జరపాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులకు సూచించారు.అనంతరం కలెక్టర్ తానాకలాన్ గ్రామంలోని సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేశారు.గిడ్డంగిలో నిలువ ఉన్న ఎరువులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుత ఖరీఫ్ తరహాలోనే వచ్చే యాసంగి సీజన్ కు సంబంధించి కూడా ఎరువుల కొరత తలెత్తకుండా రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు పంపిణీ జరిగేలా ఇప్పటినుండే ప్రణాళికాబద్దంగా వ్యవహరించాలని నిర్వాహకులకు సూచించారు. ఒకవేళ పట్టా పాస్ పుస్తకాలు లేని రైతులు ఎవరైనా పంటలు సాగు చేస్తుంటే,వారికి కూడా ఎరువులు పంపిణీ చేయాలని ఆదేశించారు.అయితే,వారు పంటలు వేశారా లేదా అన్నది పక్కాగా నిర్ధారించుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా యూరియా,ఇతర ఎరువుల కొరత లేదని,రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## ఓం శక్తి నగర్ కాలనీ బీరప్ప టెంపుల్ నూతన కమిటీ ఎన్నిక



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఆగస్టు 19: ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలో ఏం శక్తి నగర్ కాలనీ బీరప్ప టెంపుల్ నూతన కమిటీ ఎన్నుకున్నారు. కాలనీ మాజీ అధ్యక్షులు కొర్ర భాస్కర్ నాయక్, గాధల శ్రీనివాస్ సమక్షంలోఎన్నిక జరిగింది ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఆకుల ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. అధ్యక్షులుగా యంపల్లా రవీందర్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా దుగ్గి మల్లికార్జున్, చీమర్ల సురేష్, జనరల్ సెక్రెటరీగా కొప్పుల కృష్ణ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా నక్క వెంకటగిరి యాదవ్ ట్రెజరర్ గా, వర్ల రాజు నాయక్ ప్రచార కార్యదర్శిగా ,ఎంపల్ల శ్రీకాంత్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా జైపాల్, దేవేందర్ తదితరులను ఎన్నుకున్నారు.

# వైభవంగా ఈదమ్మ తల్లి బోనాలు

### వెల్జాల్ గ్రామంలో ప్రారంభమైన బోనాల పండుగ



నేటిశుభోదయ/తలకొండపల్లి: రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం మండలం వెల్జాల్ గ్రామంలో వైభవంగా ఈదమ్మ తల్లి బోనాల నిర్వహించడం జరిగింది.మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి,మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ఇరువురు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి వైభోవంలో బోనాల పండుగకు



ప్రత్యేక స్థానం ఉందని. బోనం రూపంలో అమ్మవారిని కోలవడం మన సంస్కృతి సంప్రదాయమని చెప్పడం జరిగింది. ప్రజలు అందరూ పాల్గొని గ్రామములోని మహిళలు అందరూ కలసి బోనాలు ఎత్తుకొని ఈదమ్మకు మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామం నడిబొడ్డున బొడ్రాయి మహారాజ్ చుట్టు బండ్లు, బోనాలు అంగరంగ వైభవంగా కనుల పండుగగా గ్రామంలో తిరుగుతూ అమ్మవారి సన్నిధికి చేరి మొక్కులు సమర్పించుకున్న భక్తులు .గ్రామ కార్యదర్శి శరత్ కుమార్ దగ్గరుండి బోనాల పండుగ కార్యక్రమాలు నిర్వహింరు.ఈ కార్యక్రమములో కార్యదర్శి శరత్ కుమార్,మాజీ ఉపసర్పంచ్ అజీజ్,నాయకులు ఏ నరేందర్ గౌడ్ ,ఎస్ శ్రీనివాస్ రెడ్డి,గోపాల కృష్ణ, ఎస్ విజయ్ కుమార్, జి శ్రీరామ్ , టి కృష్ణయ్య గౌడ్, ఏ పెంటయ్య గౌడ్,ఎస్.సంపత్,ఏ మల్లేష్‌గౌడ్,ఎం శ్రీను,టీ లచ్చయ్య గౌడ్, జి.ఆంజనేయులు,శ్రీనివాసులు, లింగం,మల్లేష్, జి రవి,రాఘవేందర్ గౌడ్, బి కృష్ణయ్య, సిహెచ్ రాము,సిహెచ్ లక్ష్మణ్,మారుతి, గ్రామ పెద్దలు యువకులు మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మా.. కాపాడమ్మా

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### ఘనంగా కేశంపేట చర్ల మైసమ్మ బోనాలు

### బోనాల వేడుకల్లో ఎమ్మెల్యే అదిరిపోయే స్టెప్పులు



(నేటి శుభోదయప్రతినిధి షాద్ నగర్ ఆగస్టు 19) : రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కేశంపేట్ మండల కేంద్రంలో....మైసమ్మ తల్లి మమ్మల్ని కాపాడు తల్లి అంటూ చర్ల మైసమ్మకు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మొక్కుకున్నారు. కేశంపెట గ్రామంలో చర్ల మైసమ్మ తల్లి బోనాల సందర్భంగా ఆ తల్లిని దర్శించుకొని ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం కేశంపేట మండల కేంద్రంలో జరిగిన బోనాల కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితర పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్న అనంతరం బోనాల వేడుకల సందర్భంగా డప్పు వైద్యాల మధ్య పోతురాజుల సందడితో ఎమ్మెల్యే భక్తుల కోరిక మేరకు నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..అమ్మవారి ఆశీస్సులతో నియోజక వర్గంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది. అనంతరం పోతురాజులతో కలిసి చిందులు వేస్తూ నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు గూడవిరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వరప్ప మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబార్ అలీ ఖాన్ నేతలు చెంది తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, ఇబ్రహీం, శ్రీకాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి ,అందే మోహన్ ముదిరాజ్, గిరి యాదవ్, అనసూయ నర్సింలు, పర్వతాలు, రూప్ల నాయక్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..



## రాచపల్లి పిహెచ్సి లో సమయపాలన పాటించని వైద్యులు..

### ఆసుపత్రి వద్ద పడి గాపులు కాస్తూ పేషెంట్లు



కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు, ఆగస్టు 19 (నేటి శుభోదయ) కాకినాడ జిల్లా: ప్రత్తిపాడు మండలం రాచపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ఘటన మంగళవారం జరిగింది. వ్యాధులు సీజన్ కావడంతో ఆసుపత్రికి వచ్చే రోగులకు ముందస్తు జాగ్రత్తలు చెప్పాల్సిన వైద్యులు జ్వరాలతో వచ్చిన వారికి అందుబాటులో లేకుండా ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం జరిగిందని పరిసర గ్రామాల నుంచి వైద్యం కోసం వచ్చిన రోగులు తెలిపారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు తో ఆసుపత్రికి వృద్ధులు, పిల్లలతో వైద్యం కోసం వచ్చిన వారు వైద్యం కోసం గంటల తరబడి వేచి చూడాల్సి వచ్చింది. ఆసుపత్రిలో ఉన్న సిబ్బందిని డాక్టర్ కోసం అడగగా డాక్టర్ మీటింగ్ లో ఉన్నారని మందులు తీసుకుని వెళ్లాలని సిబ్బంది రోగులకు సూచించినట్టు తెలిపారు. ఈ వ్యవహారంపై ఉన్నత స్థాయి వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని ఆసుపత్రికి వచ్చే రోగులకు డాక్టర్లు సమయపాలన పాటించి వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు



## తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఆంగ్ల విభాగంలో గోల్డి బల్బీర్ కౌర్ కు డాక్టరేట్ ప్రధానం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 19(నేటి శుభోదయ): తెలంగాణ యూనివర్సిటీ ఆంగ్ల విభాగంలో పరిశోధక విద్యార్థి గోల్డిబల్వీర్ కౌర్ తన పరిశోధనను కాకతీయ విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ వి.శ్రీనివాస్ పర్యవేక్షణలో 'ద ఇమేజ్ ఆఫ్ న్యూ వుమెన్ స్టడీ ఆఫ్ శోభడీ సెలక్ట్ నావెల్స్' అనే అంశంపై పూర్తి చేసింది.మంగళవారం జరిగిన మౌఖిక పరీక్షకు ఎక్స్టర్నల్ ఎగ్జామినర్ గా ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ జి.తిరుపతి కుమార్ ఆన్లైన్లో హాజరైనారు. ప్రొఫెసర్ జి.తిరుపతి పరిశోధకురాలు గోల్డి బల్బీర్ పరిశోధించి విశ్వవిద్యాలయానికి సమర్పించిన సిద్ధాంత గ్రంథంలో అభ్యుదయ స్త్రీవాదం,లింగ సమానత్వం,కుటుంబా ఆర్థిక రాజకీయ స్వావలంబన పై సమగ్రంగా విశ్లేషణ ఉందని ఇది సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని పరిశోధకురాలను అభినందించారు.ఈ బహిరంగ మౌఖిక పరీక్షకు డీన్ ప్రొఫెసర్ లావణ్య,విభాగాధిపతి డాక్టర్ కెవి రమణ చారి,చైర్ పర్సన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ డాక్టర్,పి.సమత,డాక్టర్ ఎల్.జోష్నా,డాక్టర్ ఎన్.స్వామి రావు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్ సందర్శించిన సిపి

### గణేష్ నవరాత్రి ఉత్సవాలు సజావుగా జరిగేలా చర్యలు

### రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝూ



మంథని/రామగుండం, ఆగస్టు - 19 (నేటి శుభోదయ) : రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ మంగళవారం సిసిసి నస్పూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలిమచడంతో పాటు, స్టేషన్ భౌగోళిక పరిస్థితులు, సిబ్బంది పనీతీరు, స్టేషన్ పరిధిలో అధికంగా నమోదయ్యే కేసుల వివరాలతో పాటు, గ్రామాల వివరాలను పోలీస్ కమిషనర్ సంబంధిత స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ సిబ్బందితో మాట్లాడి రికార్డ్ లను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పెండింగ్ కేసులపై సీపీ ఆరా తీయడంతో పాటు నేరాల నియంత్రణ కు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకొన్నారు. రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని సూచనలు చేశారు.సిపి వెంట మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్, మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, మంచిర్యాల రూరల్ సీఐ అశోక్ కుమార్ ,సిసిసి నస్పూర్ ఎస్ఐ ఉపేందర్ ఉన్నారు.

## ఎంపీ రఘురాం రెడ్డి, ఇతర సభ్యుల నిరసనలతో

### తెలంగాణకు యూరియా కేటాయింపులపై కేంద్రంలో కదలిక

### వెంటనే 62 వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందజేస్తామని ప్రకటన

### కేంద్ర ఎరువుల శాఖ మంత్రి నడ్డాను కలిసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, ఇతర సభ్యులు



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రానికి యూరియా నిల్వల సరఫరాలో అన్యాయం జరుగుతోందని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఇతర తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్ ఆవరణ వద్ద కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రాతో మంగళవారం నిర్వహించిన నిరసన కార్యక్రమం, గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తులతో కేంద్ర ప్రభుత్వంలో కదలిక వచ్చింది. ఈ క్రమంలో తాజాగా ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, ఇతర సభ్యులు కేంద్ర ఎరువుల శాఖ మంత్రి జేపీ. నడ్డాను కలిసి తెలంగాణలో ఎరువులు అందక రైతులు ఇబ్బంది పడుతున్న తీరును వివరించగా స్పందించి 62,000 మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి ఇస్తామని హామీ ఇచ్చారు. ఇందులో 14 వేల మెట్రిక్ టన్నులు వెంటనే పంపించామని ఒకటి రెండ్రో జుల్లో తెలంగాణకు చేరుతాయని, ఆ తర్వాత మిగతా నిల్వలు పంపిస్తామని స్పష్టం చేశారు.

## ఫోటో మధుర జ్ఞాపకం

### సృష్టిని బందించేది ఫోటో

### ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునకొల్లు నీరజ






ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో 186 వ వరల్డ్ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మంగళవారం భక్త రామదాసు క్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటో కాంపిటేషన్ నిర్వహించారు పొందిన వారికి బహుమతులు మేయర్ నీరజ అందజేశారు. ఈ



సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేసి సుమారు 150 మంది ఫోటోగ్రాఫర్లు రక్తదానం చేశారు. ఫోటోగ్రఫీ పితామహ డగురే ఫోటోకి నివాళుల అర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫోటో అనేది ప్రతి వ్యక్తి జీవితంలో ఓ



మధుర జ్ఞాపకం అని చిన్ననాటి జ్ఞాపకాలను బంధించే అద్భుత కళ ఫోటో కే ఉందని ఆమె కొనియాడారు. ప్రపంచం సామాజిక మాధ్యమాలతో పోటీ పడుతుంది తరుణంలో ఫోటోకి చాలా గొప్ప ఆవశ్యకత ఉందని మేయర్ అన్నారు. జిల్లాలో సీనియర్ ఫోటోగ్రాఫర్లకు సన్మానించారు. ఈ కార్యక్రమంలోకార్పొరేటర్ కమర్తపు మురళి ,ఖమ్మం జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అధ్యక్షుడు మారగాని వెంకట్, ఎల్ ఈ డి రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు కన్నెగుండ్ల అశోక్, ప్రధాన కార్యదర్శి పిన్ని కనకారావు కోశాధికారి నిరుడు తిరుపతిరావు, సీనియర్ ఫోటోగ్రాఫర్లు వేముల నాగరాజు, వేముల నరసింహారావు, హరినాథ్, తిరుమల రావు , ఖమ్మం నగర బాధ్యులు రఘు, బాబా, రంజిత్ అన్ని మండలాల పిఎస్టీలు శాశ్వత సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలో కొనసాగుతున్న మూడవరోజు పిజి పరీక్షలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 19(నేటి శుభోదయ) : తెలంగాణ యూనివర్సిటీలో మూడవరోజు పీజీ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగాయి. మంగళవారం జరిగిన ఎం.ఏ/ ఎం కాం/ ఎం.ఎస్సీ / ఎంబీఏ/ ఎల్.ఎల్.బి /ఇంటగ్రేటెడ్ పీజీ కోర్సుల రెండవ,నాల్గవ సెమిస్టర్ పరీక్షలకు ఉదయం 1898 మంది విద్యార్థులకు గాను 1815 మంది విద్యార్థులు హాజరైనారు 82 మంది విద్యార్థులు గైరాజరు కాగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆర్మూర్ లో ఒకరు డిబార్ అయినారు.మధ్యాహ్నం జరిగిన బి.ఎడ్/ బి.పి ఎడ్ పరీక్షకు 1350 మంది విద్యార్థులకు గాను 1319మంది విద్యార్థులు హాజరైనారని 31మంది విద్యార్థులు గైరాజ రైనారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఘంటా చంద్రశేఖర్ తెలిపారు.

## సిరికొండ మండల వినాయక మండపాల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 19(నేటి శుభోదయ): మంగళవారం సిరికొండ ఎస్ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో మండల పరిధిలో గల గణేష్ మండపాల ఆర్గనైజర్స్ సుమారు 200 మందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశం లో చేయవలసినవి,చేయకూడనివి వాళ్లకు సూచన చేయడం జరిగింది.ప్రతీ సంవత్సరం అందాజ 160 విగ్రహాలు పెట్టడం జరుగుతుంది కావున ఈ 160 విగ్రహాలు కూడా ఆన్లైన్ చేయాలి అని సూచించారు.పోలీసు వారు సూచించిన సూచనలు: వినాయకుని పెట్టుకునే క్రమంలో కంపల్సరిగా ఆన్లైన్ చేసుకోవాలి అని సూచించారు.ఈ మీటింగ్ లో విగ్రహాలు ఎక్కడ పెడతారో వాటి ఇన్చార్జి కు సంబంధించిన డీటెయిల్స్ ఇవ్వాలని,అలాగే ఆ విగ్రహాల దగ్గర నైట్ ఎవరైనా ఇద్దరు పడుకోవాలని,పవర్(కరెంట్ )కు సంబంధించింది ఎలక్ట్రిసిటీ ఏఈ ద్వారా పర్మిషన్ తీసుకొని కరెంటు పెట్టుకోవాలని,పవర్ కనెక్షన్ పెట్టేటప్పుడు జాగ్రత్త పాటించాలని,ఎట్టి పరిస్థితుల్లో డీజే పెట్టుకోకూడదని,క్రాకర్స్ అటువంటివి వినాయక మండపాల దగ్గర గాని వినాయక నిమజ్జనం జరిగేటప్పుడు గానీ పేల్చరాదని,వినాయక మండపం దగ్గర మినిమం ఒక సీసీటీవీ పెట్టుకోవాలని,వినాయక మండపాల దగ్గర ఏదైనా అనుకోకుండా ఫైర్ యాక్సిడెంట్ అయితే ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఒక బకెట్లో ఇసుక,ఒక బకెట్లో వాటర్ పెట్టుకోవాలని,ఎట్టి పరిస్థితుల్లో కూడా రాత్రి 10 దాటిన తర్వాత ఎటువంటి సౌండ్ బాక్స్ లు పెట్టుకొని పాటలు గానీ పెట్టుకోకూడదు వినాయకుని తీసుకొచ్చే క్రమంలో గాని నిమజ్జనం సమయంలో పోయే మార్గంలో గాని ఆ వైర్లు ఎత్తు కిందికి ఉండడం వలన ఆ వైరును పైకి అనే క్రమంలో ఎప్పుడు కూడా ఐరన్ పైపులు వాడరాదని పీవీసీ పైపులు వాడాలని,వినాయక మండపం రోడ్డుపైన కాకుండా ఏదైనా ప్లాట్లో గాని ఏదైనా ఓపెన్ ప్లేస్ లో గాని పెట్టుకోవాలి ఆ వినాయక మండపం ట్రాఫిక్కు అంతరాయం కలుగాకుండా ఉండాలి,ఆ సౌండ్ బాక్స్ లో భక్తి గీతాలు మాత్రమే పెట్టుకోవాలని,మండపంలో విగ్రహం కింది భాగంలో ఎటువంటి వస్తువులు గాని పెట్టుకోవద్దని,వినాయక నిమజ్జనం సమయంలో ఎవరు కూడా మందు,మిగతా మత్తుకు సంబందీ%శీ%చినవి త్రాగకూడదని భక్తి శ్రద్ధలతో నిమర్జనం చేయాలని ఊరేగింపు సమయంలో వినాయక విగ్రహంతో పాటు ఎక్కువ మంది ఉండేటట్టు చూసుకోవాలి అని సూచించారు.వినాయక మండపంలలో మట్టి విగ్రహం ప్రతిష్టాపన చేసి అలాగే వినాయక నిమజ్జనం సమయంలో భక్తి భజనలతో మాత్రమే నిమర్జనం చేసిన నలుగురిని గుర్తించి వారికి సన్మానం చేయడం జరుగుతుంది అని చెప్పడం జరిగింది.

## పామాయిల్ రైతుల ప్రయోజనాలు కాపాడాలి

### ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి



ఏలూరు, న్యూఢిల్లీ, నేటి శుభోదయ::: దేశీయ రిఫైనింగ్ పెరిగేలా, వినియోగదారులకు ధరలు తగ్గేలా చూస్తూ, రైతులు తమ పంటకు సరైన ధర పొందేలా చూడటం కోసమే ముడి పామాయిల్ పై బేసిక్ కస్టమ్స్ డ్యూటీ తగ్గించడం జరిగిందని కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద్ వెల్లడించారు. పామాయిల్ సహా క్రూడ్ వంట నూనెలపై బేసిక్ కస్టమ్స్ డ్యూటీ తగ్గించడం వల్ల ఆయిల్ పామ్ రైతులపై పడుతున్న ప్రభావం గురించి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లోక్ సభలో కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద సమాధానం ఇచ్చారు. గతంలో తీసుకొచ్చిన డైనమిక్ ఇంపోర్ట్ డ్యూటీ విధానంలో కొన్ని లోపాలు ఉన్నాయని, వాటిని సరిచేస్తున్నామని, అదే సమయంలో భారతదేశం తన వంట నూనెలలో సుమారు 60 శాతం దిగుమతులపై ఆధారపడి ఉండటం వల్ల, అంతర్జాతీయ మార్కెట్ రేట్లకు ఎక్కువగా ప్రభావితమవుతున్నాయని మంత్రి చెప్పారు. సోయాబీన్, పామ్ ఆయిల్ వంటి నూనెలపై బిసిడి తగ్గించడం ద్వారా, వంట నూనెల ధరలపై ఉన్న ద్రవ్యోల్బణ ఒత్తిడిని తగ్గించడం, దేశీయ రిఫైనరీల వినియోగాన్ని పెంచడం, స్థానిక వంట నూనె రిఫైనింగ్ పరిశ్రమను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద వెల్లడించారు. దేశీయ పరిశ్రమలు ముడి పామాయిల్ను తక్కువకే దిగుమతి చేసుకుని ఇక్కడే ప్రాసెసింగ్ చేయటం వల్ల, పామ్ స్టెరిన్, పామ్ ఫ్యాటీ యాసిడ్ డిస్టిలేట్స్ (పిఎఫ్ఏడి ) వంటి ఉప ఉత్పత్తుల లభ్యత పెరిగి వాటి ధరలు అందుబాటులోకి వచ్చి, ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ (ఎఫ్ ఎం సిజి ) పరిశ్రమకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. దీని వలన గృహ మరియు వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తుల ధరలు తగ్గే అవకాశం ఉంటుందని మంత్రి వివరించారు. నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్-ఆయిల్ పామ్ (ఎన్ ఎం ఈఓ -ఓపి ) కింద, ఆయిల్పామ్ ఎక్కువగా పండిస్తున్న ఏలూరు జిల్లాతో సహా ఆంధ్రప్రదేశ్లోని ఆయిల్ పామ్ రైతులకు సమగ్ర మద్దతు ప్యాకేజీ అందిస్తున్నామని, ఇందులో మొక్కలు నాటడం, అంతర పంటల ప్రోత్సాహం, నీటిపారుదల, యాంత్ర సామగ్రి అందించడం, నర్సరీలు, విత్తన తోటలు మరియు ప్రాసెసింగ్ మిల్లులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ఆర్థిక సహాయం అందించటం వంటి అనేక కార్యక్రమాలు చేపట్టామని మంత్రి చెప్పారు. ఏలూరు జిల్లాతో సహా ఆంధ్రప్రదేశ్కు సంబంధించి, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా సిఏసిపి సిఫార్సు చేసిన ఫార్ములా ఆధారంగా, నూనె వెలికితీత నిష్పత్తి (ఓఈఆర్ ), కెర్నల్ నట్ ధర వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఆయిల్పామ్ గెలల (ఎఫ్ ఎఫ్ బి ) ధరను ప్రకటిస్తుంది. నోటిఫైడ్ ఫ్యాక్టరీ జోన్ పరిధిలోని పరిశ్రమలు రైతుల నుండి ఈ ధరకే ఆయిల్పామ్ గెలలను కొనుగోలు చేస్తాయని, కాబట్టి రైతులు ఆందోళన చెందనవసరం లేదని కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద స్పష్టం చేశారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయంలో సైన్స్ కళాశాల పరిసరాలలో మొక్కలు నాటిన వైస్ ఛాన్సలర్

### ప్రకృతిని పరిరక్షించాలి వైస్ ఛాన్సలర్ ఆచార్య టి.యాదగిరి రావు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 19(నేటి శుభోదయ): తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ విభాగం యూనిట్ ఒకటి,నాలుగు ఆధ్వర్యంలో కొత్తగా నిర్మించిన సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో వన మహోత్సవం ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ ఛాన్సలర్ ఆచార్య టీ.యాదగిరి రావు హాజరై మానవాళి మనుగడకు చెట్లు పెంపకం అత్యంత ఆవశ్యకమని తెలిపారు. అడవి విస్తీర్ణం తగ్గటం వల్లన వాతావరణ ప్రతికూల సమస్యలు ఏర్పడి దుర్భిక్ష పరిస్థితులతో పాటు తీవ్ర అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు.ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పర్యావరణ రక్షణకు పాటు పడుతూ గ్రామ,పట్టణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించి ప్రకృతిని పరిరక్షించాలన్నారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరైన రిజిస్ట్రార్ ఆచార్య ఎం.యాదగిరి మాట్లాడుతూ పర్యావరణను క్షీణత వలన ఓజోన్ పొర నాణ్యత క్షీణించి ప్రజలకు తీవ్రమైన అనారోగ్య పరిస్థితులు ఎదుర్కొంటున్నారని దీని నివారించడానికి ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలను నాటి వాటిని పరిరక్షించాలని సూచించారు.దీని కొరకు సామాజిక అడవులు పెంపకం, పట్టణ అటవీకరణతో పాటు అటవీ చట్టాలను కఠిన తరం చెయ్యాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ అరతి,కామర్స్ డీన్ ఆచార్య రాంబాబు,డైరెక్టర్(పిఆర్ఓ) డాక్టర్ ఏ.పున్నయ్య,యూజీసీ డైరెక్టర్ ఆచార్య ఆంజనేయులు,డా.నందిని,అతీక్ సుల్తాన్ ఘోరి,అడ్మిషన్స్ డైరెక్టర్ డా.వాసం చంద్రశేఖర్,డాక్టర్ మొహమ్మద్ అబ్దుల్ ఖవి,ప్రొఫెసర్ లావణ్య డా.ప్రసన్న రాణి ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ స్వప్న డాక్టర్ స్రవంతితోపాటు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## బహరేన్ లో గాయపడ్డ నా తమ్ముడిని వాపస్ తెప్పించండి

### సీఎం ప్రవాసీ ప్రజావాణి లో సోదరి వేడుకొలు



To

Date: 19.08.2025

Sri Anumula Revanth Reddy Garu
Hon'ble Chief Minister of Telangana, Hyderabad.

Subject: CM Pravasi Prajavani – Request to repatriate my brother Mr. SARAMPALLY PRASAD from Bahrain, who is under hospital treatment

Respected Sir,

I am bringing to your kind notice that my brother, Mr. SARAMPALLY PRASAD, S/o Mr. Sarampally Devaiah, met with a serious accident on 10th August 2025 while working in Bahrain. He fell from a building during duty and sustained severe injuries. At present, he is undergoing treatment in a hospital in Bahrain.

In this regard, I humbly request your good self to kindly extend necessary support for providing better medical care to him in Bahrain, and after his recovery, facilitate his safe repatriation to India.

Details of the patient, Mr. Sarampally Prasad

Passport No: P-8315109 (Issued at Hyderabad, Valid up to 06.03.2027)
Known Contact in Bahrain: Mr. Penkula Rajeshwar (WhatsApp: +91 91828 51955)

I earnestly request your kind intervention in this matter to save the life of my brother and bring him back home safely.

With highest regards,

(Mrs. Nuguri Latha), W/o Mr. Shiva,
H. No. 2-117, Village: Chimanpalli,
Mandal: Sirkonda, Dist: Nizamabad,
Telangana - 503 165

Copy to:
Dr. R. Bhupathi Reddy Garu, MLA
Nizamabad Rural Assembly Constituency

C.M. PRAJAVANI

11:46 AM

Citizen Copy

GOVERNMENT OF TELANGANA
MAHATMA JYOTHIBA PHULE PRAJA BHAVAN

PRAJAVANI RECEIPT

| | | | |
|---|---|---|---|
| Grievance ID: | GGENP19082500002 | Grievance Date: | 19-AUG-2025 |
| Citizen Name: | N Latha | Mobile No.: | 7601059606 |

Your Grievance has been forwarded to the GAD(Political) Department -NRI Cell for resolution. Kindly note the Grievance ID for further reference.

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 19(నేటి శుభోదయ): నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం చిమన్పల్లికి చెందిన సారంపల్లి ప్రసాద్ బహరేన్ దేశంలో ఎత్తయిన భవనంలో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు పైనుంచి జారిపడి తీవ్ర గాయాల పాలైన సంఘటన ఈనెల10న జరిగింది.బహరేన్ లో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రసాద్ కు మెరుగైన వైద్యం అందించాలని,కోలుకున్న తర్వాత ఇండియాకు తెప్పించాలని అతని సోదరి నూగూరి లత మంగళవారం హైదరాబాద్ బేగంపేట లోని సీఎం ప్రవాసీ ప్రజావాణిని ఆశ్రయించారు.ఈమెరకు ఆమె ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి సూచన మేరకు,తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి ఆమెకు మార్గదర్శనం చేశారు.చికిత్స చేయించి,ఇండియాకు ప్రభుత్వం ఖర్చులతో తీసుకునిరావటానికి కృషి చేస్తానని రూరల్ ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## చౌదర్ పల్లి గ్రామంలో కూరగాయల రైతు పొలం బడి.

### అసిస్టెంట్ ప్లాంట్ ప్రొడక్షన్ అధికారి బసవన్నప్ప.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఆగస్టు 19: మంగళవారం యాచారం మండలం, చౌదర్ పల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ వారి కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం, హైదరాబాద్ ఆధ్వర్యంలో మరియు వ్యవసాయ శాఖ సమన్వయంతో కూరగాయల సాగు చేసే రైతుల 2వ పొలం బడి కార్యక్రమం లో భాగంగా, అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ బసవన్నప్ప పర్యవేక్షణ లో రైతు క్షేత్ర పాఠశాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారి, మండల వ్యవసాయ అధికారి రైతులకు కూరగాయల పంటలలో సమగ్ర సస్య రక్షణ అవసరం గురించి, లింగకర్షక బుట్టల, మిత్ర పురుగులు ఉపయోగం సస్య సంరక్షణ లో దాని ప్రాముఖ్యత, పురుగుల వివిధ దశల గురించి, శత్రు పురుగుల గురించి వివరించారు. అదేవిధంగా రైతులకు ఎరువుల అవసరానికి అనుగుణంగా వాడుతూ, అవసరమైన నూతన సాంకేతిక పద్ధతులైనా నీటిలో కరిగే ఎరువులైన నానో యూరియా, 19బి19బి19 ఎరువులను పిచికారి చేయగలరు. ఈ కార్యక్రమం లో సురేష్, డి హెచ్ ఎస్ ఓ ఎస్ ఎం టి. రుక్మిణి, హెచ్ ఈ ఓ ,రాధ, వ్యవసాయ విస్తరణ అధికారి మరియు రైతులు పాల్గొన్నారు.

## రైతు సేవ కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

### రైతులకు పలు సూచనలు చేసిన వ్యవసాయ అధికారులు



యాడికి ఆగస్టు 19 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మండలంలోని యాడికి రైతు సేవా కేంద్రంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి వెంకటరాముడు సహాయ వ్యవసాయ సంచాలకులు గుత్తి వారు, రైతు శిక్షణ కేంద్రం అనంతపురం నుండి వ్యవసాయ అధికారి నరసింహులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.



ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వెంకట రాముడు మాట్లాడుతూ రైతులు పత్తి పంటలో గులాబీ రంగు పురుగు నుండి అలాగే వేరుశనగ పంటలో మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు పొందే అవకాశం ఉందన్నారు. నేల ఆరోగ్య పత్రం ఆధారంగా ఎరువులు వినియోగించుకుంటే రైతుకు పెట్టుబడులు మరియు పర్యావరణాన్ని రక్షించిన వారు అవుతారన్నారు. రైతులు ప్రస్తుతం సాగు చేస్తున్న పంటల్లో కొత్త వంగడాలు ఏవైనా వేయదలుచుకుంటే వ్యవసాయ అధికారి గారికి తెలియజేస్తే కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా తెప్పించి ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులకు పంటలపై అవగాహన కల్పించే పుస్తకాలను పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా,వ్యవసాయ విస్తరణ అధికారి రజిత, గ్రామ వ్యవసాయ అధికారి రాంబాబు గ్రామ రైతులు పాల్గొన్నారు..

## డిజె శబ్దాల నిషేధాన్ని ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తాం : తల్లాడ ఎస్ ఐ వెంకటకృష్ణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: డిజె శబ్దాల నిషేధాన్ని ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తామని తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ అన్నారు. రానున్న గణేశ్ ఉత్సావాలను దృషిలో పట్టుకొని మంగళవారం తల్లాడ మండల ప్రాంతాలలో డిజె శబ్దాలు నిర్వహించే యాజమానులతో తల్లాడా పోలీస్ స్టేషన్ లో సమావేశం అయిన తల్లాడ ఎస్సై వారికీ కౌన్సిలింగ్ నిర్వహించారు. శుభాకార్యలతో పాటు మతపరమైన ఊరేగింపుల్లో మైకులు మినహా శబ్ద కాలుష్య వాడకాన్ని పూర్తిగా నిషేదించాలని సూచించారు. డీజేల వల్ల పెరిగే శబ్ద కాలుష్యం ప్రజల ఆరోగ్యంపై, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని, అదేవిదంగా కొన్ని సందర్భాల్లో శాంతి భద్రతల సమస్య తల్లెతే అవకాశం ఉంటుందని కాబట్టి నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని అన్నారు.

## సేవలోనే జీవన ధ్యేయం : ఉరుకూటి చైతన్య



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 19 ) గాజువాక ప్రాంతానికి చెందిన ఉరుకూటి చైతన్య పేరు వినగానే, ప్రజల మనసుల్లో ఒక భరోసా కలుగుతుంది. "ఎవరికి ఆపద వచ్చినా ఆయన ఉన్నారు" అనే నమ్మకం. సామాజిక సేవ అంటే కేవలం మాటలకే పరిమితం కాకుండా, తన సొంత నిధులతోనైనా ముందుకు వచ్చి సహాయం చేయడం ఆయన అలవాటు. చైతన్య ఇప్పటివరకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు. రక్తదాన శిబిరాలు నిర్వహించడం ఆయనకు దినచర్యలా మారింది. ఎవరికైనా అత్యవసర రక్తం కావాలంటే, ఒక్క నిమిషం కూడా ఆలస్యం చేయకుండా ముందుకు వచ్చి సాయం చేయడం ఆయన ప్రత్యేకత. ఒక మెసేజ్ సరిపోతుంది...ఆయన స్థాపించిన "చైతు యువసేన" గ్రూప్లో సమాచారం చేరగానే, ఆపదలో ఉన్నవారికి కుటుంబ సభ్యుల్లా చేరిపోతారు. సేవలోనే సంతృప్తి అనుకునే చైతన్య, కేవలం ఆపద సమయంలోనే కాదు, సమాజంలో ఆత్మస్థైర్యం పెంపొందించే పనులకూ పూనుకున్నారు. గత ఏడాది వికలాంగులకు ప్రత్యేకంగా క్రికెట్ పోటీలను నిర్వహించి, వారిలో ధైర్యాన్ని నింపారు. కేవలం పోటీలు మాత్రమే కాదు, "మేము కూడా చేయగలం" అనే నమ్మకాన్ని కలిగించడం ఆయన విజయంగా నిలిచింది. ఇలాంటి అనేక సేవా కార్యక్రమాల వల్ల ఉరుకూటి చైతన్యకు ప్రజల్లో గౌరవం పెరిగింది. విశాఖపట్నం మొత్తం ఆయన సేవలు విస్తరించాయి. "సమాజానికి అండగా ఉండడం నిజమైన మహోన్నతతనం" అనే విషయం ఆయన ద్వారా మరోసారి నిరూపితమైంది.

# 79 ఎళ్ళు స్వతంత్రంలో తరాలు మారినా, తాతలు మారినా

**రోడ్ల సౌకర్యాలు లేక 108 ,104 వంటి సౌకర్యాలు పూర్తిగా ఉండటం లేదన్నారు**

**గిరిజన గ్రామాలు జల ద్రిగ్బంధం**

**రోడ్లు బ్రిడ్జిలు నిర్మించాలని గిరిజన సంఘం డిమాండ్**



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 19 ) వి మాడుగుల,శంకరం పంచాయతీ లోని అసం పూర్తిగా నిలిచి పోయిన గ్రామాలైన తాడి వలస.గోప్పూరు. రాయిపాలెం. రాజంపేట. వెలగలపాడు. కోత్తవలస. మామిడిపాలెం. గిరిజన గ్రామాలకు రోడ్ల సౌకర్యం కల్పించి కోత్తవలస బ్రిడ్జి తాడివలస బ్రిడ్జి మామిడిపాలెం బ్రిడ్జి గెడ్డలపై మూడు బ్రిడ్జిలు నిర్మించాలని ఏడు గ్రామాలకు చేందిన వందలాది మంది ఆదివాసీ గిరిజనులు మహిళలు మాగ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించండి! అంటు తాడివలస గెడ్డలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టారు వీరికి మద్దతుగా గిరిజన సంఘం ఐదోవ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా కార్యదర్శి ఇరట.నరసింహమూర్తి. మాట్లాడుతూ మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు గిరిజన గ్రామాలు ద్రిగ్బందం ఎన్నికల ముందు ఈ గ్రామాలకు రోడ్ల సౌకర్యం కల్పించాలని సూమారు 10.కోట్ల రూపాయలుతో రోడ్లు బ్రిడ్జిలు నిర్మిస్తు న్నట్లు,నమ్మబలికి ఎన్నికల అయ్యి సంవత్సరం అవుతున్న కనీసం పట్టించు కోలెదన్నారు, వర్షం వస్తే గెడ్డలు దాట లేక గర్బిని స్త్రీలును బాలింతలను డోలిలు కట్టి మోసుకు వస్తున్నారని తెలిపారు పిల్లలు స్కూలుకు వెళ్ళలాన్న ముసలి వారు ఆసుపత్రికి వెల్లాలాన్న తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు,గోట్టివాడ నుండి కోత్తవలస వెలగలపాడు గోప్పువూరు తాడి వలస మీదుగా రాయిపాలెం రాజం పేట మీదుగా క్రిష్ణం పాలెం తారురోడ్డు వరకు రోడ్డు సౌకర్యం కల్పిస్తె వందలాది మంది గిరిజనులకు రోడ్డు సౌకర్యం కల్పించ వచ్చునని తెలిపారు,రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ ఓక్క గ్రామం ఉన్న రోడ్డు సౌకర్యం కల్పిస్తామని వాగ్దానం నెరవేర లెదన్నారు గిరిజను తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు గతసంవత్సరం,కోత్తవలస గెడ్డ దాటలెక 108 గెడ్డ దాటలేక అక్కడి అక్కడె చని పోయారని తెలిపారు తాడివలస గెడ్డ దాటలేక గర్బిని స్త్రీ గెడ్డ లోనె ప్రశవించిందని తెలిపారు, వర్షకాలం వస్తే గెడ్డలు దాటలెక రోడ్ల సౌకర్యాలు లేక 108 ,104 వంటి సౌకర్యాలు పూర్తిగా ఉండటం లేదన్నారు 79 ఎళ్ళు స్వతంత్రంలో తరాలు మారినా, తాతలు మారినా గిరిజనులు తలరాతలు మారడం లెదన్నారు, వెంటనే ఈ గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని,లేకపోతే పోరాటం ఉద్రుతం చేస్తామని గిరిజనులు స్పష్టం చేశారు ఈకార్యక్రమంలో గిన్నెపల్లి సన్యాసమ్మ సోమల నరసింహమూర్తి సాగరి.ఈశ్వరరావు. సోలం. చంద్రశేఖర్. అధిక సంఖ్యలో గిరిజనులు మహిళలు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి అవార్డు గ్రహీత దుగ్గినేని మృతి

**ఎస్జిపిఏటి, ఎస్టియు సంఘాల నివాళి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: జాతీయ ఉత్తమ ఉపాధ్యాయునిగా రాష్ట్రపతి డాక్టర్ శంకర్ దయా శర్మ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ప్రముఖ ఉపాధ్యాయ ఉద్యమ నేత దుగ్గినేని సత్యనారాయణరావు (94) మంగళవారం తెల్లవారుజామున మృతిచెందాడు, ఆయనకు ఇద్దరు కుమార్తెలు. ఒక కుమారుడు ఉన్నారు. ఖమ్మం జిల్లా మధిర మండలం ఇల్లూరు గ్రామానికి చెందిన దుగ్గినేని 1955లో ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించారు. మధిర ఉన్నత పాఠశాలలోనూ, ఉపాధ్యాయ శిక్షణా కేంద్రంలోనూ పని చేశారు. ఖమ్మం జిల్లాలోని పలు పాఠశాలల్లో పని చేసిన దుగ్గినేని ఎందరినో ఉత్తమ పౌరులుగా, ఉపాధ్యాయులు గా తీర్చిదిద్ది తల్లిదండ్రుల ప్రశంసలు పొందారు. ఉపాధ్యాయ ఉద్యమంలో అత్యంత కీలకంగా వ్యవహరించిన దుగ్గినేని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టియు)ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా, రాష్ట్ర అధ్యక్షులుగా పని చేశారు. కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కరువుభత్యానికై 56 రోజుల పాటు జరిగిన సమ్మెకు దుగ్గినేని నేతృత్వం వహించారు. చివరకు డిఏ పెంపును సాధించారు. ఖమ్మం జిల్లాలో ఎస్టియు బలోపేతానికి కృషి చేయడంతో పాటు సంఘ కార్యాలయాన్ని నిర్మించడంలో కీలక భూమిక పోషించారు. 1984లో 29 ఏళ్ల పాటు ఉపాధ్యాయునిగా పనిచేసిన అనంతరం స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేశారు. ఆ తర్వాత శాసన మండలికి పోటీ చేసి ఓటమి చెందారు. ఉపాధ్యాయ సమస్యల -పరిష్కారం కోసం కృషి చేసిన దుగ్గినేని అప్పట్లో కమ్యూనిస్టు పార్టీ నాయకులతో పాటు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించిన శీలం సిద్దారెడ్డి, జలగం వెంగళరావు లతో సన్నిహితంగా ఉంటూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారు. దుగ్గినేని చేకూరి కాశయ్యతో కలిసి ఖమ్మంలో గురుదక్షిణ ఫౌండేషన్ స్థాపనకు కృషి చేశారు, దుగ్గినేని మృతి పట్ల రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం(ఎస్జిపిఏటి) ఖమ్మం జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్, ఎస్టియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొడ్డ వరప్రసాదరావు, ఎస్కేకరీం, గురుదక్షిణ ఫౌండేషన్ అధ్యక్షులు శంకరయ్య, సెక్రటరీ చావా శ్రీనివాసరావు, విశ్రాంత మండల విద్యాధికారి దుగ్గినేని శ్రీనివాసరావు, రామానుజస్వామి తదితరులు సంతాపాన్ని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## పలు అంశాలపై చర్చించిన జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్, విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చి



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 19 ) విశాఖ సర్క్యూట్ గెస్ట్ హౌస్ లో జిల్లా ఇంచార్జ్ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామిని మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించిన జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్, విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చి.

## వార్డులో పూర్తిగా పాడై పోయి ఉన్న రోడ్లు కాలువలును సత్వరమే పునః నిర్మించాలి

**వార్డు సమస్యలపై మేయర్ కు వినతి: 5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత**



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు :19) మధురవాడ: వార్డు సమస్యలను వెంటనే పరిష్కరించాలని జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు కు ఐదవ వార్డు కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ మొల్లి హేమలత వినతిపత్రం అందించారు. ముఖ్యంగా వార్డులో దశాబ్దాల క్రితం వేసి పూర్తిగా మరమ్మత్తులకు గురై ఉన్న రోడ్లు,కాలవలను వెంటనే పున:నిర్మించాలని, శివశక్తి నగర్ నుండి మారికవలస ఐటీ సెజ్ రోడ్డును కలుపుతూ కల్వర్టు మరియు రోడ్డును వెంటనే వేయాలని, బోరవానిపాలెం ప్రధాన రహదారి,కాలువలను పునర్మించాలని, బొట్టవానిపాలెం చెరువును ఆధునికరించాలని, మారికవలస పార్కు స్థలాన్ని అభివృద్ధి చేయాలని అలాగే మారికవలస నుండి ఐటీ సెజ్ కు వెళ్ళే 100 అడుగుల రోడ్లో సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని, వార్డులో వీధి లైట్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని, ప్రధాన కూడళ్లలో రింగ్ పోల్ లైట్ లు ఏర్పాటు చేయవలసిందిగా, తదితర వార్డు సమస్యలును తెలియజేస్తూ సత్వరమే పరిష్కరించాలని కార్పొరేటర్ హేమలత మేయర్ ను కోరారు. సానుకూలంగా స్పందించి దసలవారీగా వార్డు సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని మేయర్ శ్రీనివాసరావు హామీ ఇచ్చారని కార్పొరేటర్ హేమలత తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు పాల్గొన్నారు.

## 21న జరిగే బిఆర్ఎస్ విస్తృత సమావేశం జయప్రదం చేయండి

**అకోజు సునీల్ కుమార్.**



భద్రాచలం, నేటి శుభోదయ ::: ఈనెల 21న భద్రాచలం పట్టణంలోని తెలంగాణ టూరిజం హొటల్ లో జరిగే భద్రాచలం మండల టిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని బిఆర్ఎస్ భద్రాచలం మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. భద్రాచలం పట్టణంలోని అన్ని వార్డుల్లో ఉన్న పార్టీ కార్యకర్తలు నాయకులు సానుభూతిపరులు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు నియోజవర్గ పార్టీ నాయకులు రావులపల్లి రాంప్రసాద్,మానే రామకృష్ణ , తాంౘ్ర వెంకటరమణ తదితర నాయకులు హాజరై ప్రసంగిస్తారని అన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ కుమార్ , మహిళా విభాగం నాయకులు కావూరి సీతామహాలక్ష్మి, తెల్లం కామేశ్వరి, ప్రియాంక, అంబటి కర్ర కృష్ణ,బసిబోయిన మోహన్ రావు,పసుపులేటి రమేష్, రావూరి రవి కిరణ్,రాఘవ, బాడిస నాగరాజు, బద్ది బాబి, ఇమంది నాగేశ్వరరావు, నోముల రామిరెడ్డి ఉన్నారు.

## వైరా ముస్లిం సోదరులకు ఈద్గా ప్రార్థనలు ఎకరం భూమి

**ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదేశం**



ఆగస్టు 19 నేటి శుభోదయ: వైరా మున్సిపాలిటీ పరిధిలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగ సమయాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నారు వారు ఎన్నాళ్ళ నుంచో సరైన ప్లేస్ లేక ఇబ్బందులు పడుతున్నారు ముస్లిం సోదరులు అందరూ కలిసి శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ దృష్టికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ దృష్టికి తీసుకెళ్లడంతో చెరువు బజార్ లో ఉన్న ప్రభుత్వ



స్థలాన్ని పరిశీలించి పరిశీలించిన స్థలంలో ఏ అయితే ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉంటున్నాయో వాటన్నిటిని ఈ ప్రభుత్వ స్థలంలో నిర్మించి ఒక ఎకరం భూమిలో ముస్లిం సోదరులకు ఈద్గా కు కేటాయించాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు సూచన మేరకు మండల రెవెన్యూ అధికారి ఎమ్మార్వో, మున్సిపల్ కమిషన సమక్షంలో స్థల పరిశీలించి ఈద్గాకు ఒక ఎకరం భూమి కేటాయించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు... కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములుమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, కొణిజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, దాసరి దానియేలు, వేముల కృష్ణ ప్రసాద్, పమ్మి అశోక్, ఆది ఆనందరావు, షేక్ సొందు సాహెబ్, షేక్ బాబు జానీ, షేక్ కౌసర్, షేక్ మీరా, మరియు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు...

# పర్యాటకంగా విశాఖ మరింత అభివృద్ధి

**సందర్శకులను అలరించేలా బీచ్ రోడ్ లో హేలీ మ్యూజియం**

**యు హెచ్ 3 హెచ్ హేలీ మ్యూజియం ప్రారంభం**

**రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్ఛార్జి మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి**



విశాఖపట్నం, జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు 19 : ) పర్యాటక రంగంలో విశాఖ జిల్లాను మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్ఛార్జి మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. సోమవారం సాయంత్రం కైలాసగిరి పై నూతనంగా చేపట్టబోతున్న త్రిశూలం ప్రాజెక్ట్ కు హెూం శాఖ మంత్రి అనిత తో కలసి జిల్లా ఇన్ఛార్జి మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆర్కె బీచ్ రోడ్డులో సబ్మెరిన్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన యు హెచ్ 3హెచ్ హెలికాప్టర్ మ్యూజియం ను హెూం శాఖ మంత్రి అనిత తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్ఛార్జి మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు విశాఖ ను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసేందుకు ఆకర్షణీయమైన ప్రాజెక్టులు అందుబాటులోకి తీసుకువస్తున్నామని, అందులో భాగంగా పర్యాటక ప్రాంతం కైలాసగిరిని మరింత అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా ఈస్టర్న్ నావెల్ కమాండ్ విశాఖ జిల్లాలో ఉండడం మన అదృష్టమని, అందువల్ల పర్యాటక అభివృద్ధికి ఇక్కడ హెలికాప్టర్ మ్యూజియం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ హెలికాప్టర్ 2007 నుండి 2024 వరకు దేశానికి సేవ చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ప్రజల సందర్శనార్థం మ్యూజియం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పర్యాటక రంగానికి విశాఖ జిల్లాలో ఎనలేని అవకాశాలు ఉన్నాయని, ఐటీ రంగం తో పాటు టూరిజం రంగానికి అధిక ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణు కుమార్ రాజు, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్, జిల్లా కలెక్టర్ హరేందర ప్రసాద్, వి ఎం ఆర్ డి ఏ కమిషనర్ కె ఎస్ విశ్వనాథన్, ఈస్టర్న్ నావెల్ కమాండ్ అధికారులు, వి ఎం ఆర్ డి ఏ కార్యదర్శి మురళీ కృష్ణ, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్, మధుసూదన రావు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# విశాఖ గవర్నమెంట్ ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో మెగా జాబ్ మేళా

**జాబ్ మేళా క్యాలెండర్ ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ ,ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఇతర పెద్దలు**

**దక్షిణ నియోజకవర్గం లో నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు**

**పదవతరగతిపాస్ ఆర్ ఫెయిల్ నుండి, ఇంటర్, ఐటి ఐ, డిప్లొమా, ఏదైనా డిగ్రీ, ఏదైనా పీజీ చదివినవారికి అవకాశం**



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 19): జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు , దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో 22 .8.25 ఉదయం 9 గంటలకు జైలు రోడ్డు వద్దగల ఉమెన్స్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో దాదాపు 30 కంపెనీలు పైగా 1000 మంది పైగా ఉద్యోగాలు కల్పించడం కోసం మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ జాబ్ మేళా కు సంబంధించిన పోస్టర్ ను రాష్ట్ర మంత్రి పి ఎస్ సి చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గం లో నిరుద్యోగ యువతీ యువకులు కు జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, ఈ జాబ్ మేళా ద్వారా యువతీ యువకులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ హరిప్రసాద్ ,రూరల్ అధ్యక్షులు, పెందుర్తి ఎమ్మెల్యే శ్రీ రమేష్ బాబు, ఎలమంచిలి ఎమ్మెల్యే శ్రీ విజయకుమార్,డిప్యూటీ మేయర్ శ్రీ గోవింద రెడ్డి,రాష్ట్ర చైర్మన్ శ్రీ గంగులయ్య , నార్త్ ఇన్ఛార్జి ఉషాకిరణ్, వెస్ట్ ఇన్ఛార్జ్ ప్రశాంతి ,చోడవరం ఇంచార్జి రాజు, డాక్టర్ సెల్ రాష్ట్ర చైర్మన్ శ్రీ రఘు,రాష్ట్ర చైర్మన్ శ్రీ పాలవలస యశస్విని,జనసేన పార్టీ సౌత్ నియోజకవర్గం ఇంచార్జి శ్రీ శివప్రసాద్ రెడ్డి,జనసేన పార్టీ యువనేత శ్రీ డాక్టర్ మర్రివేముల శ్రీనివాస్, స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీ చాముండేశ్వరి రావు,రమేష్, డిగ్రీ కళాశాల శ్రీమతి మంజుల పాల్గొన్నారు. నైపుణ్యం పోర్టల్ లో రిజిస్టర్ అయ్యి అడ్మిట్ కార్డు తో హాజరు కావాలి.స్పాట్ రిజిస్ట్రేషన్ కూడా ఉంది. ఆధార్ లింకేడ్ మొబైల్ నెంబర్ తో హాజరు కాగలరు.

# కొత్తగూడెం మెయిన్ రోడ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలి

**గంధం టవర్స్ వద్ద మురుగు నీరును తొలగించాలి**

**ప్రజల ఆరోగ్యం, ప్రాణాలను కాపాడాలి.**

**సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ**

**సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం.**



ఆగస్టు 19 నేటి శుభోదయ: వైరా మున్సిపాలిటీ పరిధిలోని వైరా - కొత్తగూడెం రోడ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని, గంధం టవర్స్ వద్ద మురికి నీటిని వెంటనే తొలగించాలని సిపిఐ(ఎం) బ్రాహ్మణపల్లి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం చేయడం



జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ కొత్తగూడెం రోడ్ లో గంధం టవర్స్ వద్ద డ్రైనేజీ నీరు మెయిన్ రోడ్డు పై పంట కాలువలా ప్రవహిస్తుందని అన్నారు. గంధం టవర్స్ అపార్ట్మెంట్ లో దాదాపు 60 కుటుంబాలు ఉంటున్నాయని, వాళ్లందరూ వాడకం చేసిన మురికి నీరు డ్రైనేజీ లేక రోడ్డు మీదకు వస్తున్నాయని అన్నారు. మురికి నీరు జాతీయ రహదారిపై కాలువలా ప్రవహిస్తుందని, విపరీతమైన దుర్వాసన వస్తుందని, ఎదురుగానే అనేక ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నా కనీసం పట్టించుకునే పరిస్థితి లేదని విమర్శిస్తున్నారు. వాహనాలు వెళ్ళెటప్పుడు రోడ్డు మీద వెళుతున్న ప్రయాణికులు,





బాటసారిలపై మురుగు నీరు పడుతుందని తెలిపారు. మురుగు నీటి నుంచి వచ్చే దుర్వాసనతో అంటురోగాలు వచ్చే ప్రమాదం ఉందని, ఎడతెరిపిలెకుండా పది రోజుల నుంచి కురుస్తున్న వర్షాల వల్ల మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ లాంటి విష జ్వరాలు ఇప్పటికే ప్రారంభం అయినాయని, విష జ్వరాల భారీ నుండి ప్రజల ప్రాణాలను కాపాడాలని, వెంటనే డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాలని, పారిశుధ్యం మెరుగు పరచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించాలని, వైరా మున్సిపాలిటీలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి తక్షణమే ప్రత్యేకమైన నిధులు కేటాయించి వైరా రింగ్ రోడ్డు నుండి వైరా ప్రాజెక్టు అలుగు వాగు వరకు డ్రైనేజీ నిర్మాణం చేసి మురుగు నీరు పంపించే విధంగా మాస్టర్ ప్లాన్ రూపొందించి నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, బ్రాహ్మణపల్లి శాఖా కార్యదర్శి, వైరా పట్టణ కమిటీ సభ్యులు పైడిపల్లి సాంబశివరావు, కొంగర సుధాకర్, వేల్పుల మైఖేల్, గుత్తా వాసుదేవరావు, కొంగర నాగేశ్వరావు, చింతోజు నాగేశ్వరావు, వెల్పల రాములు, చావా కళావతి, కొంగర విమల, కాంౘ్ర రవి తదితరులు పాల్గొన్నారు

## డిజె శబ్దాల నిషేధాన్ని ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు

ఆగస్టు 19 నేటి శుభోదయ: వైరా సిఐ నునావత్ సాగర్ ఎస్సై పుష్పాల రామారావు అన్నారు. రానున్న గణేశ్ ఉత్సావాలను దృష్టిలో పట్టుకొని మంగళవారం వైరా మండల ప్రాంతాలలో డిజె శబ్దాలు నిర్వహించే యాజమానులతో వైరా పోలీస్ స్టేషన్ లో అవగాహన కల్పించారు అనంతరం వైరా ఎస్సై పుష్పాల రామారావు వారికీ కౌన్సిలింగ్ నిర్వహించారు. శుభాకార్యలతో పాటు మతపరమైన ఊరేగింపుల్లో మైకులు మినహా శబ్ద కాలుష్య వాడకాన్ని పూర్తిగా నిషేదించాలని సూచించారు. డీజేల వల్ల పెరిగే శబ్ద కాలుష్యం ప్రజల ఆరోగ్యంపై, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని, అదేవిదంగా కొన్ని సందర్భాల్లో శాంతి భద్రతల సమస్య తల్లెతే అవకాశం ఉంటుందని కాబట్టి నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని అన్నారు.

## మట్టి గణపతే మహా గణపతి

**సిజిఆర్ కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వెభినార్ కు మేకపోతున్న భవ్య శ్రీ ఎంపిక.**



తిరుమలాయపాలెం ఆగస్టు 19 ( నేటి శుభోదయ): తెలంగాణ రాష్ట్రం మొత్తం మీద ఎంపిక చేసిన 13 జిల్లాల నుంచి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్న ఈ రాష్ట్రస్థాయి వెబినార్ లో భవ్య శ్రీ అద్భుతంగా మాట్లాడి కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ వారి అభినందనలు పొందింది. అదేవిధంగా ఈ రాబోవు వినాయక చవితిని పర్యావరణహితంగా, మట్టి గణపతులను మాత్రమే వాడుతూ ఎలా నిర్వహించాలో తెలపడమే కాకుండా, ప్రత్యక్షంగా సైన్స్ ల్యాబ్ లో మట్టి విగ్రహాలను తయారు చేస్తూ చూపించడం ద్వారా, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ జూరీ మెంబర్స్ అందరి అభినందనలు పొందింది. ఈ సందర్భంగా తయారుచేసిన ఈ మట్టి విగ్రహాలు అన్నింటిని గ్రామములో ప్రజలకు ఉచితంగా పంచుతానని, నాతోటి విద్యార్థులకు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు అందరికీ కూడా ఈ మట్టి విగ్రహాలు పంచుతూ, రాబోవు వినాయక చవితికి మట్టి



విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలని సందేశాన్ని నా తరపున వివరిస్తానని భవ్యశ్రీ తెలిపింది. ఈ రాష్ట్రస్థాయి వెబినార్ కు ఎంపిక కావడం మరియు ఈ మట్టి విగ్రహాల తయారీని ప్రత్యక్షంగా చేసి చూపించడానికి కావలసిన అన్ని సహాయ సహకారాలు అందించిన నా సైన్సు ఉపాధ్యాయులు పెసర ప్రభాకర్ రెడ్డి మరియు తెప్పల్లి శ్యామ్ కుమార్ సార్లకు ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపింది. ఈ రాష్ట్రస్థాయి వెబినారులో పాల్గొన్న భవ్యశ్రీని ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించారు.

## ఆశ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

సిఐటియు వసపంగు వీరన్న



తిరుమలాయపాలెం ఆగస్టు 19 ( నేటి శుభోదయ): ఆశ వర్కర్ల సమస్య పరిష్కారం కోసం ఆశా వర్కర్స్ యూనియన్ అనుబంధం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు ప్రభుత్వ ఆసుపత్రి నందు ధర్నా నిర్వహించి ప్రభుత్వ వైద్య అధికారిని డాక్టర్ వసుంధర గారికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. అనంతరం ధర్నాను ఉద్దేశించి సిఐటియు మండల కన్వీనర్ వశపంగు వీరన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఆశా వర్కర్లకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోగా సక్రమంగా వేతనాలు ఇవ్వకుండా మూడు సంవత్సరాల లెప్రసీ సర్వే బిల్లు ఇవ్వకుండా ఆశా వర్కర్ల పట్ల పక్షపాత ధోరణి అవలంబిస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము ఆశ వర్కర్ల పనితీరును మెచ్చుకుంటూనే వారికి ఇచ్చిన వాగ్దానాల అమలుపరచటంలో కుచ్చుటోపి పెదుతుందని ఇది సరైన పద్ధతి కాదని దీనికి నిరసనగా ఆశ వర్కర్లందరూ రాష్ట్రవ్యాప్తంగా దశల వారి పోరాటాలకు సిద్ధమవుతున్నారు. ఈరోజు ప్రభుత్వ ఆసుపత్రి సుబ్లేడ్ వద్ద ఆశ వర్కర్లు ధర్నా నిర్వహించారు. 25వ తారీఖున ఖమ్మం కలెక్టరేట్ వద్ద ధర్నా జరుగుతుంది. మరియు సెప్టెంబర్ 1 వ తారీఖున చలో హైదరాబాద్ కార్యక్రమం ఉంటుందని ఆయన అన్నారు. రెండు నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఆశ వర్కర్లకు వేతనాలు ఇవ్వలేదని దీనివలన ఆశలు పనిచేయలేక కుటుంబ ఆర్థిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని బాధపడుతున్నారని ఈ విషయాన్ని ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని వారికి ఇచ్చిన వాగ్దానాల మేరకు 18 వేల రూపాయలు ఫిక్స్ వేతనం కేటాయించాలని ఆశ వర్కర్ మరణిస్తే 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని మట్టి ఖర్చులకు 50 వేల రూపాయలు ఇవ్వాలని పెండింగ్ లో ఉన్న బిల్లులు మొత్తం ఏకకాలంలో చెల్లించాలని లేనిపక్షంలో భవిష్యత్తులో ఆశ వర్కర్లు భారీ ఎత్తున పోరాటాలు నిర్వహించి తమ హక్కులు సాధించుకోవడంలో వెనకాడబోమని ఈ సందర్భంగా ఆశా వర్కర్లందరూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు మోటమర్రి నాగేంద్ర, కూరపాటి లత, తిమ్మిడి సైదమ్మ, ఏ అరుణ, దోమల సత్యవతి, లక్ష్మి అరుణ ,బి లీల ,పూలమ్మ స్వాతి ,పుష్పలత ,ఉమా లావణ్య, సుకన్య ,సుజాత తదితరులు పాల్గొని జయప్రదం చేశారు

## సీనియర్ ఫోటోగ్రాఫర్స్ ప్రవీణ్, ఉపేందర్ కి సన్మానం



తిరుమలయపాలెం మండలం ఆగస్టు 19 (నేటి శుభోదయ): ప్రపంచ ఫోటోగ్రఫీ 186 దినోత్సవ సందర్భంగా మండల పరిధిలోని పిండిప్రోలు ,బీరోలు గ్రామానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్లు ఎల్. ప్రవీణ్ కుమార్ ఆర్.ఉపేందర్ కి మంగళవారం ఖమ్మం నగరంలోని భక్త రామరాజు కళాక్షేత్రంలో జరిగిన ఫోటోగ్రాఫర్ సమావేశంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పట్టణ మేయర్ పూనుకోలు నీరజ,26వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి, రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వేముల నరసింహారావు, రాష్ట్ర ఎల్.ఈ.డి అసోసియేషన్ అధ్యక్షులు కన్నెగంట్ల అశోక్, ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు వేములూరు నాగరాజు దేవర, ఖమ్మం జిల్లా అధ్యక్షులు మారగాని వెంకట్, ప్రధాన కార్యదర్శి పెన్నం కనకరావు, కోశాధికారి నీరుడు తిరుపతిరావు, తిరుమలాయపాలెం మాజీ మండల అధ్యక్షులు రామనబోన నాగరాజు, సతీష్, ఆర్ట్ ఫోటోగ్రాఫర్ మొయినుద్దీన్, మండల అధ్యక్ష కార్యదర్శులు బాపు ,శంకర్, ఫోటోగ్రాఫర్స్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## అచ్యుతాపురంలో రూ.23.88 కోట్ల ఆల్ప్రాజోలం పట్టివేత

**- 8 మంది అరెస్ట్**



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు :19) అనకాపల్లి జిల్లా లోని అచ్యుతాపురంలో భారీగా ఆల్ప్రాజోలం పట్టుబడింది. అలానే దీనిని తరలిస్తున్న 8 మందిని డీఆర్ఐ అధికారులు అరెస్టు చేశారు. రూ.23.88 కోట్ల విలువ చేసే 119.4 కిలోల ఆల్ఫ్రాజోలంను స్వాధీనం చేసుకున్నారు. ఓ గిడ్డంగిలో తయారు చేసి డెలివరీకి సిద్ధంగా ఉన్న ఆల్ప్రాజోలంను నిందితుల నుంచి కస్టమర్లు కొనుగోలు చేస్తున్నారు. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, కాకినాడకు చెందిన డీఆర్ఐ అధికారులు కలిసికట్టుగా నిర్వహించిన ఆపరేషన్‌లో వీరిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆల్ఫ్రాజోలంతోపాటు 87.8 కిలోల ముడి సరకును కూడా డీఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

## సరోజిని వృద్ధాశ్రమం లో చేతన పుట్టినరోజు వేడుక



భద్రాచలం, నేటి శుభోదయ ::: చేతన మీ సేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్ తన కుమార్తె చేతన భూక్యా జన్మదిన వేడుకలను మంగళవారం స్థానిక సరోజిని వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఫోటోగ్రాఫర్ క్లాసిక్ షరీఫ్, కొప్పుల మురళి, జిందా ముఖ్య అతిథులుగా హాజరై అన్నదానం చేశారు. చేతన పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు దారావత్ భాస్కర్, ఆశ దంపతుల కుమారుడు జెస్సిక్ కార్తికేయ పుట్టినరోజు వేడుకలను కూడా ఇదే వృద్ధాశ్రమంలో నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు మాన్ సింగ్, చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్, వసంత, భాస్కర్, ఆశ పాల్గొన్నారు. తమ పిల్లల పుట్టినరోజులను



వృద్ధాశ్రమంలో జరుపుకోవడం తమ సామాజిక బాధ్యత గా భావిస్తున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు.

## మహేశ్వరం రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయి...

నాగుల సత్యనారాయణ

రైతులకు కావలసిన ఎరువుల బస్తాలు అందుబాటులోనే ఉన్నాయి:డైరెక్టర్ నాగుల సత్యనారాయణ



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగష్టు19:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) వద్ద యూరియా బస్తాలు అందుబాటులో లేవని రైతులు ఆందోళన చేపట్టారు.ఈ నేపథ్యంలో పిఎసిఎస్ డైరెక్టర్ నాగుల సత్యనారాయణ,మహేశ్వరం పిఎస్సిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ మరియు అధికారులతో మాట్లాడి రైతులకు సరిపడా యూరియా బస్తాలు తెప్పించారు.నాగుల సత్యనారాయణ మాట్లాడుతూ:- మహేశ్వరం మండల రైతులు మాత్రమే ఇక్కడ బస్తాలు పొందాలని,ఇతర మండల రైతులు రావడం వల్ల ఇబ్బందులు కలుగుతాయని స్పష్టం చేశారు.ప్రస్తుతం సరిపడా స్టాక్ అందుబాటులో ఉందని,ప్రతి ఎకరానికి మూడు సంచుల చొప్పున పంపిణీ జరుగుతుందని తెలిపారు.యూరియా బస్తాలు లేవన్న పుకార్లను నమ్మవద్దని రైతులకు సూచించారు.కావలసిన రైతులు పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకుని రావాలని విజ్ఞప్తి చేశారు.

## ఒకటౌన్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన కాల్పుల ఘటన

**కొన్ని గంటలలోనే అదుపులోకి నిందితులు.**



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 19 ) ఘటన యొక్క నేపథ్యం: 7.08.2025 రాత్రి సుమారు 10:00 గంటల సమయంలో, చేపల రాజేష్, 28 సం ,ఎస్ఓ అమోరు, వడబలిజ కులం, : చిలకపేట, విశాఖపట్నం - వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ సస్పెక్ట్ షీట్ హోల్డర్) అనే వ్యక్తి, అదే ప్రాంతానికి చెందిన దూడ నూక రాజుతో కలిసి చిలకపేట అర్చ్ వద్ద మద్యం సేవించిన తరువాత, వారిద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. వాగ్వివాదం అనంతరం వారు అక్కడి నుండి వెళ్లిపోయారు. తరువాత అదే రోజు రాత్రి 11:30 గంటల సమయంలో, ఇద్దరూ మళ్లీ చిలకపేట అర్చ్ వద్దకు వచ్చి మరోసారి వాగ్వివాదానికి దిగారు. ఆ సమయంలో దూడ నూక రాజు తన సహచరుడు జంపా రాజేష్ ఏ దిలీప్తో కలిసి అక్కడకు వచ్చేరు. వాగ్వివాదం సమయంలో, దూడ నూక రాజు ఒక దేశీయ తయారీ తుపాకీతో రాజేష్ కడుపుపై కాల్పులు జరిపాడు. అనంతరం దూడ నూక రాజు మరియు జంపా రాజేష్ ఏ దిలీప్ అక్కడి నుండి పరారయ్యారు. దీని ఫలితంగా, చేపల రాజేష్ కడుపు భాగంలో బుల్లెట్ గాయం అయినది, చికిత్స కోసం విశాఖపట్నం కేజీహెచ్ ఆసుపత్రికి తరలించబడగా, ప్రస్తుతం ఆయన ఆరోగ్యం స్థిరంగా ఉన్నది. సమాచారం అందుకున్న వెంటనే I టౌన్ పోలీసులు దర్యాప్తు చేపట్టి, కొన్ని గంటల్లోనే నిందితులు ఎ1 దూడ నూక రాజు మరియు ఎ2 జంపా రాజేష్ ఏ దిలీప్లను అదుపులోకి తీసుకొని, నేరానికి ఉపయోగించిన దేశీయ తయారీ తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. ఆ తుపాకీ ఎక్కడి నుండి వచ్చినదో గుర్తించడానికి విచారణ కొనసాగుతోంది. ప్రాథమిక దర్యాప్తులో, ఈ నేరానికి కారణం విశాఖపట్నం పోర్టులో బొగ్గు దొంగతనం మరియు విక్రయాలపై ఉన్న పాత విభేదాలు అని తేలింది. అలాగే, 2024 డిసెంబర్ నుండి డిజర్ట్‌లో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ ఎస్.నాయుడు పాత్రను నిర్ధారించుటకు దర్యాప్తు కొనసాగుతోంది.

## ఎఫ్.ఆర్.ఎస్. హాజరు నమోదు కట్టుదిట్టంగా నమోదు చేయాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**ఎఫ్.ఆర్.ఎస్. విధానంలో హాజరు నమోదుపై విద్యా శాఖ అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రభుత్వ పాఠశాలల్లోనీ విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా హాజరు కట్టుదిట్టంగా నమోదు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఎఫ్.ఆర్.ఎస్. విధానంలో హాజరు నమోదుపై విద్యాశాఖ అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ విద్యా శాఖ పరిధిలో వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పాఠశాలల వారీగా పారిశుద్ధ్య నిర్వహణ మెరుగు పర్చాలని అన్నారు. భవిత కేంద్రాల మరమ్మత్తు అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థుల గైర్హాజరుకు గల కారణాలు తెలుసుకొని, ఫాలో అప్ చేస్తూ విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు వచ్చే విధంగా చూడాలని, ఉపాధ్యాయులకు



సెలవు మంజూరు అంశంలో ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని అన్నారు. టీచర్లు, విద్యార్థుల హాజరు అంశం అత్యంత ప్రాధాన్యతగా పరిగణించడం జరుగుతుందని అన్నారు. ప్రతి వారం తక్కువ ఎఫ్.ఆర్.ఎస్. ఉన్న 5 మండలాల కాంప్లెక్స్ పరిధిలో ఎఫ్.ఆర్.ఎస్. అమలు, పాఠశాల నిర్వహణ పట్ల సమీక్ష నిర్వహించుకోవాలని అన్నారు. యూ.డి.ఐ.ఎస్.ఈ. పోర్టల్ లో పాఠశాలకు సంబంధించి వివరాలను అప్ డేట్ చేయాలని, ఎం.ఐ.ఎస్. కో ఆర్డినేటర్లు, హెడ్ మాస్టర్ లతో సమన్వయం చేసుకుంటూ వివరాలు నమోదు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఆగస్టు చివరి నాటికి అపార్ నెంబర్ జనరేట్ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి నాగ పద్మజ, విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇది నరకం హాస్టల్ కాదు ఇది



**ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్.**

**మహాత్మ జ్యోతిరావు పూలే తెలంగాణ బిసి సంక్షేమ హాస్టల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి.**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఆగస్టు 19: ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్ మాట్లాడుతూ,వర్షం వస్తే రూమ్లలోకి నీళ్లువస్తాయి,పడుకోవడానికి జాగా లేనటువంటి పరిస్థితి ఉంది. శుభ్రత లేకపోవడంతో జ్వరాలు వచ్చి ఇంటికి వెళ్తున్నటువంటి పరిస్థితి, విద్యార్థుల దగ్గర్నుంచి ఫ్యాన్ తెప్పించుకోవడం అనేది జరుగుతోంది,ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనివిమర్శించారు. తల్లితండ్రులు,భవనాన్ని, గదులను చూసి, పాఠశాలకు పంపాలంటే భయపడుతున్నారు. వర్షా కాలంలో పాఠశాల గదులు ఎప్పుడు కూలిపోతాయని విద్యార్థులు, హాస్టల్లో భయంతో చదువుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల లోఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ నిరుపేద పిల్లలు ఉన్నారని అన్నారు.తక్షణమే నిధులు మంజూరు చేసి,బిల్డింగ్ నిర్మించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థులను, తల్లిదండ్రులను కలుపుకొని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గడ్డం సాయిరాం, జస్వంత్, తదితరులు పాల్గొన్నారు.

## పాడి పశువుల కొనుగోలులో నిబంధనలు పాటించాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**లబ్ధిదారుల ఆమోదంతో పాడి పశువులను ఫైనల్ చేయాలి**

**ప్రతి పాడి పశువుకు బీమా సౌకర్యం కల్పించాలి**

**ఇందిరా మహిళా డైయిరీపై సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: పాడి పశువుల కొనుగోలులో నిబంధనలు పాటించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇందిరా మహిళా డైయిరీ గ్రౌండింగ్ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఇందిరా మహిళా డైయిరీ గ్రౌండింగ్ లో భాగంగా ఒక్కో లబ్ధిదారుకు 2 పాడి పశువుల చొప్పున పంపిణీ చేయాల్సి ఉంటుందని, పాడి పశువుల కొనుగోలు కోసం కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, పాడి పశువుల కొనుగోలు, రవాణా, భీమా సౌకర్యం కల్పన, తదితర అంశాలలో పాటించాల్సిన విధానాలపై చర్చించి, పలు సూచనలు చేశారు. పాడి పశువుల పంపిణీతో పాటు అవసరం, అవకాశం ఉన్న చోట ఉపాధి హామీ పథకం నిధులు వినియోగించుకుంటూ పశువుల షెడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలో ఉన్న వాతావరణంకు అలవాటు పడే పశువులను కొనుగోలు చేయాలని, పాడి పశువులు కొనుగోలులో నిర్దేశిత నిబంధనలను అధికారులు



తూ.చా. తప్పకుండా పాటించాలని, రవాణా కోసం పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్యాంకుల వారీగా లబ్ధిదారుల కేటాయింపు, జాయింట్ ఖాతా ప్రారంభం నిర్దేశిత లక్ష్యం ప్రకారం పూర్తి కావాలని అన్నారు. పశువుల కొనుగోలు పూర్తయిన తర్వాత బ్యాంకు ఖాతా ద్వారా చెల్లింపులు చేయాలని అన్నారు. ప్రతి మండలంలో లబ్ధిదారులకు ఎక్కడి నుంచి పాడి పశువులు కొనుగోలు చేయాలి అనే అంశం ఫైనల్ చేయాలని అన్నారు. రాబోయే శుక్రవారం నుంచి పాడి పశువుల కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కావాలని



అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పాడి పశువులు ఫైనల్ చేయడానికి లబ్ధిదారులను కూడా తీసుకొని వెళ్ళాలని, వారి ఆమోదంతోనే తుది పశువుల ఎంపిక ఉంటుందని అన్నారు. ప్రతి పాడి పశువుకు భీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. పాడి పశువుల కొనుగోలు 2 నుంచి 3 రోజులు పట్టే అవకాశం ఉన్నందున, అక్కడ వసతి సౌకర్యాలను ముందస్తుగానే ప్లాన్ చేసుకోవాలని అన్నారు. కొనుగోలు చేసిన ప్రతి పాడి పశువుకు జియో ట్యాగ్ వేయాలని, ఎటువంటి అక్రమాలకు ఆస్కారం ఇవ్వకుండా జాగ్రత్తలు పాటించాలని, కొనుగోలు చేసే ప్రతి పాడి పశువు ఆరోగ్య స్థితిగతులను వెటర్నరీ డాక్టర్ పరిశీలించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, ఎస్సీ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఎంపీడీవోలు, బ్యాంకు అధికారులు, వివిధ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ మీడియా సమావేశ వివరాలు

**విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో నిలిచిన ఉక్కు ప్లాంట్ - ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరణ జరగదు**

**- రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు**



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు 19: ): విశాఖ ఉక్కు ప్లాంట్ ప్రైవేటీకరణపై దుష్ప్రచారానికి తెరదించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "విశాఖ ఉక్కు ప్లాంట్ ప్రైవేటైజ్ అవుతుందంటూ వైసీపీకి అనుబంధంగా ఉన్న కొంతమంది నాయకులు, కార్మిక సంఘాల నేతలు చేస్తున్న ప్రచారం పూర్తిగా నిరాధారం. ఉక్కు ఆంధ్రలోకమనే నినాదాన్ని నమ్మి పోరాడిన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, విశాఖ ఉక్కు ప్లాంట్ ఎప్పటికీ ప్రైవేటీకరణ కాదు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు స్టీల్ ప్లాంట్ పరిరక్షణలో కీలకపాత్ర పోషించారు" అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.11,440 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.2,600 కోట్లు సమకూర్చి మొత్తం రూ.14,000 కోట్లకు పైగా నిధులు తెచ్చి ప్లాంట్‌కి ఆర్థిక ఊపిరి ఇచ్చిన విషయాన్ని పేర్కొన్నారు. ఈ నిధులతో ముడిసరుకు, విద్యుత్, నీటి అవసరాలు తీర్చేలా భరోసా కల్పించారని స్పష్టం చేశారు. 1998లో అటల్ బిహారీ వాజ్ పేయి ప్రధాని ఉన్న సమయంలోనూ, విశాఖ ఉక్కు ప్లాంట్ కష్టాల్లో ఉన్నప్పుడు అప్పటి నేతలు కలసి రూ.1,350 కోట్లు తెచ్చి కాపాడిన విషయాన్ని గుర్తు చేశారు. మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కేంద్ర మంత్రి శ్రీ రామ్మోహన్ నాయుడు ఎంపీ భరత్ తో పాటు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వ సహకారంతో భారీ నిధులు సమకూర్చినందువల్లే ప్లాంట్ మళ్లీ లాభదాయక దిశగా పయనిస్తోందని వివరించారు. కొందరు కార్మిక సంఘ నేతలు ప్లాంట్ మొత్తం ప్రైవేటీకరణ అవుతుందని సృష్టిస్తున్న అపోహలకు వాస్తవ ఆధారం లేదని స్పష్టం చేశారు. కొంతమంది కాంట్రాక్ట్ వర్క్‌లను మెరుగైన సేవలు అందించేలా ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం జరిగిందని, ఇది కొత్త విషయం కాదని, గతంలో కూడా ఇదే విధానం కొనసాగిందని తెలిపారు. ప్రస్తుతం ప్లాంట్‌లో 15 వేల మందికి పైగా కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని, వారి సహకారంతోనే ఉత్పత్తి కొనసాగుతోందని వివరించారు. ప్లాంట్‌లో మూడు బ్లాస్ట్ ఫర్నేసులు ఉన్నాయి. అందులో రెండు పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిస్తేనే బ్రేక్‌ఈవెన్ సాధ్యమవుతుందని, ప్రస్తుతం పూర్తి సామర్థ్యంతో పని చేయడం వల్ల లాభాల్లోకి ప్రవేశిస్తుందని పేర్కొన్నారు. నెలకు రూ.240 కోట్ల జీతభత్యాల భారం ఉన్నప్పటికీ, పూర్తి స్థాయి ఉత్పత్తితోనే నెలకు రూ.100 నుండి రూ.200 కోట్లు లాభాలు సాధ్యమని వివరించారు. ఇక వైసీపీ పాలనలో 2020%-%25 మధ్యకాలంలో ప్లాంట్ కేవలం 20%-%30 శాతం సామర్థ్యంతోనే నడిచిందని, ఒక్క బ్లాస్ట్ ఫర్నేస్ మాత్రమే రన్ చేయడం వల్ల నష్టాల్లో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాదు ఆ సమయంలో కొందరు కార్మిక నాయకులు కాంట్రాక్టు ఉద్యోగాల పేరుతో రూ.3 నుండి రూ.8 లక్షల వరకు వసూలు చేసి, వందలాది మంది "బ్రాస్ట్ వర్కర్స్" పేరుతో జీతాలు తీసుకునేలా అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఈ అంశాలపై కఠిన విచారణ తప్పదని స్పష్టం చేశారు. ఇకనైనా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు ఆపాలని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. విశాఖ ఉక్కు ప్లాంట్‌ను పూర్తి స్థాయిలో లాభాల్లోకి తీసుకెళ్లడం కూటమ ప్రభుత్వ లక్ష్యమని, అది ఎప్పటికీ పబ్లిక్ సెక్టార్‌లోనే కొనసాగుతుందని హామీ ఇచ్చారు. నిర్వాసిత కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించే దిశగా చర్యలు కొనసాగుతాయని, 8,000 మంది నిర్వాసితులకు న్యాయం జరిగేలా ఇప్పటికే కేంద్రాన్ని ఒత్తిడి తీసుకొచ్చామని పేర్కొన్నారు. అదేవిధంగా, సోషల్ మీడియా ద్వారా తప్పుడు వార్తలు వ్యాప్తి చెందడం రాష్ట్రానికి ప్రమాదకరమని నేతలు హెచ్చరించారు. "అజ్ఞానం కన్నా తప్పుడు జ్ఞానం ప్రమాదకరం" అని చెబుతూ, ఎవరైనా సమాచారాన్ని పంచే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అమరావతి వరద ముంపు, విశాఖ స్టీల్ ప్రైవేటైజేషన్ వంటి దుష్ప్రచారాలు వైసీపీకి అనుబంధమైన వ్యక్తుల వల్లనే జరుగుతున్నాయని, ఇటువంటి ప్రయత్నాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు యువనేత, మంత్రి శ్రీ నారా లోకేష్ గార్ల పర్యవేక్షణలో విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధి, పబ్లిక్ సెక్టార్ బలోపేతం, నిర్వాసితులకు న్యాయం, కార్మికుల సంక్షేమం అన్నీ సాధ్యమవుతాయని ఆయన స్పష్టం చేశారు. "ప్లాంట్ ప్రైవేటీకరణ అవుతుంది" అనే వాదనకు ఎలాంటి ఆధారాలు లేవని, ఎవరైనా ఇలాంటి ప్రచారం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కోడిగుడ్ల సరఫరా ఈ-టెండర్లు ఓపెన్ చేసిన అదనపు కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో మధ్యాహ్న భోజనం మినహాయించి అన్ని గురుకుల విద్యాసంస్థలు (బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనారిటీ), అంగన్వాడీ కేంద్రాలకు కోడిగుడ్ల సరఫరా కోసం ఆహ్వానించిన టెండర్ లలో 3 ఈ-టెండర్లు దాఖలు అయ్యాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, మంగళవారం కోడిగుడ్ల సరఫరా ఈ టెండర్లను ఓపెన్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ అన్ని గురుకుల విద్యాసంస్థలు, అంగన్వాడీ కేంద్రాలకు రెగ్యులర్ గా కోడిగుడ్ల సరఫరా చేసేందుకు ఏజెన్సీల నుండి టెండర్లు ఆహ్వానించామని, నిరిషా పౌల్ట్రీ ఫార్మ్స్, వెంకటేశ్వర పౌల్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, పి.వి.ఎస్.ఎస్. పౌల్ట్రీ లిమిటెడ్ అను మూడు సంస్థల నుంచి ఈ టెండర్లు దాఖలు అయ్యాయని అన్నారు. ఆన్ లైన్ లో నమోదు చేసిన ఈ టెండర్లలో ఒక కోడిగుడ్డుకు వెంకటేశ్వర పౌల్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ 5.99 రూపాయలు, నిరిషా పౌల్ట్రీ ఫార్మ్స్ 6.27 రూపాయలు, పి.వి.ఎస్.ఎస్. పౌల్ట్రీ లిమిటెడ్ 6.66 రూపాయలకు కోట్ చేస్తూ ఈ టెండర్లు వేశారు. నిబంధనలను పాటిస్తూ, తక్కువ ధరకు కోట్ చేసిన గుడ్ల సరఫరా చేసే సంస్థకి టెండర్ అందించడం జరుగుతుందని అన్నారు. అనంతరం టెండర్ సంబంధించి సరఫరాదారులకు ఉన్న సందేహాలను అదనపు కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, జిల్లా బిసి అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి డా. బి. పురందర్, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్. విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి కె. నాగ పద్మజ, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620